తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
RNI NO.TELTEL / 2013 /50370
05.04.2026 ఆదివారం | సంపుటి : 12 | సంచిక : 256 | పేజీలు : 12 | వెల : రూ. 4/-
తెలంగాణ | Simultaneously Published from Karimnagar & Hyderabad. | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV

## దక్షిణాది రాష్ట్రాల్లో లోక్‌సభ సీట్లు తగ్గవు

- జనాభా నియంత్రణ వల్ల సీట్లు తగ్గుతాయన్న వాదన అవాస్తవం
- కేరళ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ



**తిరువనంతపురం, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో నిజం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కొందరు కావాలనే ఈ వాదనను తెరపైకి తెచ్చారని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు. తిరువల్లలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయించిందని చెప్పారు. 'ఇంతకుముందు కూడా ఇక్కడకు వచ్చాను. కానీ ఈసారి అన్నివైపుల నుంచి మార్పు కోరుతున్న బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కేరళలో అతిపెద్ద మార్పు రాబోతోంది. తొలిసారి బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వం కేరళలో అధికారంలోకి రాబోతోంది' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎల్డీఎఫ్-యూడీఎఫ్ ప్రభుత్వాలు ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి పట్టించుకోలేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, చాలా ఏళ్లుగా ఒక్క ప్రధాన బ్రిడ్జి కూడా నిర్మించ లేదని, మిగితా 2లో



రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల పరిసరాల్లో తిరుమల తరహాలో కఠిన నిబంధనలు అమలు చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాజకీయ పార్టీల సభలు, జెండాలు, ప్రదర్శనలు లేకుండా ఆధ్యాత్మికతకు పెద్దపీట వేయాలని సీఎం సూచించారు. బాసర జ్ఞాన సరస్వతి దేవాలయ అభివృద్ధి పనులపై శనివారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. తొలుత ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆలయ అభివృద్ధి పనులకు రూ.225 కోట్ల వ్యయం అవుతుందని అధికారులు తెలియజేశారు.

# ఆధ్యాత్మిక క్షేత్రాలు రాజకీయ వేదికలు కావొద్దు

## ఆలయాల పరిసర ప్రాంతాల్లో సభలు, జెండాలు, బ్యానర్లు ఉండొద్దు

### తిరుమల తిరుపతి తరహాలో చర్యలు చేపట్టాలి

- 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన ముఖ్యమంత్రి
- బాసర మాస్టర్ ప్లాన్‌కు పచ్చజెండా.. రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి

**హైదరాబాద్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** ఆధ్యాత్మిక క్షేత్రాలు రాజకీయాలకు వేదికలు కావొద్దని, సభలు, జెండాలు, బ్యానర్లు ఆ పరిసర ప్రాంతాల్లో ఉండరాదని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు మిగితా 2లో

## రాజ్యాంగ సంస్థలు రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి

- స్వయం ప్రతిపత్తితో స్వతంత్రంగా వ్యవహరించాలి
- సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగరత్న



**న్యూఢిల్లీ (జనంసాక్షి) :** ప్రజాస్వామ్య పాలనను పరిరక్షించడానికి.. భారత ఎన్నికల సంఘం, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్.. తదితర రాజ్యాంగ సంస్థలు స్వతంత్రంగా పనిచేయాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న అన్నారు. ఎన్నికల సంఘంతో పాటు ఇతర కేంద్ర సంస్థలు కూడా రాజకీయాలకు అతీతంగా.. స్వయం ప్రతిపత్తితో పని చేయడం ముఖ్యమన్నారు. పట్నాలోని చాణక్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జస్టిస్ బీవీ నాగరత్న మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ జవాబుదా రీతనాన్ని పర్యవేక్షించడానికి ప్రత్యేక సంస్థల ను ఏర్పాటు చేశారని న్యాయమూర్తి పేర్కొన్నా రు. దేశంలో ఎన్నికలు నిర్వహించడం అనేది ఒక రొటీన్ పని మాత్రమే కాదని.. దేశం ముందుకు వెళ్లడానికి చేపట్టే ప్రక్రియ అని న్యాయమూర్తి పేర్కొన్నారు. ఆ ప్రక్రియపై ఈసీ నియంత్రణ కలిగి ఉండాలన్నారు.

## హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నం

- "ప్రాంతీయ భాషలకు ముప్పు.. సమాఖ్యవాదాన్ని దెబ్బతీస్తుంది"
- 2026-27 నుండి 6వ తరగతి నుండి సీబీఎస్ఈ త్రిభాషా విధానం అమలు
- త్రిభాషా విధానంపై తమిళనాడు సీఎం ఎం.కె. స్టాలిన్ తీవ్ర విమర్శ


2

## హామీల అమలులో ఎల్డీఎఫ్ విఫలమైంది

- తెలంగాణలో ఎన్నికల హామీలు అమలు చేస్తున్నాం
- అనుమానం ఉంటే వచ్చి చూడండి
- కేరళలో పాలన, మానవీయ విలువలు దారుణంగా పడిపోయాయి
- వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ
- కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**తిట్ట, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** కేరళ రాష్ట్రంలో గొప్ప మార్పు కోసం, మెరుగైన సంక్షేమం కోసం, సుపరిపాలన, సెక్యులర్ పాలన కోసం ఈనెల 9న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో యుడిఎఫ్ (యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్) బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అన్నారు. శనివారం ఆయన కేరళ రాష్ట్రంలోని పతనం తిట్ట అసెంబ్లీ మిగితా 2లో



## 6 నుంచి హెల్త్ వీక్

### వారం రోజుల పాటు విస్తృతంగా కార్యక్రమాలు

- ఉన్నతాధికారులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ దిశానిర్దేశం
- 7న 871 మంది డాక్టర్లకు నియామక పత్రాలు
- నిమ్స్‌లో అందుబాటులోకి రానున్న ఎల్ఐఎన్ఏసీ సేవలు

**హైదరాబాద్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 6 నుంచి 11వ తేదీ వరకూ హెల్త్ వీక్ నిర్వహించనున్నారు. హెల్త్ వీక్‌లో రోజువారీగా నిర్వహించనున్న కార్యక్రమాలపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో శనివారం మంత్రి దామోదర్ రాజనర్సింహ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హెల్త్ వీక్‌లో చేపట్టనున్న కార్యక్రమాలపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచేలా, ప్రభుత్వ వైద్య సేవలను మరింత చేరువ చేసేలా కార్యక్రమాలు ఉండాలని మంత్రి సూచించారు. మిగితా 2లో



## రెండు మున్సిపాలిటీలు బీఆర్ఎస్ కైవసం

- గులాబీ ఖాతాలోకి ఇబ్రహీంపట్నం, క్యాతన్‌పల్లి
- రెండుచోట్లా ఎన్నికలకు దూరంగా ఉన్న కాంగ్రెస్



**హైదరాబాద్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా భాజపా కౌన్సిలర్ ముత్యాల శ్యామలను మిగితా 2లో

ట్రంప్ మేకపోతు గాంభీర్యం


## మీకిచ్చిన సమయం అయిపోతోంది

### మాతో ఒప్పందం చేసుకోండి లేదా హర్మూజ్ జలసంధిని తెరవండి

**దిక్కుతోచని స్థితిలో ట్రంప్**



**వాషింగ్టన్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు మరోసారి వార్నింగ్ ఇచ్చారు. అమెరికాతో ఇరాన్ ఒప్పందం చేసుకోవటానికి, హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు.. తాము ఇచ్చిన గడువు పూర్తవుతోందని ట్రంప్ గుర్తు చేశారు. ఇరాన్‌కు ఇచ్చిన పది రోజుల గడువు పూర్తి కావొస్తోందని.. 48 గంటల సమయం మాత్రమే ఉందని డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. సమయం మించి పోతోందని.. 48 గంటల తర్వాత విధ్వంసమేనని వార్నింగ్ ఇచ్చారు. ఆపైన అంతా భగవంతుడి దయ అంటూ డొనాల్డ్ ట్రంప్.. ట్రూత్ సోషల్‌లో చేసిన పోస్టు ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకుంది. "ఒప్పందం కుదుర్చుకోవడానికి లేదా హర్మూజ్ జలసంధిని తెరవడానికి నేను ఇరాన్‌కు పది రోజుల గడువు ఇచ్చిన విషయం గుర్తుందా? సమయం మించిపోతోంది. వారిపై ప్రళయం విరుచుకుపడటానికి ఇంకా 48 గంటలే మిగిలి ఉన్నాయి. ఆపై అంతా భగవంతుడి దయ" అంటూ మిగితా 2లో




## భారీ ఉగ్రకుట్ర భగ్నం

- పేలుళ్లకు ప్రణాళికలు రచించిన ముఠాలు
- కుట్రదారులు నలుగురి అరెస్ట్

2

## పాకిస్తాన్‌లో తగ్గిన పెట్రోల్

లీటర్‌కు రూ.80 తగ్గింపు

## ఇది ముమ్మాటికీ సీఎం ఆదేశాలతోనే దాడి

- కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడిని ఖండించిన హరీశ్
- బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు అని మండిపాటు



**హైదరాబాద్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యం పై సీఎం చేయించిన దాడి అని ఆరోపించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని మండిపడ్డారు. ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా?. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగ్గుచేటని అన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు మిగితా 2లో

## బావిలోకి దూసుకెళ్లిన కారు

- ఒకే కుటుంబానికి చెందిన 9మంది మృతి
- మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

*మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ఉన్న 9 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారని మృతుల బంధువులు తెలిపారు. నాసిక్ జిల్లా డిండోరీ తాలూకాలో ఈ ప్రమాదం జరిగింది. శివాజీ నగర్‌లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి తమ స్వగ్రామానికి వెళ్తుండగా వారిని మృత్యువు కబలించింది.*

9


## బెంగాల్ సంస్కృతి భాజపాకు గిట్టదు

- బెంగాల్‌లో ఆ పార్టీని ఓడించండి
- లేకపోతే హింసను రెచ్చగొట్టాలని చూస్తున్నారు
- మణిక్‌చక్ ఎన్నికల ర్యాలీలో దీదీ వ్యాఖ్యలు

**కోల్‌కతా (జనంసాక్షి) :** ఎన్నికల సందర్భంగా పశ్చిమబెంగాల్‌లో బిజెపి హింసను రెచ్చగొట్టాలని చూస్తోందని ఆరాష్ట్ర సిఎం మమతాబెనర్జీ వ్యాఖ్యానించారు. నేడు ఆమె మల్దాలోని మణిక్‌చక్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బిజెపి చేసే ఎలాంటి రెచ్చగొట్టే చర్యలకు లొంగిపోవద్దని ప్రజలను కోరారు. బిజెపి హింసను రెచ్చగొట్టాలని చూస్తోంది. మాల్దాలోని మోతాబరిలో మిగితా 2లో



## క్రీడల్లో మహిళల రాణింపు హర్షణీయం

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా**






**హైదరాబాద్ (జనంసాక్షి) :** మహిళలు క్రీడల్లో రాణించేందుకు ముందుకు రావడం ఎంతో ఆనందదాయకమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. నాగోల్, బండ్లగూడలో క్రీడా రంగంలో మహిళలకు ప్రోత్సాహం అందించే దిశగా నిర్వహిస్తున్న అస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్ నేషనల్ సైక్లింగ్ లీగ్ పోటీలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు క్రీడల్లో ముందుకు రావడం ఎంతో ఆనందదాయకమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. యువతిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ క్రీడాకారులను అన్ని విధాలా అండగా వుంటుంది అని ఆయన అన్నారు. ఈ సైక్లింగ్ పోటీల్లో 20 రాష్ట్రాల నుండి ( సౌత్,ఈస్ట్ ,వెస్ట్, నార్త్) మంది గర్ల్స్ సబ్-జూనియర్, జూనియర్, ఎలైట్ విభాగాల్లో 120 మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. నిర్వాహకులు పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాక్స్‌వెల్ శ్రీకాంత్ పలువురు క్రీడా ప్రముఖులు, నాయకులు, క్రీడాకారిణులు కోచ్‌లు, స్థానికులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాలో ప్రమీల అగర్వాల్ పర్యటన




**నిర్మల్ రూరల్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ చైల్డ్ రైట్స్ సభ్యురాలు ప్రమీల అగర్వాల్ శనివారం జిల్లాలో పర్యటించారు. ముందుగా మామడ మండలంలోని జగదాంబ తండాలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రంలోని రికార్డులను పరిశీలించి, పిల్లలతో మాట్లాడి వారి పరిస్థితులను తెలుసుకున్నారు. పిల్లలకు సరైన సమయంలో పోషకాహారం అందించాలని సూచించారు. అనంతరం ఆమె, కొండాపూర్ లోని బాలసధనం (చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్) ను సందర్శించి, అక్కడ వసతి పొందుతున్న పిల్లలతో మాట్లాడారు. పిల్లలను సక్రమంగా చూసుకోవాలని, వారికి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో జిల్లా సంక్షేమ అధికారి వినూత్న, సీడబ్ల్యూసీ మెంబర్ శ్రీలత, జిల్లా బాలల సంరక్షణ అధికారి మురళి, బాలసదనము సూపరిండెంట్ వైష్ణవి , సూపర్వైజర్ రజిని, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బెడిసికొట్టిన మందుబాబుల ప్లాన్

- వాట్సాప్ గ్రూప్‌తో తనిఖీలపై ముందే హెచ్చరికలు
- ట్రాఫిక్ ఎస్ఐ ఎంటర్‌తో దొరికిపోయిన మోసం



**పెద్దపల్లి, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల నుంచి తప్పించుకునేందుకు మందుబాబులు వేసిన ఒక మాస్టర్ ప్లాన్ డైరెక్టుగా పోలీసులకే దొరికిపోయింది. పోలీసులు ఎక్కడెక్కడ చెకింగ్ చేస్తున్నారో ముందే సమాచారం తెలుసుకునేందుకు వారు ఏకంగా ఒక వాట్సాప్ గ్రూప్‌ను క్రియేట్ చేశారు. అయితే, ఆ గ్రూప్‌లోకి నేరుగా ట్రాఫిక్ ఎస్ఐ ఎంట్రీ ఇవ్వడంతో మందుబాబుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. గోదావరిఖని ప్రాంతంలో కొంతమంది మందుబాబులు కలిసి 'పోలీస్ మామల స్క్వాడ్' పేరుతో ఒక వాట్సాప్ గ్రూప్‌ను ప్రారంభించారు. కేవలం ఇద్దరితో మొదలైన ఈ గ్రూప్, చూస్తూనే వేల మంది సభ్యులకు చేరుకుంది. ఈ గ్రూప్ ప్రధాన ఉద్దేశ్యం ఏమిటంటే.. పట్టణంలో ఎక్కడైనా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తుంటే, వెంటనే ఆ లొకేషన్ వివరాలను గ్రూప్‌లో షేర్ చేయడం. దీనివల్ల మందుబాబులు ఆ మార్గాల్లో వెళ్లకుండా ప్రత్యామ్నాయ దారులను వెతుక్కుని పోలీసుల కళ్లు గప్పేవారు. ఇటీవల వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక వ్యక్తి పోలీసులకు పట్టుబడ్డాడు. అతని సెల్ ఫోన్ తనిఖీ చేయగా ఈ వింత వాట్సాప్ గ్రూప్ వ్యవహారం బయటపడింది. ఆ గ్రూప్‌లోని మెసేజ్‌లను చూసిన స్థానిక ట్రాఫిక్ ఎస్ఐ, వెంటనే అందులో ఒక సెల్ఫీ వీడియోను పోస్ట్ చేశారు. 'అరేయ్ మామ.. నేను ట్రాఫిక్ ఎస్ఐని రా మామ.. నా మీదే గ్రూప్ పెడతారా?' అంటూ గట్టి వార్నింగ్ ఇచ్చారు. 'నేను గోదావరిఖని మున్సిపల్ చౌరస్తాలో చెకింగ్ చేస్తున్నాను, దమ్ముంటే రండిరా మామ చూసుకుందాం' అని సవాల్ విసిరారు.ఆ వీడియోను చూసిన మందుబాబులు ఒక్కసారిగా హడలిపోయారు. వెంటనే గ్రూప్ నుండి లెఫ్ట్ అవ్వడం ప్రారంభించారు. అయితే ఎస్ఐ మాత్రం తగ్గేదేలే అన్నట్లుగా.. 'ఎవరూ వెళ్ళిపోకండి, మీ అందరి నెంబర్లు సేవ్ చేసుకున్నాను, ఫోటోలు కూడా తీశాను. మీ అందరికీ త్వరలోనే ఒక స్పెషల్ అవేర్నెస్ ప్రోగ్రామ్ పెడతాను, అందరూ రండి' అని అదిరిపోయే కౌంటర్ ఇచ్చారు. మందుబాబుల 'స్మార్ట్ ప్లాన్' పోలీసుల చేతికి చిక్కడంతో ఇప్పుడు గోదావరిఖనిలో ఈ వార్త చర్చనీయాంశంగా మారింది. పోలీసులు సాంకేతికతను వాడుకుని మరీ మందుబాబుల ఆట కట్టించడంతో, ఇప్పుడు ఆ గ్రూప్‌లో ఉన్న సభ్యులంతా పోలీసులకు ఎక్కడ దొరికిపోతామో అని బిక్కుబిక్కుమంటున్నారు.

## బాలికపై వేధింపులు

**నిందితుడిపై పోక్సో కేసు నమోదు, రిమాండ్‌కు తరలింపు**

**చిట్యాల, ఏప్రిల్ 4(జనంసాక్షి) :** బాలికను ప్రేమ పేరుతో వేధిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్ట్ చేసి, నిందితుడిపై పోక్సో చట్టం కింద జుడిషినల్ మెజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్.ఐ. పోచంపల్లి సతీష్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం మండలంలోని దూత్ పల్లి గ్రామానికి చెందిన బాణాల రాకేష్ అనే యువకుడు, బాలికను కొంతకాలంగా వెంటాడుతూ వేధిస్తున్నాడు. తనను ప్రేమించాలని, లేదంటే ఆమెకు సంబంధించిన విషయాలను సోషల్ మీడియాలో పెట్టి పరువు తీస్తానని సదరు బాలికను తీవ్రంగా భయభ్రాంతులకు గురిచేశాడు. ఈ క్రమంలోబాధితురాలి తండ్రి ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు, బాలిక మైనర్ కావడంతో నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి శనివారం అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన నిందితుడిని భూపాలపల్లి సెకండ్ అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా న్యాయమూర్తి నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించారు. ఈ మేరకు నిందితుడిని పోలీసులు జైలుకు తరలించారు. అనంతరం ఎస్సై ఈ సందర్భంగా మాట్లాడుతూ మైనర్ బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, వేధింపులకు పాల్పడినా చట్టం దృష్ట్యా కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా వేధింపులకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని, ఇటువంటి ఘటనలు ఎదురైతే వెనుకాడకుండా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలి

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**



**చెన్నూర్, ఏప్రిల్ 4 (జనం సాక్షి) :** గోదావరి పుష్కరాల నిర్వహణకు పూర్తి కార్యచరణ సిద్ధం చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శనివారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని గోదావరి నది తీరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, చెన్నూర్ తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, దేవాదాయ, విద్యుత్, రహదారులు భవనాల శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో పుష్కర ఘాట్ ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు దక్షిణాది కుంభమేళా తరహాలో ఉంటాయని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గోదావరి నది పరివాహకంలో అనువైన ప్రాంతాలలో పుష్కరాల ఏర్పాట్ల కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు, ప్రజా రవాణా వ్యవస్థ, పుష్కర ఘాట్ ప్రాంతాలలో లైటింగ్, త్రాగునీటి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. విద్యుత్ ఏర్పాట్లలో భాగంగా చెన్నూర్ పట్టణంలోని మహంకాళి కాలనీ నుండి పుష్కర ఘాట్ వరకు నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పుష్కరాలలో భక్తుల సంఖ్య అంచనా ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, వెలుతురు, పారిశుద్ధ్యం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భక్తుల సంరక్షణ దిశగా పుష్కర స్నానాల ప్రాంతాలలో ముందస్తు అప్రమత్తత చర్యలు చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గోదావరి నది తీర ప్రాంతాలలో పుష్కరాల కొరకు ప్రభుత్వం 500 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని, క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి పుష్కరాలను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో స్మశాన వాటిక ఏర్పాటు కొరకు 1 కోటి రూపాయలు కేటాయించి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెన్నూర్ గోదావరి తీరంలో పుష్కర స్నానాలకు రోజుకు 2 లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని, పార్కింగ్, వాహనాల నియంత్రణ కొరకు అంతర్గత రహదారుల విస్తరణ, మున్సిపల్ పరిధిలోని రహదారుల విస్తరణ, మూత్రశాలలు, దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదుల ఏర్పాటు శాశ్వత ప్రాతిపదికన చేసే విధంగా కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. పుష్కర ఏర్పాట్లలో భాగంగా ఫిబ్రవరి 2027 నాటికి పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో ఆర్.టి.సి. బస్ డిపో ఏర్పాటులో భాగంగా కొనసాగుతున్న పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అసమర్ధుల ఆఖరి అస్త్రమే హింస

- గజ్వేల్ కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ దాడి హేయం
- బీఆర్ఎస్ నేత ఉపేంద్ర



**హైదరాబాద్ (జనంసాక్షి) :** అసమర్ధుల ఆఖరి అస్త్రమే హింస అని, అది రేవంత్‌రెడ్డి నిరూపించుకున్నాడని బీసీ కమిషన్ మాజీ సభ్యులు హైకోర్టు న్యాయవాది, ఉపేంద్ర ఆక్షేపించారు. మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ మాత్రమేనని, పోలీసులు ఒళ్లు దగ్గరపెట్టుకుని పని చేయాలని సూచించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య ఏ రకంగా ఉన్నదో ప్రజలందరూ గమనిస్తున్నారని, పోలీసులే ప్రజల ఆస్తులను కాపాడాల్సింది పోయి కాంగ్రెస్ కార్యకర్తలకు చేదోడు వాదోడుగా ఉండి ప్రజల ఆస్తులపై దాడి చేయటం అత్యంత దారుణమని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల నుంచి దృష్టి మరల్చడం కోసం బూతులు మాట్లాడటం దాడులు చేయడం చట్టాలను చేతిలోకి తీసుకోవడం చేస్తూ మీడియాలో డైవర్ట్ పాలిటిక్స్ చేస్తూ కాలయాపన చేద్దామని భ్రమ పడుతున్నదని, కానీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలపై ప్రజా సమస్యలపై ఈ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం బిఆర్ఎస్ కార్యకర్తలు కేసీఆర్ నాయకత్వంలో పోరాడుతామని ఇలాంటి చిల్లర మల్లర విషయాలకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఆయన అన్నారు బంతిని ఎంత గట్టిగా కిందికి కొడితే అంత ఫోర్సుతో పైకి లేస్తుందని, బీఆర్ఎస్ పార్టీ కూడా రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీకి ఈ ముఖ్యమంత్రి విధానాలకు వ్యతిరేకంగా పోరాడి చుక్కలు చూపించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని, ప్రజల చేతుల్లో ఈ కాంగ్రెస్ నాయకులకి సరైన గుణపాఠం తప్పదని ఆయన మండిపడ్డారు. పాలనను గాలికి వదిలేసి అడ్డగోలుగా సంపాదించిన డబ్బుతో కేరళలో ప్రచారం పేరుతో తెలంగాణ రాష్ట్రాన్ని గాలికి వదిలేసి ముఖ్యమంత్రి మంత్రులు తిరుగుతూ ఆ విషయం ప్రజలు చర్చించుకోకుండా ఇలాంటి గూండా రాజకీయానికి రౌడీ రాజకీయానికి తెర లేపారని ఆరోపించారు.

## మెదక్ జిల్లాకు గద్దర్ పేరు పెట్టాలి

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

**సిద్దిపేట, ఏప్రిల్4 (జనంసాక్షి) :** గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6వ తేదీన హైదరాబాద్‌లో జరిగే 'ప్రశ్నించే గొంతులు సాధించిన విజయాలు'పై జరిగే రాష్ట్రస్థాయి సభను జయప్రదం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సభ పోస్టర్‌ను సిద్దిపేట జిల్లా రాయపోల్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో విడుదల చేశారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లాకు గద్దర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజా యుద్ధ నౌక గద్దర్‌పై కాల్పులు జరిపిన ఏప్రిల్ 6వ తేదీన గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ దినాన్ని గద్దర్ పునర్జన్మ దినంగా సైతం పాటిస్తారని పేర్కొన్నారు. సోమవారం నాడు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం 5 గంటల నుంచి జరిగే ఈ సభకు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## తీవ్ర ఆర్థిక సంక్షోభంలో సింగరేణి సంస్థ

- ఏఐటీయూసీ యూనియన్ అధ్యక్షుడువాసిరెడ్డి సీతారామయ్య




**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** సింగరేణి సంస్థ ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ఏఐటీయూసీ యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామ య్య శనివారం శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ 2025-26 సంవత్సరానికి గాను 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకోగా,కేవలం 58 మిలియన్ టన్నులు మాత్రమే ఉత్పత్తి చేయగలిగారని తెలిపారు. కొంతమంది అధికారుల నిర్లక్ష్యం వల్లే సింగరేణి సంస్థలో లాభాలు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని ఆయన అన్నారు. సింగరేణికి రావాల్సిన బకాయిలు 50 వేల కోట్లకు పైగా ఉన్నాయని, ప్రభుత్వం వాటిని చెల్లించకపోవడం వల్ల సంస్థ దివాలా తీసే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.డంపర్లకు పోసే డీజిల్ కొనడానికి కూడా నిధులు లేకపోవడం సింగరేణి సంస్థలో నెలకొన్న దయనీయ పరిస్థితికి నిదర్శనమని పేర్కొన్నారు. సింగరేణి మెడికల్ బోర్డు విషయంపై డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అసెంబ్లీలో విజిలెన్స్ ఎంక్వయిరీ చేస్తామని చెప్పడం తీవ్ర ఆందోళన కలిగించిందన్నారు. డిప్యూటీ సీఎం వ్యాఖ్యలతో కార్మికులు మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.డీజిల్ కుంభకోణం,ఓపెన్ కాస్టలలో జరుగుతున్న అవినీతి టెండర్లపై ఏసీబీ విచారణ జరపాలని,అవినీతి అంశాలను పట్టించుకోకుండా మెడికల్ బోర్డు పై విచారణ చేయడం అన్యాయమని విమర్శించారు.డైరెక్టర్ పా పర్సనల్ అండ్ ఫైనాన్స్ అందుబాటులో లేకపోవడంతో కంపెనీలో కీలక నిర్ణయాలు తీసుకునే పరిస్థితి లేదని తెలిపారు.అదనపు ఇన్‌చార్జ్‌ను నియమించకపోవడం వల్ల సంస్థ పరిపాలన దెబ్బతింటోందని అన్నారు. ప్రభుత్వం, యాజమాన్యం తక్షణమే స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే అన్ని యూనియన్లను సంప్రదించి సింగరేణిలో మెరుపు సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ బ్రాంచ్ సెక్రెటరీ ఎస్కే బాజీ సైదా,వైస్ ప్రెసిడెంట్ కొట్టే కిషన్ రావు,ఫిట్ సెక్రటరీ నరసింగరావు, మీడియా ఇన్చార్జి రాజ్ కుమార్, నాయకులు సదానందం,జిపి రావు,మోతే నారాయణ, చిలక రమేష్,రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో ఘోర రోడ్డు ప్రమాదం

- స్తంభాన్ని ఢీకొన్న కారు: ఒకరు మృతి



**పెద్దపల్లి, ఏప్రిల్4 (జనంసాక్షి) :** గోదావరిఖనిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సింగరేణి కార్మికులు ప్రయాణిస్తున్న ఓ కారు అతివేగంతో వచ్చి రాజేశ్ థియేటర్ వద్ద ఉన్న కరెంటు స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కారు ముందు భాగం నుజ్జునుజ్జయ్యింది. దీంతో కారులోనే వారంతా ఇరుక్కుపోయారు. ఇది గమనించిన స్థానికులు.. కారులోని వారిని బయటకు తీశారు. అనంతరం అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్లే ప్రమాదం జరిగినట్లుగా అనుమానిస్తున్నారు.

## వృద్ధాప్యంలో కనికరించని కన్న కొడుకులు

**పోలీసులను ఆశ్రయించిన వృద్ధురాలు**

- వృద్ధురాలి కుమారులకు కౌన్సెలింగ్ ఇచ్చిన ఎస్ఐ ముప్పు సురేష్
- సంరక్షణ బాధ్యతలను చూసుకోవాల్సిందిగా ఆదేశం



**మొగుళ్ళపల్లి ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** మానవత్వం మంట కలిసిన వేళ..మాతృత్వం గొప్పతనాన్ని వివరించి వృద్ధాప్యంలో ఉన్న తల్లి సంరక్షణ బాధ్యతలను చేపట్టాలని కౌన్సిలింగ్ ఇచ్చి తల్లి కొడుకులను కలిపిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. ఒకపక్క వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యతలను మరిచిన కన్న కొడుకుల భారీ నుంచి కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల జీతం నుంచి 15 శాతం జీతం కట్ చేసి తల్లిదండ్రుల అకౌంట్ లో వేసేందుకు ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశంలో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేసిన విషయం విధితమే.! కాగా ఉద్యోగస్తుల జీతం గవర్నమెంట్ చేతిలో ఉంటుంది కాబట్టి..ఈ చట్టం ఉద్యోగస్తులకు మాత్రమే వర్తిస్తుంది. కానీ మిగతా వారికి ఎలా వర్తిస్తుంది అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఈ కోవలోకే వస్తుంది.! జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని బంగ్లా పల్లి గ్రామస్తురాలు బొల్లం రాజమ్మ (80) అనే వృద్ధురాలి సంఘటన..బొల్లం రాజమ్మకు ముగ్గురు కుమారులు కలరు. భర్త, చిన్న కుమారుడు గత కొన్నేళ్ల క్రితం మృతి చెందారు. అప్పటినుండి రాజమ్మ కూలీ పనులు చేసుకుంటూ..జీవనాన్ని కొనసాగించింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం బాగా క్షీణించడంతో..తన సంరక్షణ బాధ్యతలను చూసుకోవాల్సిందిగా..బ్రతికున్న ఇద్దరు కుమారుల వద్దకు వెళ్ళింది. తన ఇద్దరు కుమారులు జనార్ధన్, నాగేశం కన్నతల్లిపై ఏమాత్రం కనికరం లేకుండా పట్టించుకోకపోవడంతో..ఆమె మొగుళ్ళపల్లి పోలీసులను ఆశ్రయించింది. అసలే వేసవి కాలం..దానికి తోడు వృద్ధాప్యం..దీంతో మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో అలసటగా కనిపించిన రాజమ్మ వద్దకు ఎస్ఐ ముప్పు సురేష్ వెళ్లి..తనకు కుర్చీ వేసి..తన ప్రక్కన కూర్చోబెట్టుకొని ఆమె సమస్యను శ్రద్ధగా విన్నారు. రాజమ్మ జరిగిన విషయాన్ని ఎస్ఐ సురేష్ కు వివరించారు. తన కుమారులు తనను పట్టించుకోవడం లేదని, అన్నం కూడా పెట్టడం లేదని, ఇబ్బందులు పెడుతున్నారని చెప్పడంతో.. వెంటనే సానుకూలంగా స్పందించిన ఎస్ఐ ముప్పు సురేష్ ఆమె కుమారులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి.. మాతృత్వం యొక్క విలువలను తెలియజెప్పి.. తల్లి రాజమ్మకు సరిగా భోజనం మరియు అవసరమైన సంరక్షణ చూసుకోవాలని ఆదేశించారు. దీంతో ఆ కుమారులు తల్లి రాజమ్మ సంరక్షణ బాధ్యతలను ఇకనుండి తామే చూసుకుంటామని తెలపడంతో ఎస్ఐ సురేష్ సంతోషించారు.

## పాత కక్షలతో హత్య

- ప్రమాదంగా చిత్రీకరించే యత్నం



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** పాత కక్షలు ఓ వ్యక్తి ప్రాణాలు తీశాయి. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తిని ప్రత్యర్థులు టిప్పర్‌తో ఢీకొట్టి హతమార్చారు. ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. భూతగాదాల విషయంలో పాత లక్షలుండటంతో మహేష్ అనే వ్యక్తిని కారులో ప్రయాణిస్తుండగా.. ప్రత్యర్థులు టిప్పర్ ఢీ కొట్టారు. అనంతరం ఈ ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు యత్నించారు. భూ తగాదాలకు సంబంధించి అడ్డు వస్తున్నాడని మహేశ్‌ను ప్రత్యర్థులు దాడి చేసి చంపినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# అసత్యాల, అర్ధసత్యాల, అతిశయోక్తుల అమిత్ షా!

**జనమే సాక్షి**

> *పార్లమెంటరీ వ్యవస్థను ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వాలు నడిపి, కేంద్ర ప్రభుత్వంలో కూడా భాగం పంచుకున్న కమ్యూనిస్టు పార్టీలు ఉండగా, కమ్యూనిస్టు పార్టీ పుట్టింది పార్లమెంటరీ వ్యవస్థను వ్యతిరేకించడానికే అని అంటున్నాడంటే అమిత్ షా తన కళ్ల ముందర జరిగేవి కూడా చూడడని అర్థమవుతున్నది. పరమ గురువు గోల్వాల్కర్ కమ్యూనిస్టులు శత్రువులు అన్నాడు గనుక క అనగానే వ్యతిరేకించడమే అలవాటయిపోయింది.*

దేశాన్ని 2026 మార్చ్ 31 నాటికి మావోయిస్టు రహిత దేశంగా మారుస్తానని, మావోయిస్టులను నిర్మూలిస్తానని కొన్ని సంవత్సరాలుగా చెపుతూ వచ్చిన కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా, ఒకరోజు ముందే మార్చ్ 30న లోకసభలో తన లక్ష్యం సాధించానని 90 నిమిషాల సుదీర్ఘ ఉపన్యాసంలో ప్రకటించాడు. దాన్ని అత్యంత దూకుడు ఉపన్యాసంగా కొందరు అభివర్ణిస్తే, ఇది ప్రేలాపన తప్ప మరేమీ కాదని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. ఈ రెండు కొసల అంచనాలనూ అలా ఉంచి, ఆ ఉపన్యాసాన్ని నిశితంగా పరిశీలిస్తే దానిలో సత్యం అనేది మచ్చుకైనా లేదని, ఎక్కడన్నా ఉంటే అది అర్ధసత్యం మాత్రమేనని తెలుతుంది. కాసిన్ని అర్ధసత్యాలతో పాటు అనేక అసత్యాలు, అతిశయోక్తులు, ప్రగల్భాలు, స్వోత్కర్ష, పరనింద నిండిన ఉపన్యాసం అది. హిట్లర్ దగ్గర మంత్రి గోబెల్స్ "వీలైనంత పెద్ద అబద్ధం చెప్పాలి, ఒకే అబద్ధం పదే పదే చెప్పాలి, ఆ అబద్ధాలను జనం నమ్మాలంటే చిటికెడు నిజం కలపాలి" అని చెప్పిన మూడు ముక్కల హితోపదేశాన్ని అక్షరాలా పాటించి, అమిత్ షా వారసత్వాన్ని నిలబెట్టుకున్నాడు. ఆ సుదీర్ఘ ఉపన్యాసంలో ఆయన చెప్పిన అనేక అబద్ధాల గురించీ, ప్రగల్భాల గురించీ చాలా వివరంగా రాయవలసి ఉంది గాని, ఈ శీర్షిక పరిమితుల దృష్ట్యా కొన్ని ప్రధానాంశాలు మాత్రం చూద్దాం.

నక్సలైట్ ఉద్యమ మూలాల గురించీ, అది విస్తరించిన పద్ధతి గురించీ అమిత్ షా వ్యాఖ్యలు ఈ దేశ పాలకవర్గాల అబద్ధాలకోరు స్వభావానికీ, వంచనా శిల్పానికీ అద్దం పడతాయి. "నక్సలిజం పేదరికం కారణంగా వ్యాపించలేదు, అందుకు భిన్నంగా నక్సలిజం వల్లనే పేదరికం వ్యాపించింది" అని అమిత్ షా అన్నాడు. నక్సల్బరీలో, బస్తర్ లో ఉన్నంత పేదరికమే, లేదా అంతకన్నా ఎక్కువ పేదరికమే బీహార్ సహర్సా లో, ఉత్తరప్రదేశ్ బలియాలో ఉంది. మరి అక్కడ నక్సలైట్ ఉద్యమం ఎందుకు రాలేదు అని అతి తెలివిగా ప్రశ్నించాడు. అవును, దేశంలో ఎక్కడ చూసినా నక్సల్బరీ ఉద్యమం విస్తరించడానికి అవసరమైన పరిస్థితులు ఉన్నాయి. పేదరికం, దోపిడీ, పీడన, అసమానత, కుల వివక్ష ఉన్నాయి. మార్క్సిస్టు పరిభాషలో దాన్ని భౌతిక పరిస్థితి అంటారు. ఆ భౌతిక పరిస్థితి వల్ల ప్రజల్లో అసంతృప్తి, ఆందోళన, ఆ దుస్థితి తొలగిపోయి, మంచి బతుకు రావాలనే ఆకాంక్ష ఉంటాయి. అదే సమయంలో కర్మ సిద్ధాంతం వల్ల వచ్చిన నిష్క్రియ, నిర్లిప్తత, మార్పు పట్ల అనుమానం, భయం కూడా ఉంటాయి. తరతరాల అనుభవం వల్ల నాయకత్వం మీద అపనమ్మకమూ ఉంటుంది.

అటువంటి చోట, సరైన నాయకత్వం, సరైన, సైద్ధాంతిక, ఆచరణాత్మక మార్గదర్శకత్వం దొరికితే అది నక్సల్బరీ, శ్రీకాకుళం, ఉత్తర తెలంగాణ, బస్తర్ లలో లాగ విప్లవజ్వాలలుగా మారుతుంది. అటువంటి నాయకత్వాన్ని, ఆ నాయకత్వం మీద విశ్వాసంతో వెంట నడిచే శ్రేణులను మార్క్సిస్టు పరిభాషలో స్వీయాత్మక శక్తులు అంటారు. భౌతిక పరిస్థితులు పరిపక్వంగా ఉన్నచోట కూడా స్వీయాత్మక శక్తులు సంసిద్ధంగా లేకపోవచ్చు. స్వీయాత్మక శక్తులు సంసిద్ధంగా ఉన్నచోట కూడా భౌతిక పరిస్థితులు అనుకూలంగా లేకపోతే ఏమీ చేయలేరు. ఇంత లోతైన తాత్విక, చారిత్రక, రాజకీయార్థిక విషయాలు అమిత్ షా వంటి సంఘ్ పరివార్ శిక్షణ పొందిన వారు అర్థం చేసుకోవడం కూడా కష్టమే.

ఆ ఉపన్యాసంలో అమిత్ షా చాలా ఎక్కువగా వాడినది అభివృద్ధి భావజాలం. భారత సమాజం వంటి వర్గ సమాజంలో పాలకులకు అభివృద్ధి అయినది పాలితులకు అభివృద్ధి కాదు. కనుక అభివృద్ధి అని ఎవరైనా అనగానే ప్రశ్నించవలసింది "ఎవరి అభివృద్ధి" అని. "నక్సలిజం మూల కారణం అభివృద్ధి లేకపోవడం కాదు. దాని మూలకారణం వామపక్ష భావజాలం" అని అమిత్ షా అన్నాడు. ప్రజలకు అవసరమైన అభివృద్ధిని చరిత్ర పొడవునా ఏ పాలకవర్గమూ సాధించలేదు. ప్రతి దశలోనూ పాలకులు తమ అభివృద్ధిని, తమ ఆశ్రితుల అభివృద్ధిని మాత్రమే ప్రమాణంగా పెట్టుకున్నారు. ఆ "అభివృద్ధి" క్రమంలో బొట్లుబొట్లుగా కొన్ని అభివృద్ధి ఫలాలు కిందికి జారిపడి, ప్రజలకు అందుతాయని సిద్ధాంతాలు కూడా చేశారు. జనాభాలో ఐదు శాతం మందికేమో "అభివృద్ధి", తొంబై ఐదు శాతం మందికేమో "జారిపడిన బొట్లు"! ఈ తప్పుడు అభివృద్ధి నమూనానే ప్రజలలో అసంతృప్తి రగిలించింది. ఆ అసంతృప్తి ప్రజ్వలనం తప్పనిసరిగా వ్యవస్థ మార్పు దిశగా ప్రయాణిస్తుంది. తప్పనిసరిగా నక్సల్బరీ పంథాలో భావజాల పాత్ర ఉంది. పాలకుల అభివృద్ధి నమూనాను వ్యతిరేకించడానికీ, ప్రజల ప్రత్యామ్నాయ అభివృద్ధి నమూనాను ప్రతిపాదించడానికీ నక్సల్బరీకి భావజాలం ఉంది. ఆ భావజాలం ప్రకారం ఈ



వ్యవస్థ కొనసాగుతుండగా ప్రజల న్యాయమైన ఆకాంక్షలు ఫలించడం అసాధ్యం. అందువల్లనే ప్రజా రాజ్యాధికారం సాధించడమే ప్రజల సమస్యలకు మౌలిక పరిష్కారం అని నక్సల్బరీ భావించింది. అంటే ఎప్పుడో ముప్పై ఏళ్ల కింద ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వ్యాఖ్యానించినట్టు, నక్సల్బరీ పాలకులు భావిస్తున్నట్టుగా సమస్య కాదు, ప్రజల సమస్యలకు పరిష్కారం.

నక్సలైట్లు, కమ్యూనిస్టులు విదేశీ ప్రభావంలో పుట్టారని, విదేశీ ప్రభావంలోనే పని చేస్తారని, అందుకే విదేశీ పేర్లు పెట్టుకున్నారని ఒక పాచిపోయిన పాత వాదననే అమిత్ షా మళ్లీ లోకసభ వేదికగా వెయ్యిన్నొకటోసారి చెప్పాడు. సంఘ్ పరివార్ శాఖల్లో నేర్పే, వాట్సప్ యూనివర్సిటీ, సంఘ్ పరివార్ ఐటీ సెల్ మీద ప్రచారంలో ఉన్న జ్ఞానం ఇది. భావాలకు దేశాల సరిహద్దులు ఉండవనే కనీసమైన ఇంగిత జ్ఞానం కూడా వీళ్లకు ఉండదు. నిజానికి ఆర్ఎస్ఎస్ శాఖ పద్ధతి, దానిలో వ్యాయామ శిక్షణ పేరుతో హింసా ప్రవృత్తి నేర్పే పద్ధతి, తప్పుడు చరిత్ర బోధన వంటివన్నీ కూడా విదేశాల నుంచి వచ్చినవే. ముస్సోలినీ ఫాసిజం వ్యాప్తికి ఇటలీలో ప్రవేశపెట్టిన ఆ పద్ధతులను నేర్చుకుని వచ్చిన మూంజే ఆర్ఎస్ఎస్ కు వాటిని శిరోధార్యం చేశాడని వీళ్లకు తెలియదు. పార్లమెంటరీ వ్యవస్థను ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వాలు నడిపి, కేంద్ర ప్రభుత్వంలో కూడా భాగం పంచుకున్న కమ్యూనిస్టు పార్టీలు ఉండగా, కమ్యూనిస్టు పార్టీ పుట్టింది పార్లమెంటరీ వ్యవస్థను వ్యతిరేకించడానికే అని అంటున్నాడంటే అమిత్ షా తన కళ్ల ముందర జరిగేవి కూడా చూడడని అర్థమవుతున్నది. పరమ గురువు గోల్వాల్కర్ కమ్యూనిస్టులు శత్రువులు అన్నాడు గనుక క అనగానే వ్యతిరేకించడమే అలవాటయిపోయింది.

ఆత్మస్తుతి, పరనింద నిండిన ఆ ఉపన్యాసంలో అమిత్ షా అనేక సార్లు తమ ప్రభుత్వ గొప్పతనం గురించి, నరేంద్ర మోడీ ఘనత గురించి చెప్పుకున్నాడు. ఇందిరా గాంధీ నుంచి రాహుల్ గాంధీ దాకా కాంగ్రెస్ నాయకత్వం మీద, గత ఛత్తీస్ గడ్ ప్రభుత్వం మీద, యూపీఏ పాలనా కాలంలో ఏర్పాటయిన నేషనల్ అడ్వైజరీ కమిటీ మీద, మొత్తంగా కమ్యూనిస్టు పార్టీల మీద, సల్వా జుడుమ్ తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి మీద పచ్చి అబద్ధాలతో విరుచుకుపడ్డాడు. లోకసభ వేదికగా దేశ రాజకీయాలకు సంబంధించిన ఒక ప్రధాన అంశం మీద గంటన్నర సేపు సాగిన ప్రసంగం ఇంత అనుచితంగా, అసందర్భంగా, తప్పుల తడక, అబద్ధాల మయంగా ఉండవచ్చునా అని పార్లమెంటరీ వ్యవస్థల మీద గౌరవం ఉన్నవారు ఆలోచించాలి.

ఎవరైనా తమను తాము పొగుడుకోవచ్చు, ఇతరులను విమర్శించవచ్చు. కాని ఆ పొగడ్తకైనా, తెగడ్తకైనా వాస్తవాలు ప్రాతిపదికగా ఉండాలి. నరేంద్ర మోడీ ప్రభుత్వం సాధించిన విజయాలు అంటూ పెద్దనోట్ల రద్దు, అధికరణం 370 రద్దు, రామజన్మభూమి నిర్మాణం, పౌరసత్వ సవరణ చట్టం వంటి అమిత్ షా ప్రస్తావించిన జాబితా అంతా నిజానికి ప్రజా వ్యతిరేక నిర్ణయాలు, విధానాలు, ప్రజలను అనేక ఇబ్బందుల పాలు చేసిన దుర్మార్గమైన పనులు రుజువైన విషయాలు. ఆ విజయాల వరుసలోనే నక్సల్ ముక్త్ భారత్ అతి పెద్ద విజయం అని అమిత్ షా అన్నాడు. ఆకలి నుంచీ, అసమానత నుంచీ, అవిద్య నుంచీ, దోపిడీ పీడనల నుంచీ విముక్తమయ్యే దాకా భారతదేశంలో నక్సల్బరీ భావజాలానికి మరణం లేదని చరిత్ర రుజువు చేస్తుంది.

మరొక పక్క ఆయన నిందించిన అంశాలు అవాస్తవాలు, అర్ధ సత్యాలు. ఉదాహరణకు, 1969 రాష్ట్రపతి ఎన్నికల సందదర్భంలో ఇందిరా గాంధీ వామపక్ష భావజాలాన్ని, ఏకంగా నక్సలైట్లనే సమర్థించిందని అమిత్ షా నోటికి వచ్చిన అబద్ధం ఆడాడు. 1969 నాటి నక్సల్బరీ, శ్రీకాకుళ ఉద్యమాలను నెత్తురుటేర్లలో ముంచినది ఇందిరా గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలే. నక్సలైట్ ఉద్యమం అంతమై పోయిందని ఇప్పుడు అమిత్ షా ప్రగల్భాలు పలుకుతున్నట్టే, అప్పటి కాంగ్రెస్ నాయకులు సిద్ధార్థ శంకర్ రే, జలగం వెంగళ రావులు కూడా ప్రగల్భాలు పలికారు. ఇందిరా గాంధీ 1969–71 మధ్య ఒకవైపు నక్సల్బరీ ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తూనే, భూసంస్కరణలు, రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ, గరీబీ హటావో, రోటీ కపడా ఔర్ మకాన్ వంటి ప్రగతిశీల నినాదాలు ఇవ్వడంతో, సిపిఐతో సహా కొన్ని ప్రగతిశీల శక్తులు, మేధావులు ఆమె విధానాలకు మద్దతు ప్రకటించారు. ఆమె కమ్యూనిస్టులనో, నక్సలైట్లనో సమర్థించడం కాదు, ఆమె మాటల్లోనైనా కొన్ని సమానత్వ, సామాజిక న్యాయ భావనలు ప్రకటించగా వాటిని నమ్మిన కొందరు ఆమెను సమర్థించారు. ఆ వాస్తవం అమిత్ షా కు తలకిందులుగా అర్థం కావడంలో ఆశ్చర్యమేమీ లేదు.

ఇందిరా గాంధీ నుంచి ఇంకా ముందుకు వెళ్లి ఛత్తీస్ గడ్ కాంగ్రెస్ ప్రభుత్వం నక్సలైట్లకు సహకరించిందని, అందువల్ల తమ నక్సలైట్ల నిర్మూలనా కార్యక్రమానికి ఆటంకాలు కలిగాయని అమిత్ షా అన్నాడు. అమిత్ షాకు నిజమైన చరిత్ర తెలియకనైనా పోయి ఉండాలి, లేదా తెలియనట్టు నటిస్తూనైనా ఉండాలి. అన్ని పాలకవర్గ పార్టీలూ నక్సలైట్లకు వ్యతిరేకమే, భయంకరమైన దమనకాండను కొనసాగించినవే. నక్సలైట్లు అన్ని పాలకవర్గ పార్టీలకూ వ్యతిరేకమే. ఇవాళ తన అధికార, పార్లమెంటరీ రాజకీయ కుటిల ఎత్తుగడలలో భాగంగా ఒక రాజకీయ పార్టీని నక్సలైట్ల మద్దతుదారుగా ప్రకటించి అమిత్ షా ఆత్మ సంతృప్తి పొందవచ్చునేమో గాని, వాస్తవ చరిత్రను తుడిచివేయడం సాధ్యం కాదు. 1967లో నక్సల్బరీ తొలి హత్యాకాండ నుంచి సల్వా జుడుం, ఆపరేషన్ గ్రీన్ హంట్ దాకా కాంగ్రెస్ సాగించిన హంతకదాడుల సంఖ్య, బలిగొన్న కార్యకర్తల సంఖ్య, భారతీయ జనతా పార్టీ పాలనలోని ఆపరేషన్ సమాధాన్–ప్రహార్, ఆపరేషన్ కగార్ లను మించినవి.

ఇదే అబద్ధ సంస్కృతిని కొనసాగిస్తూ, అమిత్ షా ఈ ఉపన్యాసంలో సల్వా జుడుంను (దాన్ని కాంగ్రెసే ఏర్పాటు చేసిందని మరిచిపోయి) పొగుడుతూ, అది రాజ్యాంగ వ్యతిరేకంగా ఏర్పాటయిందని పిటిషన్లు వేసిన నందినీ సుందర్, రామచంద్ర గుహ, ఇఎఎస్ శర్మల పేర్లు పెట్టి మరీ విమర్శించాడు. ఆ కేసులో చరిత్రాత్మకమైన, రాజ్యాంగబద్ధమైన తీర్పు ఇచ్చిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరు ప్రస్తావించి మరీ విమర్శించడం మాత్రమే కాదు, అటువంటి వ్యక్తిని ఉప రాష్ట్రపతి పదవికి పోటీ పెట్టారు అని కాంగ్రెస్ ను విమర్శించాడు. ప్రస్తావించినవారందరూ నక్సలైట్ సమర్థకులే అన్నాడు. (సభలో లేనివారి పేర్లు ప్రస్తావించగూడదు అని ఒక సూత్రాన్ని పార్లమెంటులో స్పీకర్లు తమకు అవసరమైనపుడల్లా అంటుంటారు. మరి ఇప్పుడు ఏమయిందో తెలియదు!) అమిత్ షా ఉపన్యాసపు అబద్ధాలలో, అర్ధసత్యాలలో, అతిశయోక్తులలో ఇవి మచ్చుకు మాత్రమే.



ఎన్ వేణుగోపాల్
ఎడిటర్, వీక్షణం

# దేవాలయాలు నిశ్శబ్ద ఆర్థిక శక్తి

***భారతదేశ ఆర్థిక వ్యవస్థ గురించి మాట్లాడేటప్పుడు మనం సాధారణంగా ఐటీ, పరిశ్రమలు, ఎగుమతులు వంటి రంగాలపై దృష్టి పెడతాం. కానీ ప్రజల జీవన విధానంలో లోతుగా వేళ్లూనుకున్న ఒక మహత్తర ఆర్థిక వ్యవస్థ మన కళ్లముందే నిశ్శబ్దంగా పనిచేస్తూ ఉంటుంది. అదే దేవాలయాల ఆధారిత ఆర్థిక వ్యవస్థ. ఇది కేవలం భక్తి భావనతోనే నడుస్తున్నట్లు కనిపించినా, దాని వెనుక ఒక విస్తృతమైన ఉపాధి నిర్మాణం, సంపద సృష్టి యంత్రాంగం, గ్రామీణ-పట్టణ అనుసంధానం దాగి ఉంది.***



భారతదేశంలో సుమారు 70 శాతం పైగా శ్రామిక శక్తి అసంఘటిత రంగంలో పనిచేస్తోంది. వీరికి స్థిరమైన జీతాలు, పెన్షన్లు, ఆరోగ్య భద్రత వంటి ప్రయోజనాలు లేవు. ఇలాంటి పరిస్థితుల్లో దేవాలయాలు వారికి ఒక ఆర్థిక ఆధారం అవుతున్నాయి. ఇది ప్రభుత్వ పథకాలపై ఆధారపడని, స్వయంగా ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనే, బహు కార్యక్రమాలు, కార్యకలాపాల ద్వారా నిర్వహించబడు తున్న ఒక సమగ్రమైన ఆర్థిక వ్యవస్థ విశ్వ రూపం కనిపిస్తోంది.

దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది దేవాలయాలు ప్రతిరోజూ కోట్లాది మంది భక్తులను ఆకర్షిస్తున్నాయి. ప్రతి భక్తుడు తన శక్తికి తగ్గట్టు ఖర్చు చేస్తాడు. ప్రయాణం, నివాసం, భోజనం, కానుకలు, కొనుగోళ్లు. ఈ చిన్నచిన్న ఖర్చులే కలిసి ఒక భారీ ఆర్థిక ప్రవాహాన్ని సృష్టిస్తున్నాయి. ఒక అంచనా ప్రకారం, ప్రధాన పుణ్యక్షేత్రాల్లో మాత్రమే కాకుండా చిన్న దేవాలయాల చుట్టూ కూడా రోజుకు కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయి.

రవాణా రంగం ఈ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుంది. విమానాలు, రైళ్లు, బస్సులు,కార్లు, ట్రక్కులు ,ఆటోలు, టాక్సీలు, ట్రావెల్ ఏజెన్సీలు మొదలైనవి అన్నీ భక్తులపై ఆధారపడి ఉంటాయి. పెద్ద పుణ్యక్షేత్రాల చుట్టూ లక్షలాది మంది డ్రైవర్లు, క్లీనర్లు, మెకానిక్లు తమ జీవనోపాధిని పొందుతున్నారు. ఒకే ఒక పుణ్యక్షేత్రం చుట్టూ వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతున్నాయి అంటే దేశవ్యాప్తంగా ఈ రంగం ఎంత విస్తృతమైందో ఊహించవచ్చు.

హోటళ్లు, లాడ్జిలు, చిన్న టిఫిన్ సెంటర్లు, టీ దుకాణాలు...ఇవి అన్నీ దేవాలయ ఆర్థిక వ్యవస్థలో భాగం. పెద్ద హోటళ్లతో పాటు చిన్నచిన్న కుటుంబ వ్యాపారాలు కూడా ఈ ప్రవాహంలో జీవిస్తున్నాయి. ఒక చిన్న టీ దుకాణం కూడా రోజుకు వందలాది భక్తులకు సేవలందిస్తూ తన కుటుంబాన్ని పోషిస్తుంది. ఈ రంగం ద్వారా లక్షలాది చిన్న వ్యాపారులు నిలబడుతున్నారు.

పూల సాగు ఒక ప్రత్యేకమైన ఆర్థిక శ్రేణి. పూజలకు అవసరమైన పూల కోసం గ్రామీణ ప్రాంతాల్లో వేలాది ఎకరాల్లో సాగు జరుగుతోంది. పూల మార్కెట్లు ప్రతి ఉదయం భారీ లావాదేవీలకు వేదికగా మారుతున్నాయి. పూల రైతులు, రవాణాదారులు, విక్రేతలు... ఇవన్నీ ఒక శ్రేణిగా పనిచేస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయి.

అలాగే ప్రసాదాల తయారీ కూడా ఒక పెద్ద రంగంగా మారింది. లడ్డూలు, పులిహోర, ఇతర నైవేద్యాలు తయారు చేయడానికి వేలాది మంది మహిళలు, కార్మికులు పనిచేస్తున్నారు. ఈ రంగం ద్వారా మహిళల ఉపాధి పెరుగుతోంది. గృహ స్థాయిలో ప్రారంభమైన ఈ పనులు ఇప్పుడు పెద్ద స్థాయిలో విస్తరించి చిన్న పరిశ్రమలుగా మారుతున్నాయి.

హస్తకళలు, చేతివృత్తులు దేవాలయాల వల్ల పునరుజ్జీవనం పొందుతున్నాయి. పట్టు చీరలు, కంచు వస్తువులు, చెక్క బొమ్మలు, మట్టి దీపాలు. ఇవి అన్నీ భక్తుల కొనుగోళ్ల ద్వారా నిలబడుతున్నాయి. ఒకప్పుడు కనుమరుగవుతున్న కళలు ఇప్పుడు దేవాలయాల వల్ల జీవం పొందుతున్నాయి. ఈ రంగం ద్వారా లక్షలాది కళాకారులు, శిల్ప కళా నేర్పరులు, పేయింటర్లు, రంగవల్లు తీర్చిదిద్దేవారు. ఆధ్యాత్మిక పత్రికలు, కవులు, రచయితలు,ప్రవచన కారులు, ఇతర కళాకారులు,ఇలా అనేక మంది తమ జీవనాధారాన్ని ఈ ఆలయల నీడలో కొనసాగిస్తున్నారు. బంగారం, వెండి వంటి కానుకలు కూడా ఒక ప్రత్యేక ఆర్థిక ప్రవాహాన్ని సృష్టిస్తున్నాయి. భక్తులు ఇచ్చే ఆభరణాలు, నాణేలు, నగదు ఇవి బ్యాంకింగ్ వ్యవస్థలోకి ప్రవేశించి పెట్టుబడులుగా మారుతాయి. కొన్ని పెద్ద దేవాలయాలు తమ నిధులను బ్యాంకుల్లో పెట్టుబడి పెట్టడం ద్వారా వడ్డీ ఆదాయం పొందుతున్నాయి. ఇది ఒక విధంగా ఆర్థిక వ్యవస్థకు మూలధనాన్ని అందిస్తుంది.

మీడియా, ప్రచారం రంగం కూడా ఈ వ్యవస్థలో భాగమే. పుణ్యక్షేత్రాలపై ప్రత్యేక కార్యక్రమాలు, యూట్యూబ్ వీడియోలు, పర్యాటక ప్రచారం ఇవి అన్నీ భక్తుల రాకను పెంచుతాయి. ఇది తిరిగి ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేస్తుంది. ఇంత పెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ, ఇది పూర్తిగా పారదర్శకంగా ఉండదు. అసంఘటిత రంగం కావడం వల్ల ఖచ్చితమైన గణాంకాలు అందుబాటులో ఉండవు. ఇది ఒక ప్రధాన సమస్య. కార్మికులకు సామాజిక భద్రత లేకపోవడం, ఆదాయ అస్థిరత వంటి సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి. దేవాలయాల ఆధారంగా జీవించే ప్రజలు సీజనల్ ఆదాయంపై ఆధారపడాల్సి వస్తుంది.

మరొక ముఖ్యమైన విమర్శ ఏమిటంటే, ఈ ఆర్థిక వ్యవస్థలో సమాన పంపిణీ ఉండదు. పెద్ద దేవాలయాలు భారీ ఆదాయం పొందుతుంటే, చిన్న దేవాలయాలు మాత్రం పరిమిత వనరులతోనే కొనసాగుతాయి. అదే విధంగా, మధ్యవర్తులు ఎక్కువ లాభం పొందుతుండగా, అసలు కార్మికులకు తక్కువ వాటా మాత్రమే దక్కుతుంది. అయితే ఈ లోపాలున్నప్పటికీ, దేవాలయాల ఆధారిత ఆర్థిక వ్యవస్థను విస్మరించడం సాధ్యం కాదు. ఇది కోట్లాది ప్రజలకు ఉపాధిని అందిస్తూ, గ్రామీణ మరియు పట్టణ ఆర్థిక వ్యవస్థల మధ్య ఒక సేతుబంధంగా పనిచేస్తోంది. ప్రభుత్వాలు ఈ రంగాన్ని గుర్తించి, కార్మికులకు భద్రత కల్పించే విధానాలు రూపొందిస్తే, ఇది మరింత బలపడే అవకాశం ఉంది. మొత్తానికి, దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలు మాత్రమే కావు. అవి ఒక జీవంతమైన ఆర్థిక వ్యవస్థకు కేంద్రబిందువులు. నిశ్శబ్దంగా పనిచేస్తూ కోట్లాది కుటుంబాలకు జీవనాధారంగా నిలుస్తున్న ఈ వ్యవస్థను అర్థం చేసుకోవడం, దానికి సరైన ప్రాధాన్యం ఇవ్వడం సమాజానికి అవసరం. భక్తి,ఇతర ఆర్థిక కార్యకలాపాలు కలిసిన ఈ ప్రత్యేక నిర్మాణం భారతదేశానికి ప్రత్యేకమైన శక్తిగా నిలుస్తోంది.

**గమనిక:** ఈ రచనకు, ప్రఖ్యాత కవి, రచయిత, సామాజిక తత్వవేత్త, శతాధిక గ్రంథకర్త బి.ఎస్. రాములు రాసిన చిన్న రైటప్ ఈ వ్యాసానికి ప్రేరణ.



**డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్**
**9849328496**

# జగ్జీవన్ రామ్ అంబేద్కర్‌కు తోడైతే!

భారతదేశ స్వరాజ్య ఉద్యమం, ఆ తరువాత దేశ పునర్నిర్మాణంతో ముడి పడిన మహానాయకుడు జగ్జీవన్ రామ్. ఆయన జీవితం రాజకీయ, సామాజిక, చారిత్రక ప్రాధాన్యత కలిగి ఉన్నది. 1908 ఏప్రిల్ 5వ తేదీన జగ్జీవన్ రామ్ బీహార్ రాష్ట్రంలోని షాబాద్ జిల్లాలోని చిన్న గ్రామమైన చంద్వా లో జన్మించాడు. అంటరాని, అస్పృశ్యత కులంలో పుట్టి పాఠశాల స్థాయి నుండి కళాశాల స్థాయి వరకు మెరుగైన విద్యార్థిగా, మేధావిగా రాణించాడు. జగ్జీవన్ రావు1922లో ఆరా పట్టణంలో పాఠశాలలో చదువుతున్నప్పుడు దళితులకు ప్రత్యేక నీటి కుండను ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ప్రతి కుండను పగలగొట్టి తొలి పోరాటం చేశాడు. కళాశాల విద్యను బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో కొనసాగించాడు. తదుపరి 1931 కలకత్తా విశ్వవిద్యాలయం నుండి బిఎస్సి పట్టభద్రుడయ్యాడు. జగ్జీవన్‌రామ్ కలకత్తావచ్చిన ఆరు నెల్లోనే విల్లింగ్టన్ స్క్వేర్‌లో ముప్పై వేల మంది కార్మికులను కూడగట్టి భారీ ర్యాలీ నిర్వహించాడు. ఈ విజయంతో జగ్జీవన్‌రామ్ సుభాష్‌చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి చాలామంది జాతీయ నాయకుల దృష్టికి ఆకర్షించాడు. కమ్యూనిస్టు మేనిఫెస్టో, పెట్టుబడిదారీ గ్రంథాలతోపాటు ఇతర సోషలిస్టు సాహిత్యం అధ్యయనం చేశాడు. ఇవీ జగ్జీవన్‌రామ్‌పై ఎంతగానో ప్రభావం చూపాయి. బ్రిటిష్‌వలసవాద సంకెళ్ళుతెంపి, దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలని, సామాజిక సమానత్వం నిర్మించాలని జగ్జీవన్‌రామ్ విద్యార్థి దశలోనే సంకల్పించుకున్నాడు. 1934లో జగ్జీవన్‌రామ్ కలకత్తాలో అఖిభారతీయ రవిదాస్ మహాసభను స్థాపించాడు. దళితుల సాంస్కృతిక "కులగురువు"అయిన "గురు రవిదాస్" జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని అనేక జిల్లాల్లో రవిదాస్ సమ్మేళనాలను నిర్వహించాడు. సాంఘిక సంస్కరణ కోసం వ్యవసాయ కార్మిక మహాసభను, ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ మొదలైన సంఘాలను స్థాపించాడు. ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూ,మరోవైపు సాంఘిక సంస్కరణ కోసం రాజకీయ ప్రాతినిధ్యం వహించిన గొప్ప మేధావి. దేశంలోని షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికోసం జగ్జీవన్‌రామ్ తీవ్రంగా కృషి చేశారు.



**దూరమైన ప్రధాని పీఠం :** తన రాజకీయ జీవితాన్ని మొట్టమొదట1936లో బీహార్ శాసనసభలో ఎమ్మెల్యేగా గెలుపొంది 28 ఏళ్ళ వయస్సులో ప్రారంభించాడు. అనంతరం "కాంగ్రెస్ పార్టీ "నుంచి జగ్జీవన్‌రామ్‌కి ఆహ్వానం అందడంతో 1942లో బొంబాయిలో అగ్రనేతల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. అగ్రకుల పార్టీల కుట్రలను తెలుసుకోకుండా తమ శ్రమనంత ధారపోశాడు. ఇక్కడనే అంబేద్కర్ కు బాబు జగ్జీవన్ రామ్ కు మధ్య వైవిధ్యం కనబడుతుంది. అంబేద్కర్ స్వాతంత్ర్య ఉద్యమం కన్నా నా జాతి విముక్తే ముఖ్యమంటే, జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని జాతి విముక్తిని మరిచాడు. కాంగ్రెస్ పార్టీ క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జగ్జీవన్‌రామ్ అరెస్టు అయ్యాడు. బ్రిటిష్ ప్రభుత్వ అణచివేతల్ని ఖండిస్తూ దేశ స్వాతంత్ర్య సాధనకోసం అనేక సభలు, సమావేశాలు, ర్యాలీను నిర్వహించాడు. 1946 సెప్టెంబర్2న ఏర్పాటుచేసిన మధ్యంతర ప్రభుత్వంలో కార్మికశాఖమంత్రిగా, అణగారిన సామాజికవర్గాలకు ఏకైక ప్రతినిధిగాను జగ్జీవన్‌రామ్ వున్నాడు. ముప్పైమూడేళ్ళకు పైగా కేంద్ర కేబినెట్‌మంత్రిగా, దేశ ఉప ప్రధానమంత్రిగానూ డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ తీసుకున్న అసంఖ్యాక నిర్ణయాలు దేశాభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డాయి. ముఖ్యంగా కేంద్ర వ్యవసాయ ఆహార శాఖ మంత్రిగా విధులు నిర్వహించి దేశంలోని ఆహార సమస్యల పరిష్కారానికై హరిత విప్లవానికి నాంది పలికాడు. 1969లో అధికార కాంగ్రెస్ పార్టీకి జగ్జీవన్‌రామ్ అధ్యక్షుడయ్యారు. 1977లో ఇందిరాగాంధీ నియంతృత్వ విధానంతో విభేదించి, కాంగ్రెస్ పార్టీలో మోసపోయానని బయటకు వచ్చాడు. 'ప్రజాస్వామ్య కాంగ్రెస్' (కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ) అనే పార్టీని స్థాపించారు. తదుపరి దానిని జనతా పార్టీలో కలపడం జరిగింది. మొరార్జీదేశాయ్ ప్రధానమంత్రిగా కేంద్రంలో జనతాపార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమయంలో (1977) జగ్జీవన్‌రామ్ కేంద్ర రక్షణశాఖామంత్రిగా విధులు నిర్వహించారు. అప్పుడు బంగ్లాదేశ్ పోరాటంలో చాకచక్యంగా వ్యవహరించి యుద్ధంలో గెలుపొందే విధంగా కృషి చేశాడు. అంతేగాక 1979 జనవరి 24న డిప్యూటీ ప్రధానమంత్రిగా జగ్జీవన్‌రామ్ బాధ్యతలు స్వీకరించారు. భారత ప్రధానిగా అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఆ పదవిని ఆధిపత్య వర్గాలు దూరం చేస్తారు. జగ్జీవన్‌రామ్ గొప్ప రచయిత. ఆయన హిందీ,ఇంగ్లీషులో రచనలను చేశారు. భారతదేశంలో కులం సవాళ్ళు, జీవన సరళి వ్యక్తిత్వ వికాసం అను రెండు విశిష్ట గ్రంథాలను జగ్జీవన్‌రామ్ రాశారు. 1986 జూలై 6వతేదీన బాబూజీ భౌతికంగా మనల్ని వీడారు.

**ఆత్మగౌరవ పోరాటమే మార్గం**

సామాజిక వివక్ష, అసమానతు లేని స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య సోషలిస్టు సమాజ నిర్మాణం జగ్జీవన్‌రామ్ దార్శనికతలో రూపుదిద్దుకున్నది. భారతదేశ చరిత్రలో ఆయనను మరో కోణంలో పరిశీలించినట్లయితే... అణగారిన సామాజికవర్గం నుంచి ఉన్నత రాజకీయ పదవులు అధిరోహించి, బడుగు బలహీన వర్గాల హక్కుల నాయకునిగానే బాబు జగ్జీవన్ రామ్ మిగిలాడని చెప్పవచ్చు. దళిత విముక్తి కోసం స్వశక్తితో అంబేద్కర్ లాగ పోరాటం చేయలేకపోయాడు. మరోవైపు అగ్రకుల ముసుగులో అంబేద్కర్ పోరాటానికి ఆటంకం కలిగించడం చరిత్ర మరిచిపోదు. చివరకు ఆయనే తమ తప్పును తెలుసు కొని పశ్చాత్తాప పడ్డాడు. నిజంగా జగ్జీవన్ రామ్ అనాడు అంబేద్కర్ ఉద్యమానికి తోడైతే మన జీవితాలు మరోలా ఉండేవి. ఆ రోజుల్లో అంబేద్కర్ ను మరియు ఆయన నేతృత్వం వహిస్తున్న దళిత ఉద్యమ ఉనికిని తగ్గించడానికే బాబు జగ్జీవన్ రామ్ ను ముందుకు తీసుకొచ్చా రని చరిత్రకారులు అభిప్రాయం. ఈ నేపథ్యంలో బాబు జగ్జీవన్ రామ్ అగ్రకుల పార్టీలో గొప్ప పదవులు అనుభవించాడే తప్ప, దళిత విముక్తికి ఆశించిన స్థాయిలో కృషి చేయలేకపోయాడు. అగ్రకుల పార్టీ వలలో చిక్కుకోవడమే దీనికి కారణం. మొత్తంగా అంబేద్కర్ ప్రజల విముక్తికి ప్రభుత్వం బయట నుంచి పోరాటం చేస్తే... బాబు జగ్జీవన్ రామ్ ప్రభుత్వంలో ఉండి పోరాటం చేశాడు. అంబేద్కర్ మూడు పార్టీలు స్థాపించి దళితులు, కార్మికులు రైతు హక్కుల కోసం పోరాడాడు. ఆత్మగౌరవ నేతగా మిగిలాడు. ఆయన బాటలో నడిచిన కాన్షీరాం బీఎస్పీ ఏర్పాటు చేసి ఉత్తరప్రదేశ్ లో బహుజన రాజ్యాధికార రుచి చూపించాడు. తెలంగాణలో డాక్టర్ విశారదన్ మహారాజ్ అదే బాటలో నడుస్తూ ధర్మ సమాజ పార్టీ, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఏర్పాటుచేసి అట్టడుగు వర్గాల హక్కులు, రాజ్యాధికారం కోసం కృషి చేస్తున్నాడు. నేటికీ కూడా అగ్రకుల పార్టీలు ఓట్ల కోసం దళితులను చీల్చి మోసం చేస్తున్నాయి. ఆత్మగౌరవంగా నడిచే పార్టీలో పనిచేస్తూ బహుజన రాజ్యాధికారం కోసం పనిచేయడమే అసలైన ఆత్మగౌరవం. ఇప్పటికైనా దళిత నేతలు అగ్రకుల పార్టీల నుంచి బయటకు వచ్చి రాజ్యాధికారం వైపు ప్రయాణించాలి. అప్పుడే బాబు జగ్జీవన్ రామ్ లాగా దారి తప్పకుండా, అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించిన వాళ్ళం అవుతాం. లేదంటే చరిత్రలో మరో తప్పు చేసిన వాళ్లుగా మిగులుతాము.



**సంపతి రమేష్**
**సామాజిక విశ్లేషకులు**
**7989579428**

# దివ్యాంగులకు ఇచ్చిన మేనిఫెస్టో హామీలను నెరవేర్చాలి

● దివ్యాంగుల మేనిఫెస్టో అమలు సాధన సమితి

**ముషీరాబాద్, ఏప్రిల్ 4 (జనం సాక్షి) :** ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అధికారం చేపట్టి మూడు సంవత్సరాలు కావస్తున్నా.. ఎన్నికల మేనిఫెస్టోలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయకపోవడం దుర్మార్గమైన చర్య అని, తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగుల హామీల అమలును ప్రారంభించాలని లేనిపక్షంలో ఎంతటి త్యాగాలకైనా దివ్యాంగులు సిద్ధంగా ఉన్నారని, జరగబోవు పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని తెలంగాణ దివ్యాంగుల కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి హెచ్చరించింది. ఈ మేరకు శనివారం చైతన్యపురి లోని ఎలిమినేటి మాధవరెడ్డి కమ్యూనిటీహాల్‌లో కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి ఆధ్వర్యంలో వికలాంగుల అన్ని సంఘాలతో ముఖ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దివ్యాంగ సంఘాల నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే సమయంలో ఒక మరుగుజ్జు అమ్మాయికి ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇచ్చి, తెలంగాణ రాష్ట్రంలో ఏ వర్గ సంక్షేమానికైనా పని



చేయాలంటే ముందు వికలాంగులకు పనిచేసి మిగతా వర్గాలకు పనిచేయాలని ముందుకు సాగిన రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీలను మరిచిపోయి, వికలాంగుల సంక్షేమానికి ఏమాత్రం పట్టించుకోకపోవడం బాధాకరమనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన వికలాంగుల పెన్షన్లు 6000 సామాజిక పెన్షన్లు 4000 తీవ్ర వైకల్యం గల దివ్యాంగుల పెన్షన్లు 15000 పెంపు, అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా ప్రభుత్వ అన్ని శాఖల సంస్థలలో వికలాంగుల రిజర్వ్ ఉద్యోగాల భర్తీ, వికలాంగుల హక్కుల చట్టం కచ్చితంగా అమలు, రాజకీయ రిజర్వేషన్లు తదితర హామీలు అమలు చేయనందుకు నిరసనగా మే 02 న అన్ని మండలాల్లో నిరసన కార్యక్రమాలు, 22 న 119 నియోజకవర్గ స్థాయి నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని పిలుపునిచ్చారు. అప్పటికి ప్రభుత్వం దిగిరాకపోతే భవిష్యత్తులో ఎలాంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉండాలని తెలంగాణ సమాజానికి పిలుపునివ్వడం జరిగింది. తద్వారా జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి అని హెచ్చరించారు. ఈ సమావేశంలో చెరుకు నాగభూషణం, కొల్లి నాగేశ్వరరావు, ఆంజనేయులు గౌడ్, చిత్రం కృష్ణ, రాజ్యలక్ష్మి, ధనమ్మ, మాధవి, మారవేణి చంద్రశేఖర్ యాదవ్, వేణు గౌడ్, మరుగుజ్జు మల్లేష్, సైదులు, అశోకు, వెంకటేష్, అశోక్ ముదిరాజ్ తదితరులు దివ్యంగా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## భద్రేశ్వర స్వామి జాతర ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించాలి

● ఎలాంటి లోటుపాటు లేకుండా జగ్రత వహించాలి
● ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



**యాలాల, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** శ్రీ భావిగి బద్రేశ్వర స్వామి జాతర ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణం లోని శ్రీనివాస్ రెడ్డి నివాసం లో శనివారం ఫెస్టివల్ కమిటీ సభ్యులు మేడి మహేష్, గంగాశ్రవణ్ కుమార్,లింగమంతుల దేవనూర్ శంకర్, గాజుల విజయ్ కుమార్, శెట్టి చంద్రకాంత్, మధురిక చంద్రకాంత్, అగ్గనూరు సంకేత్, మరియు తదితరులు భద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 7వ తేదీ నుండి ప్రారంభమై 15వ తేదీ వరకు కొనసాగుతాయని చెప్పారు. ఇందులో భాగంగా రథోత్సవం ఏప్రిల్ 11న నిర్వహిస్తామని, 12న రాత్రి 10 గంటలకు లంకాదాహనం ఉంటుందని వివరించారు.జాతర ఉత్సవ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జాతర ఉత్సవాలలో లోటుపాట్లు లేకుండా జగ్రత వహించాలని సూచించారు. అందరితో కలిసి మెలసి ఉత్సవాలు విజయవంతం చేయాలన్నారు.జాతర ఉత్సవాలలో తప్పక పాల్గొంటానని తెలిపారు.

## సుజాత స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి



**మొయినాబాద్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోనీ సుజాత ఇంటర్నేషనల్ స్కూల్ అధిక ఫీజులతో పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నారని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి ఫీజులను అధికంగా పెంచడాని నిరసిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. వారి ధర్నాకు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ధర్నాలో పాల్గొన్నది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. కార్పొరేట్ విద్యా సంస్థ అయిన సుజాత స్కూల్ దాదాపు 33 శాతం ఫీజులను వచ్చే విద్యా సంవత్సరం నుంచి వసూలు చేయాలని చూడడం దుర్మార్గమైన చర్య అని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల వద్ద ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నారని అని అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సుజాత ఇంటర్నేషనల్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని జిల్లా కలెక్టర్‌కి డీఈఓ గారికి ఫిర్యాదు చేస్తామని అన్నారు. మండల ఎంఈఓ వెంటనే సుజాత స్కూల్ లో ఫీజులను ఎంక్వయిరీ చేసి పాఠశాల యాజమాన్యానికి నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల ముందు నిరవధికంగా ఆందోళన పోరాట నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్,తల్లిదండ్రులు విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి రైతులు సహకరించాలి

● చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్య

**చేవెళ్ల, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** వక్స్ భూములను ప్రభుత్వానికి ఇచ్చేందుకు వక్స్ బోర్డుకు సిద్ధంగా ఉందని రైతులు కూడా సహకరిస్తే భూములను ప్రభుత్వం తీసుకుంటుందని చేవెళ్ల తహసీల్దార్ బి.కృష్ణయ్య తెలిపారు. చేవెళ్ల మండలంలోని ఆలూరు గ్రామంలోని వక్స్ బోర్డుకు చెందిన 1248.22 ఎకరాల భూములను తీసుకుంటుందని అందుకు రైతులందరు సహకరించాలని. శనివారం చేవెళ్ల మండలంలోని ఆలూరు గ్రామంలో వక్స్ బోర్డుకు సంబంధించిన రైతులతో రైతు వేదిక వద్ద భూములు రైతులతో ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమం చేవెళ్ల తహసీల్దార్ బి.కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వక్స్ బోర్డుకు సంబంధించిన భూములు సాగుచేసుకుంటున్న రైతులతో మాట్లాడారు. వక్స్ బోర్డుకు భూములను వందల సంవత్సరాల నుంచి భూములను సాగుచేసుకుంటు జీవనం సాగిస్తున్నాం. ప్రభుత్వం సాగు



భూములను తీసుకుంటే తమ కుటుంబాలు రోడ్డున పడుతాయని పలువురు రైతులు అధికారులకు వివరించారు. అనంతరం చేవెళ్ల తహసీల్దార్ బి.కృష్ణయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో రైతులతో ప్రజా అభిప్రాయాసేకరణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వక్స్ బోర్డుకు సంబంధించిన 1248.22 ఎకరాల భూములకు సంబంధించిన ప్రభుత్వం ఇప్పటికే పబ్లిక్ నోటిష్ జారీ చేసిందని రైతులకు తెలియజేశారు. రైతులు భూ సేకరణకు సహకరించాలని సూచించారు. పారిశ్రామికరణతో ఆలూరు గ్రామం అభివృద్ధి పరంగా పూర్తిగా రూపురేఖలు మారిపోతుందని రైతులకు వివరించారు. ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుం దన్నారు. రైతులు ఎలాంటి ఆందోళనలకు పోకుండా ప్రభుత్వంతో చర్చలు జరిపి అభివృద్ధికి సహకరించాలని కోరారు. వక్స్ బోర్డుకు సంబంధించిన భూములను ఎంజాయ్మెంట్ సర్వేఆధారంగా భూములను తీసుకుని రైతులకు ప్రభుత్వం అందించే పరిహారం అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్, గ్రామ సర్పంచ్ కె.బాగ్యశేఖరౌడ్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది. రైతులు, గ్రామస్తులు, ఆయా పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రజలకు మౌలిక వసతులతో ఎలాంటి ఇబ్బందులు లేకుండ చేయడమే లక్ష్యం



**హైదరాబాద్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మధురానగర్ లో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ శుక్రవారం కాలనీలో పాదయాత్ర నిర్వహించి స్థానిక సమస్యలు తెలుసుకొని సమస్యల పరిష్కారానికి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్ల నిర్మాణం - మరమ్మత్తులు, పారిశుద్ధ నిర్వాహణ, దోమల బెడద, వీధి దీపాల మరమ్మతులు, మంజీరా నీటి ప్రెజర్, స్మశాన వాటికల అభివృద్ధి, సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ల నిర్వహణ, వెజ్ ఉ నాన్ వెజ్ మార్కెట్ల ఏర్పాటు, చెరువుల సుందరీకరణ వంటి మౌలిక వసతుల కల్పనపై సమీప కాలనీల వాసులు వారి సమస్యలను విన్నవించారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతుల కల్పనతో పాటు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో కూడా మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. గ్రామ పంచాయతీ నుంచి కార్పొరేషన్, నేడు జిహెచ్ఎంసి విలీనం వరకు నిజాంపేట్ కార్పొరేషన్ ఎంతో అభివృద్ధి చెందిందని పెరుగుతున్న జనాభా, పట్టణీకరణకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధిపరిచి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఉప కమిషనర్ సాబేర్ అలీ, ఇంజనీరింగ్ ఏఈ ప్రవీణ్ కుమార్, ఎస్.డబ్ల్యూ.ఎం శరన్ తేజ, నిజాంపేట్ సర్కిల్ కు చెందిన వివిధ విభాగాల అధికారులు మరియు స్థానిక కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో ఐపీఎల్ పోటీకి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు


**ఉప్పల్, ఏప్రిల్ 4 (జనం సాక్షి) :** నగరంలోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ క్రీడాంగణం వద్ద నిర్వహించనున్న ఐపీఎల్ క్రికెట్ పోటీ సందర్భంగా పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ పోటీలో సన్‌రైజర్స్ హైదరాబాద్ మరియు లక్నో సూపర్ జెయింట్స్ జట్లు శనివారం మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు తలపడనున్నాయి.పోటీని వీక్షించేందుకు భారీగా క్రీడాభిమానులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. క్రీడాంగణం పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఏర్పాటు చేయడంతో పాటు ప్రవేశ ద్వారాల వద్ద కఠిన తనిఖీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా దాదాపు రెండు వేల మంది పోలీసు సిబ్బందిని విధుల్లో నియమించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం 750 మంది, రవాణా నియంత్రణ కోసం 300 మంది సిబ్బందిని మోహరించారు. అదనంగా ప్రత్యేక రక్షణ దళాలకు చెందిన 10 దళాలు, కారాగార విభాగానికి చెందిన 10 మంది సిబ్బంది, పేలుడు పదార్థాల నిర్మూలన దళానికి చెందిన 240 మంది సిబ్బందిని నియమించారు.క్రీడాంగణం చుట్టుపక్కల ప్రాంతాల్లో రవాణా రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక మార్గదర్శకాలు అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. వాహనాల నిల్వకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి, అభిమానులు ముందస్తుగా క్రీడాంగణానికి చేరుకోవాలని సూచించారు. పోటీ సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు పోలీసు అధికారులు వెల్లడించారు.

## ప్రభుత్వ భూముల కబ్జాపై తక్షణ చర్యలు తీసుకోవాలి



**నిజాంపేట్ ఏప్రిల్ 4 (జనం సాక్షి) :** నిజాంపేట పరిధిలోని సర్వే నంబర్లు 233/22, 24, 25, 26, 27లో ఉన్న సుమారు 13 ఎకరాల ప్రభుత్వ భూమిపై జరుగుతున్న అక్రమ ఆక్రమణలపై తక్షణ చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ తెలిపారు. ఈ మేరకు ఎమ్మార్వో కార్యాలయంలో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్ 233/22లో దాదాపు 3000 గజాల ప్రభుత్వ భూమిని కల్వకుంట్ల కన్నారావు ఆక్రమించి ఫెన్సింగ్ ఏర్పాటు చేసినట్లు ఆరోపించారు. అలాగే సర్వే నంబర్లు 233/24, 25, 26, 27లో ఉన్న సుమారు 13 ఎకరాల లావణ్య పట్టా ప్రభుత్వ భూమిపై కోర్టు ఉత్తర్వులు తమకు అనుకూలంగా ఉన్నాయని పేర్కొంటూ కొంతమంది ప్రైవేటు వ్యక్తులు, అధికార పార్టీ నేతల మద్దతుతో ఆదివారం ఉదయం నుండి జేసీబీలతో భూమిని చదును చేస్తున్నారని తెలిపారు. దాదాపు రూ. 500 కోట్ల విలువ చేసే ఈ ప్రభుత్వ భూమిని కాపాడి, భవిష్యత్తులో మినీ స్టేడియం నిర్మాణానికి కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే బాచుపల్లి పరిధిలోని సర్వే నంబర్ 454లో ప్రభుత్వ భూమిని ఆకృతి కన్స్ట్రక్షన్ సంస్థ అక్రమంగా ఆక్రమించి రోడ్డు నిర్మాణం చేపట్టిందని ఆరోపించారు. ఈ భూమిని కూడా తక్షణమే స్వాధీనం చేసుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కోర్టు కేసుల్లో సరైన కౌంటర్ దాఖలు చేసి ప్రభుత్వ ఆస్తులను రక్షించాలని, భూములకు ఫెన్సింగ్ వేసి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, సుహాసిని శక్తి, కవితా రెడ్డి, హనుమయ్య, పాండు తదితరులు పాల్గొన్నారు.

## విబిజి రాంజీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి



**బొంరాస్‌పేట, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** విబిజి రాంజీ చట్టని రద్దుచేసి, మాహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని గ్రామసభ తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని కొత్తూరు గ్రామ పంచాయితీ సర్పంచ్ సూర్యకళ లక్ష్మయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి మహేశ్వరికి శనివారం వ్యవసాయ సంఘం జిల్లా అధ్యక్షులు యూ.బుగ్గప్ప ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య, సిఐటియు జిల్లా కోశాధికారి బుస్స చంద్రయ్య,ఎస్సీ ,ఎస్టీ,బీసీ,మైనార్టీల సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రయ్య వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విబిజి రాంజీ చట్టని రద్దుచేసి మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పునరుద్ధరించాలని వినతి పత్రం సమర్పించారు.గ్రామ ప్రజలు,కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సందర్భంగా వారి దృష్టికి తీసుకెళ్లారు.ఈ వినతి పత్రంపై గ్రామ పంచాయతీ సభ్యులతో చర్చించి తీర్మానం ఆమోదించి ప్రభుత్వానికి పంపించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విబిజీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలని, బదులుగా గ్రామీణ పేదల జీవనోపాధికి తోడ్పడే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.గ్రామీణ కార్మికులకు ఉపాధి హామీ కల్పించడం, వలసలను అరికట్టడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం కోసం ఉపాధి హామీ చట్టం అత్యంత అవసరమని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పట్టణాలతో గ్రామాలకు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట

● చేవెళ్ల ఎంపీ.కొండా విశ్వేశ్వర్ రెడ్డి




**చేవెళ్ల, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్ద పీటవేస్తుందని చేవెళ్ల ఎం పీ. కొండా విశ్వేశ్వర్రెడ్డి తెలిపారు. శనివారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవుని ఎర్రవల్లి 3వ వార్డు కౌన్సిలర్ మీనాక్షి సత్యనారాయణ, పలువురు నాయకులు శనివారం హైదరాబాద్ నగరంలో ఉన్న చేవెళ్ల ఎంపీ.కొండా విశ్వేశ్వర్ రెడ్డిని మార్యదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎంపీ. మాట్లాడుతూ.. దేవుని ఎర్రవల్లి వార్డు అభివృద్ధికి రూ.10 లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. గ్రామాలతోపాటు మున్సిపాల్టీలలోని వార్డుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం దశలవారీగా నిధులు మంజూరు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజలకు చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు సామ మాణిక్యరెడ్డి, అంజయ్య, నాయకులు పత్తి సత్యనారాయణ, సామ విఠల్ రెడ్డి, చీర శ్రీనివాస్, చీర మహేందర్, కరికే రవీందర్ తదితరులు ఉన్నారు.

# ఉప్పల్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో విజిలెన్స్ ఆకస్మిక దాడులు

● అవకతవకలు వెలుగులోకి, విచారణ ప్రారంభం

**ఉప్పల్, ఏప్రిల్ 4 (జనం సాక్షి) :** హైదరాబాద్ నగరంలోని ఉప్పల్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో విజిలెన్స్ శాఖ అధికారులు శనివారం ఆకస్మికంగా దాడులు నిర్వహించి పలు అవకతవకలను బయటపెట్టారు. కార్యాలయంలో జరుగుతున్న కార్యకలాపాలపై ముందస్తు సమాచారం ఆధారంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిసింది. తనిఖీల సమయంలో కార్యాలయంలో పనిచేయాల్సిన సిబ్బంది పూర్తిస్థాయిలో హాజరు కాలేదని అధికారులు గుర్తించారు. హాజరు నమోదు పద్ధతిలో కూడా లోపాలు ఉన్నట్లు తేలింది. ప్రజలకు అందించాల్సిన సేవల వివరాలతో కూడిన సిటిజన్ ఛార్టర్ కార్యాలయంలో ప్రదర్శించకపోవడం గమనార్హం. అదేవిధంగా సమాచార హక్కు చట్టానికి సంబంధించిన ఆర్టీఐ బోర్డు దెబ్బతిన్న స్థితిలో ఉండటం అధికారుల నిర్లక్ష్యాన్ని సూచిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా కొన్ని రిజిస్ట్రేషన్ వ్యవహారాలు నియమ నిబంధనలకు విరుద్ధంగా జరిగి ఉండవచ్చని విజిలెన్స్ అధికారులు అనుమానం వ్యక్తం చేశారు. సంబంధిత పత్రాలను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నట్లు సమాచారం. కొన్ని లావాదేవీలపై ప్రత్యేకంగా దృష్టి సారించి, వాటి నిజానిజాలు వెలికితీసే దిశగా విచారణ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా విజిలెన్స్ అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత మరియు బాధ్యతాయుత వ్యవహారం అత్యంత కీలకమని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ఏ విధమైన అక్రమాలు జరిగినా వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు కూడా తమకు తెలిసిన అనుమానాస్పద కార్యకలాపాలను నిర్భయంగా తెలియజేయాలని, ఇందుకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 14432 హెల్ప్‌లైన్ నంబర్‌ను ఉపయోగించాలని విజిలెన్స్ శాఖ సూచించింది. సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ ఘటన వెలుగులోకి



రావడంతో ఉప్పల్, అంబర్‌పేట్ పరిసర ప్రాంతాల్లో కలకలం రేగింది. కార్యాలయంలో జరుగుతున్న వ్యవహారాలపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి అవకతవకలు పునరావృతం కాకుండా కట్టడి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# వైద్యాధికారుల పనితీరు మెరుగుపడాలి

- వైద్య సిబ్బంది సమయపాలన కచ్చితంగా పాటించాలి
- బయోమెట్రిక్ విధానంలో హాజరు నమోదు తప్పనిసరి చేయాలి
- ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరగాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ పాషా




**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 4 (జనం సాక్షి) :** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ఇతర ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వైద్యాధికారులు, సిబ్బంది తమ పనితీరును మెరుగుపరచుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. శనివారం ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించిన వైద్య, ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. తాను ఇటీవల జిల్లాలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేసినప్పుడు వివిధ సమస్యలను గుర్తించానన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పాత ఫైల్స్ క్లియరెన్స్, పనికిరాని ఫర్నిచర్ తొలగించాలని ఆదేశించినప్పటికీ చాలా చోట్ల చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత మెడికల్ అధికారులు బాధ్యతాయుతంగా లేకుంటే తమ కిందిస్థాయి సిబ్బంది కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, లీవ్ లెటర్ రాయకుండా విధులకు గైర్హాజరైతే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని పీహెచ్ సీలు, ఇతర ప్రభుత్వ ఆసుపత్రిల్లో బయోమెట్రిక్ విధానంలో హాజరు తప్పనిసరి చేయాలని, యంత్రాల్లో ఏమైనా సమస్యలుంటే పరిష్కరించుకుని వినియోగించాలన్నారు. ఆయా ఆసుపత్రుల్లోని వివిధ రిజిస్టర్ల నిర్వహణ, వ్యాక్సినేషన్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఆయా ఆసపత్రుల వైద్యాధికారులు తమ సమీపంలోని సబ్ సెంటర్స్ కు, ఇతర క్యాంపులకు వెళ్లినప్పుడు ముందుగానే సంబంధిత రిజిస్టర్లో పేర్కొన్నాలన్నారు. ఎన్సిడి స్క్రీనింగ్ తో పాటు ఇతర కార్యక్రమాలన్నీ వంద శాతం విజయవంతం చేసేలా పనిచేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరగాల్సి ఉందన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా నుంచి వైద్య సేవలకు చాలామంది రోగులు కర్నూలుకు వెళ్లాల్సిన అవసరం ఏముందని, జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలోనే మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఏరియా ఆసుపత్రులతో పాటు సబ్ సెంటర్స్ సాయి వరకు ప్రతి 15 రోజులకోసారి వైద్యాధికారులు తమ సిబ్బందితో సమన్వయ సమావేశాలు నిర్వహించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. వైద్యాధికారులు, డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది తమ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల ఆరవ తేదీ నుంచి 11వ తేదీ వరకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ కార్యక్రమాల గురించి డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని వైద్య కేంద్రాల డాక్టర్లు, ఇతర వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం



**బెజ్జంకి, మార్చి 4 (జనం సాక్షి) :** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతరలో అత్యంత ముఖ్యమైన ఘట్టమైన రథోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు.భక్తులు భజనలు,కోలాటాల తో,లక్ష్మీ నరసింహ స్వామి గోవిందా గోవిందా నామస్మరణలతో స్వామివారి రథం గుట్ట చుట్టూ ప్రదక్షిణగా తిరిగి భక్తుల కోసం గుట్ట ముందు నిలిచి సర్వదర్శనాలతో భక్తులకు దర్శనమిచ్చారు. రథోత్సవాన్ని దర్శించేందుకు దేశం నలువైపుల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. కార్యక్రమం భజనలు,మేళతాళాలు,డప్పుల నాదాలతో ఆధ్యాత్మిక వాతావరణం ప్రతిభంబించేలా కొనసాగింది.మహిళలు,యువత,వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్ మాట్లాడుతూఎటువంటి అంతరాయం లేకుండా రథోత్సవం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన పోలీస్ సిబ్బందికి,గ్రామ పెద్దలకు,సహకరించిన భక్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం చేపట్టాలి

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 4 (జనం సాక్షి) :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు సంబంధించి బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం ఎస్ఐఆర్ పై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాదు నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల వారీగా ఇప్పటికే ఏఈఆర్ఓ లకు, బూత్ లెవెల్ అధికారులకు బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకంపై సమావేశాలు చేసినందున ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతంకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు చేయనిచోట వెంటనే నిర్వహించాలన్నారు. బూత్ లెవెల్ అధికారుల యాప్ పై అవగాహన కలిగి ఉండాలని, మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వీసీ అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియ జిల్లాలో 74 శాతానికి చేరుకుందని, మరింత వేగవంతం కావడానికి కృషి చేయాలన్నారు. గద్వాల మున్సిపాలిటీ పరిధిలో ప్రక్రియ కాస్త వెనుకబడిందని, వేగవంతం చేసేందుకు ప్రణాళికతో ముందుకెళ్లాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్డీవో శ్రీనివాసరావు, ఎన్నికల అధికారి మంజుల, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

- 127 మందికి రూ.33.49 లక్షల సహాయం

**సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 4 (జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి సీఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమంనీ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన కంది మండలం 17 మంది, కొండాపూర్ మండలం 27 మంది, సంగారెడ్డి టౌన్ 13 మంది, సంగారెడ్డి మండలం 6 మంది, ఇతర ప్రాంతాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.1,72,200 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. సదాశివపేట పట్టణం, మండలానికి చెందిన 44 మంది లబ్ధిదారులకు రూ.11,60,500 విలువైన చెక్కులు అందజేశారు. మొత్తంగా 127 మంది లబ్ధిదారులకు రూ.33,49,000 విలువైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ కాలంలో రికార్డు స్థాయిలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పటికీ కట్టుబడి ఉంటామని అన్నారు. మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు అండగా నిలవాలనే



ఉద్దేశంతో ఎమ్మెల్యే సహకారంతో చెక్కులు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో రూ.60 వేలకంటే ఎక్కువ సహాయం అందడం లేదని, గతంలో లక్ష రూపాయల వరకు చెక్కులు ఇచ్చినట్లు తెలిపారు. అర్హులైన వారు నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎచీ+ాం రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మాజీగ్రాజ కొండల్ రెడ్డి, కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు విఠల్, సంగారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు చక్రపాణి, మల్లాగౌడ్, శ్రీధర్ రెడ్డి, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గట్ల మల్యాల పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**నంగునూర్, ఏప్రిల్ 4 (జనం సాక్షి) :** నంగునూరు మండలం మల్యాల గ్రామంలోని కాల్ మీ ఆరోగ్య కేంద్రాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆకస్మిక తనిఖీ చేసి రోజు ఎంత మంది పేషంట్స్ వస్తున్నారు. మందులు అందుబాటులో ఉన్నాయా. ఆసుపత్రి లో అందుతున్న సేవలను అడిగి తెల్సు కున్నారు.. సకాలంలో డాక్టర్ లు అందుబాటులో ఉండాలని, పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలానే లక్ష్యం తో గట్ల మల్యాల లో వాగు అవుతలి గ్రామాల ప్రజలకి వైద్య సేవల కోసమే ఏర్పాటు చేశామని చెప్పారు.పేద ప్రజలకు వైద్య సేవల్లో ఎలాంటి ఇబ్బందులు కావద్దని సూచించారు.రోజు వారి పేషంట్స్ వివరాల రిజిస్టర్ ను పరిశీలించారు. అన్ని రకాల మందులు మందులు అందుబాటులో ఉంచాలని చెప్పారు. బ్లడ్ శ్యాంపిల్స్ ఎప్పటికప్పుడు టి డయాగ్నోస్టిక్ కి పంపాలని ఒక్క రోజుల్లోనే రిపోర్ట్ వారికి అందించాలని చెప్పారు... ఆసుపత్రి నిర్వహణ బాగుండాలని పలు సమస్యలపై సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని చెప్పారు.

# జడ్చర్లలో ఘనంగా రన్ ఫర్ జీసస్ ర్యాలీ



**జడ్చర్ల, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** జడ్చర్ల యునైటెడ్ క్రిస్టియన్స్ ఆధ్వర్యంలో పట్టణంలో రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు పునరుత్థానానికి సూచనగా గుడ్ ఫ్రైడే మరుసటి రోజు దేశవ్యాప్తంగా నిర్వహించే ఈ పరుగులో భాగంగా శనివారం స్థానిక క్రైస్తవులు పట్టణ పురవీధుల గుండా సుమారు 8 కిలోమీటర్ల మేర పరుగు తీశారు. ప్రపంచ శాంతి కలగాలని, దేశంలో ప్రజలందరూ ఐక్యతతో ఉండాలని ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం యునైటెడ్ క్రిస్టియన్ నాయకులు మాట్లాడుతూ క్రైస్తవుల రక్షణ కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వై.ఐ. జోసెఫ్, ఏలియా, ఆరోగ్య రెడ్డి, మైఖల్ మనోహర్, బెంజమిన్, జయపాల్, ఫిలమోను, విద్యాసాగర్, తిమోతి, దేవదానం, లాజరస్, జాన్, ప్రీతమ్, సందీప్, బన్నీ రాజ్ ,చెర్రీ, రాజ్, నిత్యానందం, జయరాజ్,టైటస్, శ్రీకాంత్ రెడ్డి, రాజేష్, సందీప్ రెడ్డి, నతానియల్, పాస్టర్స్ సువార్త రాజ్, నాథన్, స్టీవెన్ రాజ్, రవిబాబు, ప్రకాష్, ఏలియా, ప్రసాద్, ఎలీషా, రాజ్ పాల్, రత్నం, భాస్కర్, పరంజ్యోతి, దేవదాసు, ఆశీర్వాదం, సాగర్, మోజెస్, డేవిడ్, డ్యాని, సునీల్, రూబెన్, జాన్సన్, విజయ్, సన్నీ, దాస్, వినయ్, క్రిష్టి, జాన్ ఆస్టిన్, అలెక్స్, సాంసన్, బెన్నీ, అరుణ్, ఐజాక్, కిషోర్, రిచర్డ్స్, వినోద్, సుందర్, ఆనంద్ రాజ్, ప్రణీత్ ,జాన్, ప్రేమ్, ప్రవీణ్ టోనీ, బన్నీ, సత్యం, చిన్ను, కెవిన్, పాస్టర్స్, సంఘ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన



**మల్దకల్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుర్తిరావులచెరువు గ్రామంలో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ సెల్,డిస్టిక్ ఉమెన్ అండ్ చైల్డ్ కేర్ డిపార్ట్మెంట్,ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో పిల్లలకు పిల్లల హక్కులు, బాల్య వివాహాల నిర్మూలన, మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేయడమైనది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రాంతి కుమార్,గ్రామ సర్పంచ్ భగవంతు,డిసిపిఓ నరసింహ,ఎక్సైజ్ ఎస్సై వెంకటేష్,మండల విద్యాశాఖ అధికారి సురేష్,చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రకాష్,ఏఎన్ఎం సుజాత,గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి, వెంకటరెడ్డి,ఉపాధ్యాయ బృందము పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలపై ఇంటింటికి సీపీఐ

**మక్తల్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** ప్రజా సమస్యలు పరిష్కరించాలని నిరుపేదలైనటువంటి వారందరికీ ఇళ్ల స్థలాలు ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వము ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి టి. నర్సింలు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శనివారం మక్తల్ పట్టణంలోని ఎల్లమ్మ కుంట వీధిలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న వారందరికీ చాలామందికి ఇళ్ల స్థలాలు లేవని ఇళ్ల స్థలాలు ఉన్న ఇల్లు రాలేదని పెన్షన్స్ రాలేదని అన్నారు.
రాష్ట్ర ప్రభుత్వము పేద ప్రజలందరి గుర్తించి వారందరికీ ఇళ్ల స్థలాలు, పెన్షన్స్ ఇవ్వాలి. ప్రస్తుతము కేంద్ర ప్రభుత్వము కార్పొరేటు శక్తులకు అనుకూలంగా ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్మికులకు రైతులకు హక్కులను కాలరాసే విధంగా చట్టాలను తీసుకొని వస్తుంది. నేడు దేశంలో నెలకొన్న పరిస్థితులలో కమ్యూనిస్టులు చేస్తున్న పోరాటాలను ప్రజలు ఆహ్వానిస్తున్నాం. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఇంటింటికి సిపిఐ లో భాగంగా పార్టీ కార్యకర్తలు మీ సహాయం కోరుతూ మీ వద్దకు వస్తున్నారు. శ్రేయోభిలాషులు వ్యాపారులు అందరూ తమ వంతుగా ప్రజా పోరాటాలకు పార్టీకి చేతనిచ్చి విరాళాలు ఇవ్వగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ




కార్యకర్తలు సరోజమ్మ, నారాయణమ్మ, కొండయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని నింపుతాయి

- పోలీసుల జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం
- కీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి
- క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి
- ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 4 (జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా పోలీసు ఆధ్వర్యంలో శనివారం నిర్వహిస్తున్న జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో పోలీసు అధికారుల నుండి హోంగార్డుల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. విధి నిర్వహణలో ఎప్పుడూ బిజీగా ఉండే పోలీసులకు ఈ విధమైన క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో వందకు పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారని పేర్కొంటూ, అందరూ క్రీడా స్ఫూర్తితో పోటీపడి మంచి ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లకు ఎంపిక చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. పాల్గొన్న ప్రతి క్రీడాకారునికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం తో పాటు విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది క్రీడాకారులు, బ్యాడ్మింటన్ కోచ్ లు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 4 (జనం సాక్షి) :** సంగారెడ్డి నియోజకవర్గంలో పెండింగ్ సమస్యలు, ముఖ్యంగా రైతుల సమస్యలపై సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ని కలిసి పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన కోరారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ప్రధాన అంశాలు ఐఐసికు భూముల కేటాయింపు ప్రక్రియ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. భూములు కోల్పోవడం వల్ల వారి జీవనోపాధి దెబ్బతింటోందని, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేస్తూ, ప్రస్తుతం అదే భూములను టీజీఐఐ సీ పేరుతో ఎస్సీ, ఎస్టి, బీసీ వర్గాల నుంచి తీసుకుంటున్నారని ఆరోపించారు. కొంతమంది వ్యక్తులకు అనుకూలంగా భూముల కేటాయింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో గ్రామాల అభివృద్ధి, అవసరాల కోసం భూములు లేకపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇసుక మాఫియా విచ్చలవిడిగా కొనసాగుతుందని, దీనిని నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శిస్తూ, వెంటనే కట్టడి చేయాలని కోరారు. అదనంగా చిమ్నాపూర్ గ్రామ ప్రజల భూ సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని కోరారు. సైదాపూర్ గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కంది మండలం బేగంపేట గ్రామంలో వాటర్ ట్యాంక్ ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని కోరారు. ఈ విషయంపై వెంటనే



స్పందించిన కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, అక్రమాలపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

## పారదర్శకంగా ఆన్లైన్ బుకింగ్ ద్వారా సరఫరా

- కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04(జనంసాక్షి) :** జిల్లాలో మన ఇసుక వాహనశీ పోర్టల్ ద్వారా పూర్తి పారదర్శకంగా ఆన్లైన్ బుకింగ్ ద్వారా ఇసుకను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వారిచే మన ఇసుక ఆన్లైన్ బుకింగ్ వెబ్ పోర్టల్ పై తహసిల్దార్లు, పంచాయతి కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులు, ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ఎం డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, భూగర్భగనుల శాఖ సంచాలకులు గంగాధర్ రావుతో, కలిసి కలెక్టర్ హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా జరగకుండా ఏప్రిల్ 1 నుండి ఆన్లైన్ బుకింగ్ ద్వారా మాత్రమే ఇసుకను అందించాలని, అందులో భాగంగా తహసిల్దార్లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులు మన ఇసుక వాహనం పోర్టర్లో పొందుపరిచిన విధులు, బాధ్యతల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇసుక రవాణాను ఆన్లైన్ ద్వారా పూర్తి పారదర్శకతతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక రవాణా పై లబ్ధిదారులకు మన ఇసుక వాహనం పోర్టల్ పై వివరించే బాధ్యత పంచాయతీ కార్యదర్శులదే అని తెలియ జేశారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలలో వేసవి త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చేతి పంపులు, బోర్ వెల్స్, పైప్ లైన్లను మరమ్మత్తులు చేపట్టి త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. గ్రామపంచాయతీలలో పారిశుధ్యం ప్రతిరోజు చేపట్టాలని వీధిలైట్లు పగటి పూట వెలుగుతున్నాయని వాటికి నియంత్రికలు అమర్చాలన్నారు. ఏప్రిల్ నెలలో నిర్వహిస్తున్న జనగణలో భాగంగా ఏన్యుమరేటర్లు ఇళ్ళ జాబితాను రూపొందిస్తున్నారని, వారికి పంచాయతీ కార్యదర్శులు సహకరించాల న్నారు. భూభారతి ధరఖాస్తులు పెండింగ్ లో లేకుండా తహసిల్దార్ లు దృష్టి సారించాల న్నారు. పిడిఎస్ బియ్యం మూడు నెలలవి ఒకేసారి పంపిణీ చేస్తున్నందున రద్దీ లేకుండా చూడాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమములో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, అధికారులు సమన్వయంతో పని చేసి ఇళ్ళ గణన ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమములో తహసిల్దార్లు, పంచాయతి కార్యదర్శులు, గ్రామ పాలనాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యచరణ

- పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్
- రైతు సంక్షేమం, అణగారిన వర్గాల అభివృద్ధి, విద్య, వైద్యం సంక్షేమంపై అధిక నిధులు కేటాయిస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం : శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్



**మహబూబాబాద్ బ్యూరో, ఏప్రిల్ 04(జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యచరణ నిర్వహిస్తోందని పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్ అన్నారు. శనివారం మహబూబాబాద్ పట్టణంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసి, సన్నబియ్యం లబ్ధిదారులతో కలిసి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ భోజనం చేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ లోని ఇందిరమ్మ ప్రభుత్వం అని, గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్ లో గడ్డి మందు ద్వారా క్షణిక ఆవేశంతో అనేకమంది యువత ప్రజలు చనిపోయారని అట్టి మందును బ్యాన్ చేసినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ రైతు సంక్షేమం, అణగారిన వర్గాల అభ్యున్నతి, గ్రామాలు పట్టణాల అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మహబూబాబాద్ నియోజక వర్గంలోని (92) మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ప్రజలకు మంజూరు అయిన చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని, సన్న బియ్యం పథకం ద్వారా ఏప్రిల్, మే, జూన్, మూడు నెలలకు సంబంధించి జిల్లాలోని (558) రేషన్ షాపుల ద్వారా, 2,77,973, మంది కార్డుదారులకు, 15, 734,361 మెట్రిక్ టన్నులు ఏప్రిల్ నెలలో ఒకటేసారి 8,22,548 మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, నియోజకవర్గం లోని 190 రేషన్ దుకాణాల ద్వారా, 1,02,867, కార్డుదారులకు, 3,07,846 లబ్ధిదారులకు, 23,531,1.1100 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పట్టణంలోని వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వేగవంతమైన వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గడ్డి మందు నివారణకు మహబూబాబాద్ శాసనసభ్యులు చర్యలు తీసుకోవడం ఆ మందును ప్రభుత్వం బ్యాన్ చేయడం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించి వారి అభ్యున్నతికి కృషి చేయడం కోసం జిల్లా యంత్రాంగం ఎప్పుడు ముందుంటుందని, సన్న బియ్యం లబ్ధిదారులతో కలిసి భోజనం చేయడం సంతోషంగా ఉందని ఆమె అన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, సంబంధిత సర్పంచులు, లబ్ధిదారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాల పట్ల కఠినంగా వ్యవహరించాలి

- తిర్యాని పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నితికా పంత్




**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04(జనంసాక్షి) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ శనివారం తిర్యాని పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, నమోదు చేసిన రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, స్టేషన్ హాజరు రిజిస్టర్, స్టేషన్ శుభ్రత తదితర విభాగాలను పరిశీలించారు. ఎస్‌హెచ్ఓ వెంకటేష్ కు , స్టేషన్ సిబ్బందికి, ఎస్పీ పలు సూచనలు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు సిబ్బందీ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో చట్టవ్యతిరేకచర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, మాదకద్రవ్యాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. మండల కేంద్రంలో, గ్రామాల్లో ప్రజలు వ్యాపారస్తులు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా కృషి చేయాలని అన్నారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదిదారుడితో, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, శాంతి భద్రతల విషయంలో రాత్రిపూట పర్యవేక్షణ, పెట్రోలింగ్‌ను కచ్చితంగా కొనసాగించాలని సూచించారు. ప్రజాభద్రతకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## బరాబర్ అధికారంలోకి వస్తాం

- ప్రజాస్వామ్యాన్ని కూని చేసింది మంత్రి వివేక్
- నిబద్ధతో ఉన్న కూటమి కౌన్సిలర్లు
- అంతిమ విజయం బిఆర్ఎస్, సిపిఐ కూటమిదే
- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్




**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 04(జనంసాక్షి):** వచ్చే అసెంబ్లీ ఎన్నికలో బరాబర్ తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ధీమా వ్యక్తం చేశారు. క్యాతనపల్లిలోని తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 14 మంది కౌన్సిలర్లు ఉన్న కూటమి చైర్మన్ కావాల్సి ఉండగా కేవలం 7 మంది ఉన్న కాంగ్రెస్ ఏ విధంగా పీఠం కైవసం చేసుకుంటుందని ఆయన ప్రశ్నించారు. అధికార దాహంతో మంత్రి వివేక్ ప్రజాస్వామ్యాన్ని కూని చేశారని మండిపడ్డారు. ఫిబ్రవరి 17వ తేదీన కౌన్సిల్ హాల్ లో మంత్రి వివేక్, ఎంపి గడ్డం వంశీకృష్ణ సమక్షంలోనే దుశ్శాసన చర్య జరిగిన నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం శోచనీయమన్నారు. ఎన్నిక సమయంలో కాంగ్రెస్ నాయకులే రాళ్ళ దాడికి పాల్పడితే తమపై కేసులు పెట్టడం నిచనియమైన చర్య అన్నారు. లాఠీ ఛార్జీలు, అరెస్టులు, ప్రలోభాలు, బెదిరింపులు, మరెన్నో కుట్రలు చేసిన తమ కూటమి కౌన్సిలర్లు నిబద్ధతతో ఉండటంతో చైర్మన్, వైస్ చైర్మన్ పీఠం కైవసం చేసుకున్నామని ఆనందం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధికి మంత్రి వివేక్ సహకరించాలని కోరారు. సింగరేణిలో తిరిగి డిపెండెంట్ ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**క్యాతనపల్లి గెలుపు అసెంబ్లీ ఎన్నికల గెలుపుకు మలుపు : ఎమ్మెల్యే గంగుల కమలాకర్..**

క్యాతనపల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ గెలుపు తిరిగి అసెంబ్లీలో గెలుపుకు ఒక మలుపు లాంటిదని అని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పరిగణించారు. అలాగే కౌన్సిలర్లలో ఉన్న నిబద్ధత, బాల్క సుమన్ లో ఉన్న పట్టుదల గెలుపుకు నాంది పలికిందన్నారు.

**అంతిమ విజయం బిఆర్ఎస్‌దే : ఎమ్మెల్యే కోవ లక్ష్మీ..**

మంత్రి వివేక్ క్యాతనపల్లిలో ఎన్ని కుట్రలు పన్నిన అంతిమ విజయం బిఆర్ఎస్ సిపిఐ కూటమిదే అయ్యిందని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ అన్నారు. ప్రజాతీర్పును ఎవరైనా గౌరవించాల్సిందేనని అన్నారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను సన్మానించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్, ఏఐటియుసి అధ్యక్షులు సీతారామయ్య, జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, మున్సిపల్ చైర్మన్ గోడిసెల సంధ్యారాణి - రాజరమేష్, వైస్ చైర్మన్ మిట్టపల్లి సరిత - శ్రీనివాస్, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఫోక్సో కేసులో యువకుడి అరెస్టు

**మహబూబాబాద్ బ్యూరో, ఏప్రిల్ 04 (జనం సాక్షి):** ప్రేమిస్తున్నానని మాయ మాటలు చెప్పి మైనర్ బాలికను లోబరుచుకుని, అత్యాచారం చేసిన నిందితున్ని మహబూబాబాద్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకుని పోక్సో కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా టౌన్ ఇన్స్పెక్టర్ మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన 19 సంవత్సరాల నిందితుడు చిలుకబత్తిని రంజిత్ డెకరేషన్ వర్క్ వృత్తిగా చేస్తూ బాలికను ప్రేమిస్తున్నానని మాయమాటలు చెప్పి శారీరకంగా లోబరుచుకున్నారన్నారు. గత సోమవారం మహబూబాబాద్ కు వచ్చిన బాలికను తన బైక్ పై ఎక్కించుకుని వెళ్ళిపోయినాడనీ, ఈ విషయమై బాలిక తండ్రి ఇచ్చిన పిర్యాదు మేరకు టౌన్ పోలీసులు కేసు విచారణ చేపట్టి నిందితున్ని అదుపులోకి తీసుకుని, అతనిపై కిడ్నాప్ మరియు పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినామని తెలిపారు.

## జిరాక్స్ మిషన్ తెచ్చుకొని... సమాచారం తీసుకో!

- సమాచార హక్కు చట్టం కింద వివరాలు కోరిన యువకుడు...
- విస్మయకరంగా సమాధానం రాసి పంపిన ఎంఈఓ...

**చెన్నారావుపేట, ఏప్రిల్ 4 (జనం సాక్షి):** మండల విద్యాశాఖ నుంచి సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం అడిగిన ఓ యువకుడికి చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారిని ఇచ్చిన సమాధానం పలువురిని విస్మయాన్ని కలిగించింది. హనుమకొండకు చెందిన పి.విజేందర్ అనే యువకుడు చెన్నారావుపేట మండల ఎంఆర్సి (మండల విద్యా వనరుల కేంద్రం) నిధుల వివరాలను కోరుతూ సమాచార హక్కు చట్టం కింద మార్చి 7వ తేదీన మండల విద్యాశాఖ అధికారిని పాపమ్మకు దరఖాస్తు చేశాడు. మండల విద్యా వనరుల కేంద్రం నిర్వహణ కోసం 2024-26 ఆర్థిక సంవత్సరాలకు ఎంఆర్సికి మంజూరైన నిధులు ఎన్ని..? వాటి ఖర్చుల వివరాలు, రసీదులు, తీర్మానాలు, ఎంఈఓ మూమెంట్ రిజిస్టర్, ఆడిట్ నివేదిక వివరాలు కావాలని దరఖాస్తులో కోరాడు. ఏప్రిల్ 4వ తేదీన తమ ఎమ్మార్సీ కార్యాలయానికి జిరాక్స్ మిషన్ తీసుకొస్తే 10:30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సిబ్బంది సమాచారం అందిస్తారని పేర్కొంటూ విజేందర్ కు మండల విద్యాశాఖ అధికారిని పాపమ్మ తిరిగి సమాధాన లేఖను పంపించారు. దీంతో విజేందర్ ఒక్కసారిగా అవాక్కయ్యాడు. కోరిన సమాచారాన్ని అందించాల్సిన మండల విద్యాశాఖ అధికారిని పాపమ్మ సమాచారం ఇవ్వకుండా విస్మయకరంగా సమాధానం పంపడం పట్ల మండల విద్యాశాఖ అధికారిని పాపమ్మ పై విద్యాశాఖ ఉన్నతాధికారులు, సమాచార హక్కు చట్టం కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాడు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- గ్రామాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండలంలోని కొత్తపల్లి మార్కెట్ యార్డులో, భూపాలపల్లి మండలం గొర్లవేడు గ్రామంలో మార్క్ ఫెడ్ సౌజన్యంతో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే మొక్కజొన్నలు విక్రయించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. మొక్కజొన్నకు క్వింటాలుకు కనీస మద్దతు ధర రూ 2400లు చెల్లించడం జరుగుతుందని, రైతులకు చెల్లింపులు కూడా తక్షణమే జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు నిరంతరం కొనసాగించాలని మార్కెట్ యార్డులో తార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ లీడర్లు, రైతులు పాల్గొన్నారు.

## మారుమూల ప్రాంతాలకు మెరుగైన నెట్వర్క్ సేవలను అందించాలి


- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్




**ములుగు, ఏప్రిల్04 (జనం సాక్షి):** ములుగు జిల్లాలో మారుమూల ప్రాంతాలకు మెరుగైన నెట్వర్క్ సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లాలో టెలికాం సేవలను మెరుగుపరచడం పై జిల్లా స్థాయి టెలికాం కమిటీ సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి విస్తరణ ఇతర పనుల తవ్వకాల సమయంలో సంబంధిత అధికారులు అండర్‌గ్రౌండ్ టెలికాం కేబుల్స్ దెబ్బతినకుండా ఉండేందుకు తప్పనిసరిగా కాల్ బిఫోర్ యు డిగ్ మొబైల్ యాప్‌ను వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు వెంటనే 'కాల్ బిఫోర్ యు డిగ్' మొబైల్ యాప్ లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. టి-ఫైబర్, బిఎస్ఎన్ఎల్ మరియు ఇతర ప్రైవేట్ టెలికాం సంస్థలు అటవీ ప్రాంతాల్లో కేబుల్స్ వేయడానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న అనుమతులను త్వరితగతిన పరిష్కరించాలని, టెలికాం టవర్ల ఏర్పాటులో ఎదురవుతున్న అనుమతుల సమస్యలను టవర్లకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంలో ఉన్న జాప్యాన్ని వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు కూడా మెరుగైన ఇంటర్నెట్ మరియు ఫోన్ నెట్‌వర్క్ అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డిఓ వెంకటేష్, డిఆర్డిఓ శ్రీనివాస్, వివిధ టెలికాం కంపెనీల ప్రోవైడర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, ఏప్రిల్ 4 (జనం సాక్షి):** రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పరకాల శాసనసభ్యులు ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు పరకాల పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరకాల ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే కనీస మద్దతు ధర క్వింటాల్ కి 2400 రూ లభిస్తుందని అన్నారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం గణపురం మండలం మైలారం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్మాణం మ్యాపు ద్వారా సమీక్షించిన కలెక్టర్ వచ్చే సంవత్సరం జూన్ నాటికి పనులు పూర్తి చేయాలని గడువు విధించారు. పనుల నాణ్యతను కాపాడుతూ నిర్దేశించిన సమయంలోగా నిర్మాణం పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. అదేవిధంగా, టిజిఈడబ్ల్యూఐడిసి అధికారులు పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేసి నిర్మాణం పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, టిజిఈ డబ్ల్యూఐడిసి ఈఈ అరుణ్ కుమార్, డీఈ రామకృష్ణ, ఏఈ జీవన్, కేఎంవి ప్రాజెక్టు సంస్థ ఇంజినీర్లు పాల్గొన్నారు.

# ఉత్కంఠకు తెర

- చైర్మన్ గా బిఆర్ఎస్ కౌన్సిలర్ డా. సంధ్యారాణి
- వైస్ చైర్మన్ గా సిపిఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత





**రామకృష్ణాపూర్, ఏప్రిల్04(జనంసాక్షి):** క్యాతనపల్లి మున్సిపాలిటీలో నెలకొన్న ఉత్కంఠకు శనివారం తెరపడింది. ఫిబ్రవరి 11వ తేదీన మున్సిపల్ ఎన్నికలు జరగగా, 13 వ తేదీన ఓట్ల లెక్కింపు జరిగింది. 22 స్థానాలకు గాను బిఆర్ఎస్ సిపిఐ కూటమి 14, కాంగ్రెస్ 7, ఇండిపెండెంట్ ఒక స్థానాల్లో గెలుపొందారు. ఫిబ్రవరి 16 వ తేదీన జరగాల్సిన చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక అనివార్య కారణాల వల్ల వాయిదా పడింది. మరుసటి రోజు 17 వ తేదీన ఎన్నికకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ కౌన్సిల హాల్ లో జరిగిన రసాబాసతో అధికారులు మరోసారి ఎన్నికను వాయిదా వేశారు. 14 మంది ఉన్న కూటమి కౌన్సిలర్లు హై కోర్టును ఆశ్రయించడంతో నాలుగు వారాల్లో ఎన్నిక జరపాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. నేడు ఎన్నిక నిర్వహించాలని ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు చేయడంతో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య అధ్వర్యంలో ఎన్నిక సజావుగా జరిగింది. 17వ వార్డు కౌన్సిలర్ గొడిసెల సంధ్యారాణి చైర్మన్ గా, 22వ వార్డు కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నివాసం వద్ద బిఆర్ఎస్ సిపిఐ పార్టీల శ్రేణులు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. అదనపు కలెక్టర్ చంద్రయ్య చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నవీన్ మిట్టల్‌ను కలిసిన కలెక్టర్



**వరంగల్ ప్రతినిధి, ఎప్రిల్ 4 (జనంసాక్షి):** రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక కార్యదర్శి నవీన్ మిట్టల్ ను హనుమకొండలోని టీజీఎన్‌పీడీసీఎల్ కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నవీన్ మిట్టల్‌కు మొక్కను అందజేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం జిల్లాలో విద్యుత్ సరఫరా అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, టీజీఆర్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- నగర మేయర్ మహంకాళి స్వామి



**గోదావరిఖని, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** ఇంటిని శుభ్రంగా ఉంచుకున్న మాదిరిగా పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ప్రజలను అభ్యర్థించారు. వార్డు సందర్శనలో భాగంగా శనివారం 11 వ డివిజన్ సంజయ్ నగర్ , జ్యోతి నగర్ ప్రాంతాల్లో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , స్థానిక కార్పొరేటర్ కారెశీగుల రమ్య , నాయకులు దాసరి విజయ్ తదితరులతో కలసి ఆయన పర్యటించారు . ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సహకరించి చెత్త బయట వేయకపోతే కాలువలన్నీ సాఫీగా ప్రవహించి పూడిక తొలగించడానికి డబ్బులు ఖర్చు చేయవలసిన అవసరం ఉండదని అన్నారు. కాలువల్లో పూడిక తొలగిస్తుంటే పాడై పోయిన కూలర్లు , పరుపులు వంటి భారీ వస్తువులు కూడా బయట పడడం విచారకరమని అన్నారు. కాలువ ప్రవాహానికి ఆటంకం కలిగించే ఈ తరహా వస్తువులు వేసిన వారికి జరిమానా విధించక తప్పదని అన్నారు. గతంలో మాదిరిగా లక్షలాది రూపాయలు ఖర్చు చేసే ఆర్థిక భారం పడకుండా మునిసిపల్ వాహనాలు , సిబ్బంది సేవలను ఉపయోగించుకుంటూ శుభ్రం చేయిస్తున్నామని అన్నారు. ఈ సంధర్భంగా రోడ్ల ప్రక్కన అడ్డంగా పెరిగిన కొమ్మలు , చెట్లు తొలగించారు. పిచ్చి చెట్లు , పొదలు తొలగించి శుభ్రం చేశారు. ఫైవ్ ఇంక్ లైన్ వంతెన వద్ద రైల్వే ట్రాక్ ప్రక్కన కాలువలో చైన్ జి సి బి సహాయంతో పూడిక మొత్తం తొలగించి నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకున్నారు. సంజయ్ నగర్ లో అర్థాంతరంగా నిలిచిపోయిన భవనాన్ని పూర్తి చేసి స్వశక్తి మహిళలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. సంజయ్ నగర్‌లోని ప్రభుత్వ పాటశాల కూడా సందర్శించారు. తమ ఇళ్లపైన ప్రమాదకరంగా తీగలు వేలాడుతున్నాయని పలువురు దృష్టికి తీసుకురాగా చర్య తీసుకోవాలని ట్రాన్స్ కొ అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ సేవలు సరిగా అందుతున్నాయా అని ఆరా తీశారు. రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా కాలువ కూడా నిర్మిస్తామని అన్నారు. ప్రతి చివరి ఇంటి వరకు మంచి నీళ్లందిస్తామని అన్నారు. కాగా 11 వ డివిజన్ ప్రజలు ఆయనకి సాదరంగా స్వాగతం పలకడంతో పాటు అభిమానంగా ఆయన అభిరుచి మేరకు నోటు పుస్తకాలు అందజేశారు. వృద్దురాలు దాసరి కొమురమ్మ కూడా తన వంతుగా నోట్ పుస్తకం ఇవ్వడంతో మేయర్ ఆమె అభిమానానికి మురిసిపోయారు. కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంధర్భంగా కార్పొరేటర్లు వడ్లూరి రవి, దాసరి సాంబమూర్తి , చిదురాల నాగరాజు , డేవిడ్ రాజు నాయకులు గడ్డం శ్రీనివాస్, చుక్కల శ్రీనివాస్ , నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , డి . ఇ .ఇ . అఫ్తాబ్ , ఎ . ఇ అన్వేష్ , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , శానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ జవాన్ అడెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆర్డీఓ ఆకస్మిక తనిఖీ



దేవరకొండ, ఏప్రిల్ 4 (జనం సాక్షి) : దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శనివారం స్థానిక ఆర్డీఓ ఎస్ రమణ రెడ్డి ఆకస్మిక తనిఖీ చెప్పాటారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్యుల పనితీరు, అందుతున్న వైద్య సేవలు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా బయోమెట్రిక్ ద్వారా అటెండెన్స్, అంబులెన్స్ సేవలపై ఆరా తీశారు. స్కానింగ్, టెస్టులు ఇతర ల్యాబ్ పరికరాలు, యంత్రాల పనితీరును తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని వార్డులను తిరిగి రోగులు, ఇన్ పేషంట్లతో మాట్లాడి వారి కేస్ షీట్లు, రిపోర్టులను పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలతో పాటు వైద్యులు, సిబ్బంది సమయపాలన, డైట్ ఇతర సేవలను అడిగి వాకబు చేశారు.ఆర్డిఓ తో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. రవి ప్రకాష్, వైద్యులు , కృష్ణ, కేతావత్ మోతిలాల్, విజయ్ కుమార్, శంకర్ నాయక్,మంగ్త నాయక్ ఇతర సిబ్బంది ఉన్నారు.

## వరి కొనుగోలు కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4 (జనం సాక్షి) :** వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు జిల్లా పరిపాలన కీలక చర్యలు చేపడుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం సివిల్ సప్లయ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ 08468-220051 అనే కంట్రోల్ రూమ్ నంబర్‌ను ప్రజలకు అందుబాటులో ఉంచుతూ, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రైతులు తమకు ఎదురయ్యే సమస్యలు, సందేహాలు, కొనుగోలు సంబంధిత వివరాల కోసం ఈ నంబర్‌ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. వరి కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత, వేగం, సమర్థతను పెంచేందుకు ఈ కంట్రోల్ రూమ్ ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.సివిల్ సప్లయ్ అధికారి వెంకటేశ్వర్లు, డిఎం శ్రీకాంత్, డిసిఓ రామ్మోహన్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మైన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి




**గోదావరిఖని, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మేదరి సారయ్య అధ్యక్షతన. జిడికె-1 ఇంక్లైన్ లో గేట్ మీటింగ్ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ. మైన్ లో కార్మికులు అనేక సమస్యలు ఎదుకొంటున్నారని వాటిపై కార్మికులలో సర్వేనిర్వహించి సంతకాల సేకరణ చేసి అధికారులకు వినతిపత్రం అందించామని, ఆసమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేని పక్షంలో మైన్ లో పోరాటం చేస్తామని యాజమాన్యాన్ని హెచ్చరించారు. సింగరేణి డబ్బులను గత ప్రభుత్వం 30వేల కోట్ల రూపాయలు, ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం 20 వేల కోట్ల రూపాయలు వాడుకున్నాయని ఇప్పుడు సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటే డబ్బులు లేవని కార్మికుల వేతనాలు చెల్లింపే కష్టంగా ఉందని సింగరేణిలో నాసిరకం మెటీరియల్ తో పనులు చూపిస్తున్నారని వాటివలన కార్మికులకు ప్రమాదాలు జరుగుతాయని అన్నారు మైన్ ప్రాంతాలలో డస్ట్ తో వాతావరణం పొల్యూషన్ కావడం వలన కార్మికులు అనేక అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ కు వెళితే అక్కడ నాసిరకం మందుల వల్లా అనారోగ్యాలు బాగుపడడం లేదాన్నారు, కార్మికుల నివాసప్రాంతాలలో అనేక సమస్యలు పేరుకు పోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు, అందువలన సింగరేణి సంస్థ కు రావలసిన 50 వేల కోట్ల రూపాయల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం, వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 1 నుండి 4 లేబర్ కోడ్స్ ను అమలు చేయాలని కేంద్రప్రభుత్వం జారీచేసింది. వాటిని వ్యతిరేకిస్తూ దేశవ్యాపితంగా అనేక ఉద్యమాలు సమ్మెలు, పోరాటాలు జగిగాయని భవిషత్ లో అన్ని కార్మిక సంఘాల ఐక్యతతో ఎనర్జి సెక్టార్లను కలుపుకొని నిరవధిక సమ్మె చేస్తామని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏ ఐ టీ యూ సీ, ఐ ఎన్ టి యు సి గెలిచి కార్మికులకు ఏమి ఎలగబెట్టారని ప్రశ్నించారు ఒక్క సమస్యను పరిష్కరించ లేదని వారి పైరవీలు తప్ప కార్మికుల ప్రయోజనాలు వారికి గుర్తు లేవని అన్నారు మళ్ళీ ధర్నాలు, పోరాటాల పేరుతో కార్మికులను మళ్ళీ మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి కార్మిక సంఘాలు ప్రశ్నించాలని మరోసారి మోసపోవద్దని. నిరంతరం కార్మికుల హక్కుల కోసం పోరాడే సిఐటియును ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మెదరి సారయ్య, తోట నరహరిరావు, అర్జివన్ బ్రాంచ్ గౌర అధ్యక్షులు అరెపెల్లి రాజమౌళి, అర్జివన్ బ్రాంచ్ అధ్యక్షులు వంగల శివరాం రెడ్డి, అనబోయి శంకర్, పెద్దపల్లి శేషికిరణ్, ఈ సాగర్, ఐ రమేష్ విప్రవ్, వి సాగర్, పక్రుద్దీన్, రామకృష్ణ, యాదగిరి, కొమ్మ రమేష్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ పేరుతో బహుళ విద్యాసంస్థలు



**మక్తల్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** ఆంధ్ర - కర్ణాటక దళిత వర్గ సంఘం, ముంబై ఆధ్వర్యంలో మక్తల్ పట్టణ సమీపంలో బహుళ విద్యాసంస్థల నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్లు సంఘం ప్రతినిధులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఏకేడీవీఎస్, బాబాసాహెబ్ అంబేద్కర్ విద్యాసంస్థల సెక్రటరీ, చైర్మన్ నందేపల్లి నిరంజన్, కోశాధికారి సురేష్ మొగుల, కార్యవర్గ సభ్యులు మక్తల్ పరిసర ప్రాంతంలో సంస్థకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థలంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరుతో బహుళ విద్యాసంస్థలను నిర్మించేందుకు మక్తల్ ఏకేడీవీఎస్ శాఖ సభ్యులతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఈ చర్చలు సానుకూలంగా సాగాయని, త్వరలోనే విద్యాసంస్థల నిర్మాణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యా అభివృద్ధి ద్వారానే సమాజంలో సమానత్వం సాధ్యమని, ఈ సంస్థల ద్వారా పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడమే లక్ష్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏకేడీవీఎస్ మక్తల్ శాఖ అధ్యక్షులు జుట్ల చిన్న హనుమంతు, సభ్యులు డి.హెచ్.జి. అమ్మన్న టీచర్, డి. తిరుపతి టీచర్, ఎల్. రాములు (రిటైర్డ్ సర్కిల్ ఇన్స్పెక్టర్), కొలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, గొల్లపల్లి నారాయణ, జుట్ల మారుతి తదితరులు, అలాగే పలువురు విద్యావంతులు, యువకులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో బైక్ దొంగ అరెస్ట్

- 4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



**చౌటుప్పల్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** చౌటుప్పల్ పరిసర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఒక నిందితుడిని పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి సుమారు నాలుగు లక్షల విలువైన నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు చౌటుప్పల్ ఇన్‌స్పెక్టర్ జి. మన్మథ కుమార్ తెలిపారు. గుండ్రంపల్లి గ్రామానికి చెందిన ఆర్టీసీ కాంట్రాక్టర్ గరిసే రామస్వామి ఈ నెల 1వ తేదీన తన డెస్టినీ స్కూటీ పై పని నిమిత్తం చౌటుప్పల్ వచ్చారు. స్థానిక ఎల్లప్ప హోటల్ సెల్లార్‌లో వాహనాన్ని పార్క్ చేసి వెళ్లగా, అరగంట వ్యవధిలోనే గుర్తుతెలియని వ్యక్తులు దానిని దొంగిలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇన్‌స్పెక్టర్ మన్మథ కుమార్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం 08:00 గంటలకు ఎస్.ఐ కనకటి యాదగిరి, సిబ్బంది మల్లాం సందీప్, భారద్వాజ్, సైదులు కలిసి వలిగొండ ఎక్స్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో స్కూటీపై వస్తున్న ఒక యువకుడు పోలీసులను చూసి భయపడి వెనక్కి మళ్ళి పారిపోవడానికి ప్రయత్నించాడు. అనుమానం వచ్చిన పోలీసులు అతడిని వెంబడించి పట్టుకున్నారు. నిందితుడిని నార్కట్‌పల్లి ఎస్సీ కాలనీకి చెందిన పందుల విష్ణువర్ధన్ అలియాస్ చింటూ (21) గా గుర్తించారు. విచారణలో అతను ఎల్లప్ప హోటల్ వద్ద స్కూటీని దొంగిలించినట్లు ఒప్పుకోవడమే కాకుండా, గతంలో చౌటుప్పల్, హయత్ నగర్, నల్గొండ ప్రాంతాల్లో మరో మూడు బైకులను దొంగిలించినట్లు అంగీకరించాడు. అతని వద్ద నుండి డెస్టినీ స్కూటీ , యూనికార్న్ బైక్, గ్లామర్ బైక్, స్ప్లెండర్ ప్లస్ బైక్ లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి, శనివారం జుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు తెలిపారు.

## తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలి



**ఇల్లందకుంట, ఏప్రిల్ 4 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావాలని ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించి కోరుకున్నారు. అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి పెద్ద రథోత్సవంలో భాగంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరము కూడా మాజీ మంత్రి ఈటల రాజేందర్ ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈటల రాజేందర్ కు ఆలయ కమిటీ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లందకుంట క్షేత్రంలో శ్రీరాముడు నడిగాడిన ప్రాంతంగా పేరు ప్రసిద్ధి చెందడమే కాకుండా ఈ దేవాలయానికి వందల సంవత్సరాల చరిత్ర ఉందని పేర్కొన్నారు. అనాదికాలం నుండి నేటి వరకు రథోత్సవం కార్యక్రమాన్ని గొప్పగా జరుపుకుంటారని ప్రజల సహకారంతో ఈ ఆలయం దినదిన అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. ఉత్తర తెలంగాణలో రెండవ అతిపెద్ద దేవాలయంగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి గతంలో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అభివృద్ధి చేయడం జరిగిందని ప్రజల సౌకర్యార్థము కల్యాణం చూడడానికి రెండు పెద్ద షెడ్లను నిర్మించామని అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు బిజెపి నాయకులు కంకణాల సురేందర్ రెడ్డి సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మాడ గౌతంరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ జేడి మల్లేష్ కొమ్ము అశోక్ లతోపాటు పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో 'రన్ ఫర్ జీసస్'..



**గోదావరిఖని, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** సమాజంలో శాంతి, ప్రేమ, ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా రామగుండం నియోజకవర్గంలో శనివారం 'రన్ ఫర్ జీసస్' కార్యక్రమం వైభవంగా జరిగింది. ఇంటర్ డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో వందలాది మంది క్రైస్తవులు, దైవజనులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శనివారం తెల్లవారుజామున 5 ఇన్‌క్లైన్ చౌరస్తా వద్దకు చేరుకున్న క్రైస్తవ సమూహంతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి ముఖ్య అతిథిగా హాజరై, ప్రార్థనల అనంతరం శాంతికి ప్రతీకగా పావురాలను గాలిలోకి ఎగురవేసి ర్యాలీకి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఐపీఎఫ్ జిల్లా అధ్యక్షులు పాస్టర్ ఎం. మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డిలైట్ నతనియేల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ దాస్, జాయింట్ సెక్రటరీ ప్రజార్షి, ట్రెజరర్ థామస్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు రవి వర్మ, ప్రసన్న, ప్రభాకర్, ఎఫ్రాయిమ్, శాంతి రాజు పాల్గొన్నారు. వీరితో పాటు సీనియర్ దైవజనులు మేరక్క, ఐజయ్య, నిరీక్షణ్, రాయప్ప రెడ్డి, నాయకులు జిమ్మీ బాబు, దయానంద్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపోటములను క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలి

- ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి
- సూర్యాపేటలో రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు ప్రారంభం



సూర్యాపేట, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : సూర్యాపేట జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రగ్బీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి సహకారంతో సూర్యాపేటలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం హర్షనీయమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని కుడకుడ రోడ్డులో గల క్రికెట్ మైదానంలో రగ్బీ పోటీలను మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాదితో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు.రగ్బీ పోటీలు అమెరికా, యూరప్ దేశాల్లో ప్రత్యేకంగా ఆడే ఆటలని, అటువంటి ఆటల పోటీ సూర్యాపేటలో నిర్వహించడం చాలా సంతోషమని అన్నారు.వేసవికాలం కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే సీఎం కప్ పోటీలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించారని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. గెలుపోటములను క్రీడా స్ఫూర్తిగా తీసుకుని ఆడాలని అన్నారు.ఈ పోటీలలో 13 జిల్లాల నుంచి 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, కొణతం రాజేష్, గుణగంటి హేమ సతీష్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అంజలి, నాయకులు అక్కినపల్లి జానయ్య, రాచకొండ శ్రీనివాస్,ఆలేటి మాణిక్యం, దివ్య, నిర్వాహకులు తరుణ్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి, ఆదిత్య, జగన్, ఆంథోని, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బస్ స్టాండ్ మర్డర్ కేసులో నిందితుడికి బేడీలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4 (జనం సాక్షి) :** కామారెడ్డి పట్టణంలోని న్యూ బస్ స్టాండ్‌లో గత ఫిబ్రవరిలో సంచలనం సృష్టించిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. కేవలం మొబైల్ ఫోన్, నగదు కోసం తోటి కూలీని అత్యంత కిరాతకంగా హతమార్చిన నిందితుడిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు కామారెడ్డి ఏఎస్పి బి. చైతన్య రెడ్డిబి శనివారం వివరాలను వెల్లడించారు.గత ఫిబ్రవరి 12వ తేదీ రాత్రి సుమారు 8:55 గంటల సమయంలో, కామారెడ్డి బస్ స్టాండ్ ఎంక్వయిరీ కౌంటర్ వద్ద ఇద్దరు వ్యక్తుల మధ్య మొబైల్ ఫోన్ విషయమై ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో నిందితుడు బాధితుడైన శ్రీనివాస్ కూలీ పై ముఖం మరియు ఛాతిపై విచక్షణారహితంగా దాడి చేసి, కిందపడేసి చంపాడు. అనంతరం బాధితుడి వద్ద ఉన్న మొబైల్ ఫోన్ మరియు రూ. 300 నగదును దోచుకుని అక్కడి నుండి పరారయ్యాడు. ఇట్టి విషయం పై బస్ స్టాండ్ కంట్రోలర్ శ్రీ షెర్ల సత్య గౌడ్ ఫిర్యాదు మేరకు కామారెడ్డి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించడం జరిగినది. ఘటన వివరాల్లోకి వెళ్తే గత ఫిబ్రవరి 12వ తేదీ రాత్రి సుమారు 8:55 గంటల సమయంలో, బస్టాండ్ ఎంక్వయిరీ కౌంటర్ వద్ద నిందితుడు ఆకాష్ నాగురావ్ కోవె, మరో కూలీ అయిన శ్రీనివాస్‌తో మొబైల్ ఫోన్ విషయమై గొడవకు దిగాడు. ఈ క్రమంలో నిందితుడు శ్రీనివాస్‌పై ముఖం మరియు ఛాతిపై తీవ్రంగా దాడి చేయడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం బాధితుడి వద్ద ఉన్న ఒప్పోమొబైల్ ఫోన్ మరియు రూ. 300 నగదును దోచుకుని నిందితుడు పరారయ్యాడు. బస్టాండ్ కంట్రోలర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, దర్యాప్తులో భాగంగా నిందితుడు మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల్లో తలదాచుకున్నట్లు గుర్తించారు. ఈరోజు కామారెడ్డి రైల్వే స్టేషన్ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు నిందితుడిని పట్టుకుని విచారించగా, అతను తన నేరాన్ని అంగీకరించాడు. నిందితుడి వద్ద నుండి చోరీకి గురైన మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, అతడిని రిమాండ్‌కు తరలించారు. నిందితుని వివరాలు ఆకాష్ నాగురావ్ కోవె తండ్రి నాగురావ్ కోవె, 28 పంగిడి గ్రామం, అర్ని తలోక్ యవత్మాల్ జిల్లా మహారాష్ట్ర. నిందితుడి వద్ద నుండి మరణించిన వ్యక్తికి సంబదించిన ఒక ఒప్పో కంపెనీ సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొనైనదిఈ కేసును అత్యంత వేగంగా ఛేదించిన కామారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ బి. నరహరి, ఏఎస్ఐ రంగా రావు, కానిస్టేబుళు కమలాకర్, రాజు, సంపత్ లను జిల్లా ఎస్పీ మరియు ఏఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే, నిందితుడి ఆచూకీకి సంబంధించిన సమాచారం అందించిన షేక్ సద్దాంను ఎస్పీ అభినందించి ప్రశంసించారు.

# సైనికులను పంపండి

- యుద్ధంలో 3.25 లక్షల మంది ప్రాణాలు కోల్పోయిన రష్యా సైనికులు
- సైన్యాన్ని బలోపేతం చేసేందుకు రహస్య నియామకాలు
- సైనిక అభ్యర్థులుగా ఉద్యోగులను పంపాలని ప్రయివేట్ కంపెనీలు రష్యా హుకుం
- ఆదేశాలు పాటించని కంపెనీలకు జరిమానాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** ఉక్రెయిన్‌తో నాలుగేళ్లుగా కొనసాగుతున్న యుద్ధంలో దాదాపు 3.25 లక్షల మంది రష్యా సైనికులు ప్రాణాలు కోల్పోయారని అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఈ భారీ నష్టాల నేపథ్యంలో రష్యా తన సైన్యాన్ని బలోపేతం చేసేందుకు కాంట్రాక్టు పద్ధతిలో భారీగా సైనికులను సమీకరిస్తోంది. రహస్య నియామకాలు జరుగుతున్నాయని, సైనిక శిక్షణ తీసుకున్నవారే కాకుండా వివిధ వర్గాల పౌరులు కూడా రష్యన్ ఆర్మీలో చేరాలని అధికారులు ప్రజలను కోరుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. రహస్య నోటీసుల ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీలలోని ఉద్యోగులను సైనిక అభ్యర్థులుగా నామినేట్ చేయాల్సిందిగా రష్యాలోని ర్యాజాన్ నగర గవర్నర్ ఆదేశాలు జారీ చేశారు. బిజినెస్ ఇన్సైడర్ ప్రకారం, ర్యాజాన్ గవర్నర్ సంతకం చేసిన నోటీసు ప్రకారం కంపెనీలు సెప్టెంబర్ 20లోగా ఉద్యోగుల జాబితాను సమర్పించాలి. కంపెనీ పరిమాణం ఆధారంగా కోటా నిర్ణయించారు. 150-300 మంది ఉద్యోగులు ఉన్న సంస్థలు కనీసం రెండు పేర్లు, 300-500 మంది ఉన్నవి మూడు పేర్లు, 500 లేదా అంతకంటే ఎక్కువమంది ఉన్న సంస్థలు ఐదుగురి పేర్లు సమర్పించాలి. ఈ ఆదేశాలు పాటించని కంపెనీలకు పెద్ద మొత్తంలో జరిమానా విధించే అవకాశం ఉందని తెలుస్తోంది. సైనిక సమీకరణ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసి, ఎంపికైన వారికి శిక్షణ ఇచ్చి పోరాటానికి సిద్ధం చేయడానికి రష్యా మిలిటరీ, నేవీ కమాండర్లు చర్యలు తీసుకుంటున్నారు.
ఉక్రెయిన్ యుద్ధం నాలుగేళ్లు పూర్తి కావడంతో రష్యా సైనిక నష్టాలు భారీగా పెరిగాయి. ఈ నేపథ్యంలో రష్యా తన సైనిక బలాన్ని పెంచేందుకు రహస్యంగా కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. ఈ పరిణామాలు యుద్ధం ఇంకా దీర్ఘకాలం కొనసాగే అవకాశాన్ని సూచిస్తున్నాయి.

# ఇరాన్ బుషెహర్ అణు విద్యుత్ కేంద్రంపై క్షిపణి దాడి

- రేడియేషన్ లీకేజీ లేదు.. భవనం దెబ్బతిన్నట్లు వెల్లడి
- అణు కేంద్రాలపై దాడులు ఆపాలని ఐఏఈఏ డైరెక్టర్ జనరల్ పిలుపు
- ఉద్రిక్తతల మధ్య అణు భద్రతకు కట్టుబడి ఉండాలి



**న్యూఢిల్లీ/వియన్నా, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** ఇరాన్‌లోని బుషెహర్ అణు విద్యుత్ కేంద్రంపై క్షిపణి దాడి జరిగిందని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ తెలిపింది. ఇటీవలి కాలంలో ఇది నాలుగో ఘటన అని ఐఏఈఏ పేర్కొంది. ఈ దాడిలో క్షిపణి శకలం తగిలి సిబ్బందిలో ఒకరు ప్రాణాలు కోల్పోయారని, ఆ ప్రాంతం లోని భవనం కూడా దెబ్బతిన్నట్లు ఐఏఈఏ వివరించింది. అయితే, ఈ ఘటన న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌లో రేడియేషన్ లీకేజీకి దారి తీయలేదని సంస్థ స్పష్టం చేసింది. ఇరాన్‌లో ప్రస్తుతం పనిచేస్తున్న ఏకైక అణు విద్యుత్ కేంద్రం ఇదే. తాజా పరిణామాలపై ఐఏఈఏ డైరెక్టర్ జనరల్ రాఫెల్ మరియానో గ్రాస్సీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆ భవనాల్లో కీలకమైన పరికరాలు ఉండే అవకాశం ఉందన్నారు. అణు కేంద్రాల సమీప ప్రాంతాలపై ఎన్నడూ దాడి చేయకూడదని, అణు ప్రమాదం ముప్పును నివారించేందుకు అత్యంత సంయమనం పాటించాలని పిలుపునిచ్చారు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ అణు భద్రత, రక్షణకు కట్టుబడి ఉండటం అత్యంత ప్రాధాన్య అంశమని ఆయన ఉద్ఘాటించారు. బుషెహర్ అణు కేంద్రంపై ఇటీవలి కాలంలో ఇది నాలుగో దాడి కావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఘటన ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలను మరింత పెంచే అవకాశం ఉందని అంతర్జాతీయ వర్గాలు భావిస్తున్నాయి. ఐఏఈఏ ఈ ఘటనపై పూర్తి విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది.

# ఎల్‌పీజీ సరఫరా స్థిరంగా ఉంది.. కొరత లేదు

- రోజూ 28 లక్షల సిలిండర్లు సరఫరా : : ఐఓసీ
- అక్రమాలపై కొరడా.. 141 డిస్ట్రిబ్యూటర్లపై చర్యలు, 5 మంది సస్పెండ్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీ య ఇంధన మార్కెట్లలో అవరోధాలు ఏర్పడుతున్నా, దేశంలో లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పీజీ) సరఫరా స్థిరంగా, అవసరాలకు సరిపడా ఉందని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) స్పష్టం చేసింది. శుక్రవారం ఒక ప్రకటనలో ఐఓసీ, దేశీయంగా గ్యాస్ సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపింది. పశ్చిమాసియా ఉద్రిక్తతలు ప్రారంభం కావడానికి ముందు స్థాయిలోనే, ఇప్పుడు కూడా రోజూ సుమారు 28 లక్షల ఎల్‌పీజీ సిలిండర్లను ఇళ్లకు సరఫరా చేస్తున్నామని వెల్లడించింది. దాదాపు 87% రీఫిల్ బుకింగ్లు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా జరుగుతున్నాయని, పంపిణీలో పారదర్శకత కోసం ఓటీపీ ఆధారిత ధ్రువీకరణ విధానాన్ని (డీఏసీ ఓటీపీ) అనుసరిస్తున్నట్లు వివరించింది.

**అక్రమాలపై కొరడా**

కొందరు ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు అక్రమాలకు పాల్పడుతున్నట్లు సోషల్ మీడియా, వినియోగదారుల ఫిర్యాదుల ద్వారా తమ దృష్టికి వచ్చిందని ఐఓసీ తెలిపింది. బ్లాక్ మార్కెట్, నిల్వలను అరికట్టడానికి ప్రత్యేక బృందాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. అక్రమాలకు పాల్పడుతున్న 141 మంది డిస్ట్రిబ్యూటర్లపై చర్యలు తీసుకున్నామని, ఇందులో అయిదుగురిని సస్పెండ్ చేసినట్లు ఐఓసీ ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర చమురు సంస్థల సమన్వయంతో దేశవ్యాప్తంగా 68,000 దాడులు నిర్వహించి, 855 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని, 48,000కి పైగా సిలిండర్లను సీజ్ చేసినట్లు పేర్కొంది. దేశంలో ఎల్‌పీజీ కొరత లేదని, కాబట్టి వినియోగదారులు ఆందోళనతో ముందస్తు బుకింగ్లు చేయవద్దని, సిలిండర్లను అనవసరంగా నిల్వ ఉంచుకోవద్దని ఐఓసీ కోరింది. గ్యాస్ ఏజెన్సీల వద్దకు చేరొద్దని, కేవలం అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని సూచించింది. సరఫరాలో పారదర్శకతను కొనసాగిస్తూ, అక్రమాలకు వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకోవడానికి తాము పూర్తిగా కట్టుబడి ఉన్నామని ఐఓసీ పునరుద్ఘాటించింది.

# మందగమనంలో స్టాక్ మార్కెట్

**ఇరాన్ యుద్ధ ఉద్రిక్తత మధ్య మార్కెట్లు మిశ్రమ ట్రెండ్‌తో వారం ముగింపు**

- రికార్డు స్థాయిలో ట్రంప్ హెచ్చరికలతో ఆయిల్ ధరలు
- S&P 500, నాస్‌డాక్ చిన్న లాభాలు.. డౌ లోటు
- యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో అనిశ్చితి కొనసాగుతోంది




**న్యూయార్క్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** ఇరాన్ యుద్ధ ఉద్రిక్తత నేపథ్యంలో అమెరికా స్టాక్ మార్కెట్లు మిశ్రమ ట్రెండ్‌తో ఈ వారం ముగింపు చేశాయి. గుడ్ ఫ్రైడే సెలవు కారణంగా ఈ వారం ట్రేడింగ్ ఒక రోజు తగ్గినప్పటికీ, మార్కెట్లు హై వోలాటిలిటీని చూపాయి. ప్రెసిడెంట్ ట్రంప్ ఇరాన్‌పై దాడులు కొనసాగిస్తామని స్పష్టం చేయడంతో ఆయిల్ ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ఒక్కటికి 111 నుండి 119 డాలర్ల మధ్య ట్రేడ్ అవుతోంది. అమెరికా క్రూడ్ ధర 111.54 డాలర్ల వద్ద స్థిరపడింది. హార్ముజ్ జలసంధి ద్వారా ఆయిల్ రవాణా ఆగిపోతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.
ఈ నేపథ్యంలో ప్రధాన సూచీలు మిశ్రమ ఫలితాలు సాధించాయి. S&P 500 గురువారం 6,582 వద్ద మూసుకుపోయి 0.1 శాతం లాభపడింది. డౌ జోన్స్ 46,504 వద్ద ముగిసి 0.1 శాతం నష్టపోయింది. నాస్‌డాక్ 21,879 వద్ద మూసుకుపోయి 0.2 శాతం లాభపడింది. ట్రంప్ ఇరాన్‌పై ఎలాంటి ఎండ్ డేట్ లేకుండా దాడులు కొనసాగిస్తామని ప్రకటించడంతో మార్కెట్లలో అనిశ్చితి నెలకొంది. యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో, హార్ముజ్ జలసంధి ఎలా ఉంటుందో అన్న అనిశ్చితి కారణంగా ఇన్వెస్టర్లు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. ఈ వారం మార్కెట్లు హై వోలాటిలిటీని చూపాయి. ఇరాన్ యుద్ధం మరింత తీవ్రమైతే ఆయిల్ ధరలు మరింత పెరిగి ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై భారం పడే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. యుద్ధం త్వరగా ముగిసి శాంతి స్థాపన అయితే మార్కెట్లు స్థిరపడే అవకాశం ఉంది. ప్రస్తుతం మార్కెట్లు ఇరాన్ నుండి వచ్చే ఏదైనా డీ-ఎస్కలేషన్ సంకేతాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 380 | ₹ 45.60 |
| వరంగల్ | ₹ 382 | ₹45.84 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్
₹1,48,970 (24 క్యారెట్లు) | ₹1,36,550 (22 క్యారెట్లు)
చెన్నై
₹1,40,500 (22 క్యారెట్లు) | ₹1,53,270 (24 క్యారెట్లు)

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹2,65,000

## రాజస్థాన్‌లో భారీ వడగళ్ల వాన

జైపూర్ : రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో గత రెండు రోజులుగా భారీగా వడగళ్ల వాన, మంచు కురుస్తోంది. మరికొన్ని ప్రాంతాల్లో ఈదురు గాలులు, తేలికపాటి వర్షాలు పడుతున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. మధ్యధరా సముద్రం మీదుగా వచ్చే గాలుల ప్రభావం వల్ల ఈ అనూహ్య వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయని వెల్లడించింది. మరికొద్ది రోజులపాటు మంచు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. ఈ మార్పుల వల్ల అక్కడి పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. రాజస్థాన్‌లోని అర్జున్సర్ ప్రాంతంలో మంచు పరుచుకున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. చల్లని వాతావరణం, మంచు కప్పుకున్న పొలాలు, రోడ్లు ప్రజలను ఆకర్షిస్తున్నాయి. వాతావరణ శాఖ ప్రకారం, మధ్యధరా సముద్రం నుండి వచ్చే చల్లటి గాలులు రాజస్థాన్‌లో ఈ అసాధారణ వాతావరణానికి కారణమని తెలిపింది.

## ప్రజల దృష్టి మరల్చేందుకు దాడులు

**మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**హైదరాబాద్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విధ్వంసమే పరామవధిగా కొనసాగుతున్న కాంగ్రెస్ నాయకుల దాడి ఈసారి బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి చేశారు. గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలోకి చొరబడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు.కేసీఆర్ క్యాంపు కార్యాలయం ప్రభుత్వ ఆస్తి, దానిని ధ్వంసం చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడమేనని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం మీద ఇలాంటి చర్యలకు పాల్పడితే ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి, కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పోలీసులు అలసత్వం వహించడం గర్హనీయమని పేర్కొన్నారు.

# సూచీ ఆరు నెలల గరిష్ఠ స్థాయికి ఆహార ధరలు

- వంట నూనెలు 5.1%, చక్కెర 7.2%, గోధుమలు 4.3% పెరిగాయి
- యుద్ధం కొనసాగితే ద్రవ్యోల్బణం మరింత తీవ్రం : ఎఫ్ఏఓ



**రోమ్/హైదరాబాద్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధ ఉద్రిక్తతలు అంతర్జాతీయ ఆహార మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. చమురు ధరల పెరుగుదల, ఇంధన కొరత, రవాణా వ్యవస్థలో అంతరాయాలు కారణంగా ప్రపంచ ఆహార ధరల సూచీ ఆరు నెలల గరిష్ఠ స్థాయికి చేరింది. ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ) ఈ పరిణామాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. యుద్ధం ఇలాగే కొనసాగితే ఆహార ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసింది. ఎఫ్ఏఓ విడుదల చేసిన నివేదిక ప్రకారం, అంతర్జాతీయ ఆహార ధరల సూచీ ఫిబ్రవరి నెలతో పోలిస్తే మార్చిలో 2.4 శాతం పెరిగి 128.5 పాయింట్ల గరిష్ఠ స్థాయికి చేరింది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 1 శాతం అధికం. నెలవారీ ప్రాతిపదికన వంట నూనెల ధరలు 5.1 శాతం, చక్కెర ధరలు 7.2 శాతం, గోధుమల ధరలు 4.3 శాతం పెరిగాయి. ఎరువులు, మొక్కజొన్న ధరలు కూడా భారంగా మారాయి. ఇథనాల్ ఉత్పత్తికి డిమాండ్ పెరగడం కూడా ధరల పెరుగుదలకు దోహదపడింది. అయితే యుద్ధం ప్రభావం ఉన్నప్పటికీ బియ్యం ధరలు మాత్రం తగ్గుముఖం పట్టడం విశేషం.
పశ్చిమాసియా సంక్షోభం వల్ల చమురు ధరలు పెరగడం, రవాణా వ్యవస్థలో అంతరాయం ఏర్పడటమే ఆహార ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. యుద్ధం ఉత్పత్తి వ్యవస్థపై ప్రభావం చూపుతోందని, సరఫరా గొలుసు దెబ్బతినే అవకాశం ఉందని అన్నారు. దీంతో అంతర్జాతీయ మార్కెట్లు ద్రవ్యోల్బణ ఒత్తిళ్లకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యుద్ధం ఇలాగే కొనసాగితే ఆహార ధరలు మరింత పెరిగి సామాన్యుల జీవన వ్యయం భారంగా మారే ప్రమాదం ఉందని ఎఫ్ఏఓ స్పష్టం చేసింది.ప్రస్తుతం చమురు ధరలు రికార్డు స్థాయిలో ఉండటం, హార్ముజ్ జలసంధి ద్వారా ఆయిల్ రవాణా ఆగిపోయే అవకాశం ఉండటం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. దీంతో ఆహార ఉత్పత్తి, సరఫరా గొలుసులో అంతరాయాలు ఏర్పడి ధరలు మరింత ఎగిసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.
ఎఫ్ఏఓ నివేదికలో పేర్కొన్నట్లు, యుద్ధం కారణంగా ఆహార ధరలు మరింత పెరిగితే పేదలు, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. ప్రపంచ దేశాలు ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు చేపట్టాలని ఆ సంస్థ సూచించింది. ఈ యుద్ధ ఉద్రిక్తతలు కొనసాగితే ఆహార భద్రతపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో, అంతర్జాతీయ సంఘాలు, దేశాలు శాంతి చర్చలకు ముందుకు రావాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

- బావిలోకి దూసుకెళ్లిన కారు
- ఒకే కుటుంబానికి చెందిన 9మంది మృతి



**ముంబై, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ఉన్న 9 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారని మృతుల బంధువులు తెలిపారు. నాసిక్ జిల్లా డిండోరీ తాలూకాలో ఈ ప్రమాదం జరిగింది. శివాజీ నగర్‌లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి తమ స్వగ్రామానికి వెళ్తుండగా వారిని మృత్యువు కబలించింది. వివరాల్లోకి వెళ్తే.. నాసిక్ జిల్లాలోని డిండోరీ ప్రాంతానికి చెందిన సునీల్ దత్తాత్రేయ దర్గుడే (34).. తన భార్య రేష్మా దర్గుడే (30), కుమార్తె రాఖీ అలియాస్ గుణవతి దర్గుడే, వదిన ఆశా దర్గుడే (32), ఆమె కుమారుడు శ్రేయాస్ దర్గుడే, కుమార్తె శ్రిష్టి దర్గుడేతో కలిసి కారులో శివాజీనగర్‌లో శుక్రవారం రాత్రి జరిగిన ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. వేసవి సెలవులు కావడంతో.. ఫంక్షన్ అనంతరం రేష్మా దర్గుడే మేనకోడళ్లు మాధురి, శ్రావణి.. అశా దర్గుడే మేన కోడలు సమృద్ధి కూడా వారితో ఇండోర్ గ్రామానికి బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో డిండోరీ తాలూకా కేంద్రంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఓ బావిలోకి దూసుకెళ్లింది. అది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపట్టారు. క్రేన్ సాయంతో కారును బయటికి తీశారు. ఆ కారులో 8 మృతదేహాలు ఉన్నాయి. కారు నుంచి బయటపడిన మరో బాలిక మృతదేహాన్ని గజ ఈతగాళ్లు వెతికి వెలికి తీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికిగల కారణాలపై ఆరా తీస్తున్నట్లు తెలిపారు. ప్రమాద సమయంలో సునీల్ దత్తాత్రేయ దర్గుడే కారు నడుపుతున్నట్లు తమ ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పేర్కొన్నారు. కాగా ఈ ప్రమాదంలో మరణించిన ఆరుగురు పిల్లలు 7 నుంచి 14 ఏళ్ల మధ్య వయసు వారేని తెలిపారు. ఆ ఆరుగురిలో ఒకరు బాలుడు, ఐదుగురు బాలికలు ఉన్నట్లు చెప్పారు.

# బాబ్ అల్ మాండెబ్ జలసంధిని దిగ్బంధిస్తాం

- చమురు, ఎల్ఎన్‌జి, ఆహార రవాణాకు ముప్పు
- ప్రపంచ వాణిజ్యంలో 10-12% సరకు ఈ మార్గం గుండా..

**దుబాయ్/హైదరాబాద్,(జనంసాక్షి) :** పశ్చిమాసియాలో ఇరాన్-అమెరికా-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమవుతున్న నేపథ్యంలో ఇరాన్ నుంచి కొత్త హెచ్చరికలు వచ్చాయి. ఇప్పటికే హార్ముజ్ జలసంధి ద్వారా చమురు రవాణా దెబ్బతిన్న పరిస్థితిలో, ఇరాన్ తన తదుపరి టార్గెట్ 'బాబ్ అల్ మాండెబ్' (ధీుఏ వశ్రీ-ఖీaఅసవ హ్‌ౌఱ్‌) జలసంధి అని స్పష్టం చేసింది. ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాగేర్ గాలిబఫ్ తన 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేసినట్లు, ఈ జలసంధి ద్వారా ఎంత చమురు, ఎల్ఎన్‌జి, గోధుమలు, బియ్యం, ఎరువులు రవాణా అవుతున్నాయో ప్రశ్నించారు. ఇది స్పష్టమైన హెచ్చరికగా భావించబడుతోంది. బాబ్ అల్ మాండెబ్ జలసంధి యెమన్, జిబౌటి మధ్య ఉంది. దీని వెడల్పు కేవలం 30 కిలోమీటర్లు మాత్రమే. ప్రపంచ వాణిజ్యంలో 10-12 శాతం సరకు ఈ జలసంధి గుండా పయనిస్తుంది. నిత్యం 45 లక్షల బ్యారెళ్ల చమురు రవాణా జరుగుతోంది. ఏటా రూ.93.95 లక్షల కోట్ల విలువైన సరకులు ఈ మార్గం గుండా తరలించబడుతున్నట్లు అంచనాలు ఉన్నాయి. ఇరాన్ ఈ జలసంధిని దిగ్బంధిస్తే, సరకు రవాణా నౌకలు ఆఫ్రికా దక్షిణ భాగం నుండి చుట్టూ వెళ్లాల్సి వస్తుంది. దీంతో ప్రయాణ సమయం, ఖర్చులు భారీగా పెరుగుతాయి. జిబౌటి వైపున అమెరికా భారీ సైనిక స్థావరం ఉండటం వల్ల, మాండెబ్ జలసంధి మూసేస్తే అగ్రరాజ్యం నుండి తీవ్ర ప్రతిఘటన రావచ్చని అంచనాలు ఉన్నాయి.

ప్రస్తుతం హార్ముజ్ జలసంధి ద్వారా ఆయిల్ రవాణా ఇప్పటికే దెబ్బతిన్న నేపథ్యంలో, మాండెబ్ కూడా మూసుకుపోతే ప్రపంచం మరింత కష్టాల్లో కూరుకుపోతుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. చమురు, ఎల్ఎన్‌జి, గోధుమలు, బియ్యం, ఎరువులు వంటి ప్రధాన వస్తు వుల రవాణా దెబ్బతిని, ధరలు మరింత పెరిగి ద్రవ్యోల్బణం తీవ్రమ వుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే ప్రపంచ ఆహార భద్రత, ఇంధన సరఫరా వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉంది. అంతర్జాతీయ సంఘాలు, దేశాలు త్వరగా శాంతి చర్చలకు ముందుకు రావాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. హార్ముజ్ తర్వాత మాండెబ్ జలసంధి కూడా ప్రమాదంలో పడితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరికలు వెలువడుతున్నాయి.

# హార్ముజ్ జలసంధి సురక్షితంగా దాటిన 'గ్రీన్ శాన్వీ'

- భారత్‌కు చేరనున్న ఎల్‌పీజీ నౌక
- గుజరాత్ మంత్రి హర్ష్ సంఘ్వీ పోస్ట్‌కు స్పందించిన ఇరాన్ కాన్సులేట్
- శతాబ్దాల స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేస్తాం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** గల్ఫ్ నుంచి ఎల్‌పీజీ లోడ్‌తో భారత్‌కు బయలుదేరిన మరో నౌక 'గ్రీన్ శాన్వీ' హార్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. మరికొన్ని రోజుల్లో భారత్ చేరుకోనుంది. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ గుజరాత్ మంత్రి హర్ష్ సంఘ్వీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పోస్టు చేశారు. "ఎల్‌పీజీ నౌక 'గ్రీన్ శాన్వీ' విజయవంతంగా హార్ముజ్ జలసంధిని దాటింది. భారత దౌత్యానికి ఇది మరో విజయం" అని ఆయన రాశారు. దీనిపై ముంబయిలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ స్పందిం చింది. "శతాబ్దాల క్రితం మా ప్రాంతం నుంచి వచ్చిన వారికి భారత్, ముఖ్యంగా గుజరాత్ సాదరంగా స్వాగతం పలికాయి. మా చరిత్రలో ఇవి విశిష్ట స్థానాన్ని కలిగి ఉన్నాయి. ఈ సుదీర్ఘ నాగరిక అనుబంధాన్ని పునాదిగా చేసుకుని స్నేహం, సహకార సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే విషయానికి కట్టుబడి ఉన్నాం" అని ఇరాన్ కాన్సులేట్ తెలిపింది. భారత జెండా నౌకలు 8 ఇప్పటికే దాటాయి 'గ్రీన్ శాన్వీ' సహా ఇప్పటివరకు భారత్ జెండాతో కూడిన ఎనిమిది ఇంధన నౌకలు హార్ముజ్ జలసంధిని దాటాయి. ఇంకా 15కి పైగా నౌకలు ఆ ప్రాంతంలో చిక్కుకుపోయాయి. ప్రస్తుతానికి భారత జెండా కలిగిన నౌకలను స్వదేశానికి తీసుకురావడానికే ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఓడరేవులు, నౌకా రవాణా, జలమార్గాల శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా ఇటీవల మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. ఈ నేపథ్యంలో గల్ఫ్ నుంచి ఎల్‌పీజీ సరఫరా సాఫీగా కొనసాగుతోంది. యుద్ధ ఉద్రిక్తతల మధ్య కూడా భారత్ ఇంధన అవసరాలను సమర్థవంతంగా నిర్వహిస్తోందని అధికారిక వర్గాలు తెలిపాయి.

# 160 శత్రు డ్రోన్లను కూల్చేశాం: ఇరాన్

టెహ్రాన్: శత్రు దేశాలకు చెందిన సుమారు 160కి పైగా డ్రోన్లను కూల్చివేసినట్లు ఇరాన్(×త్మీుఅ) కమాండర్ ప్రకటించారు. ఐఆర్ఎన్ఏ న్యూస్ ఏజెన్సీ దీనిపై ప్రకటన చేసింది. అమెరికా-ఇజ్రాయెల్ దళాలకు చెందిన అనేక అడ్వాన్స్‌డ్ ఫైటర్ విమానాలు, డజన్ల సంఖ్యలో క్రూయిజ్ మిస్సైళ్లను, 160కిపైగా డ్రోన్లను కూల్చివేసిన్ల్ల బ్రిగేడియర్ జనరల్ అలీరెజా ఇల్‌హమీ తెలిపారు. శత్రు దేశాలకు చెందిన వాటిల్లో హెర్మిస్ డ్రోన్లు, లూకాస్ మానవరహిత విమానాలు కూడా ఉన్నట్లు ఇరాన్ ప్రకటించింది. ఇరానీ సైనికులు శత్రు దేశాలకు చెందిన యుద్ధ విమానాలు, డ్రోన్లను కూల్చేందుకు రెడీ ఉన్నట్లు నేషనల్ ఎయిర్ డిఫెన్స్ ప్రధాన కార్యాలయ కమాండర్ వెల్లడించారు. ఫిఫ్త్ జనరేషన్ యుద్ధ విమానాలను కూల్చే సత్తా తమ వద్ద ఉందని, ఆధునిక స్వదేశీ పద్ధతుల్లో ఆయుధాలను నిర్మించినట్లు చెప్పారు.అత్యాధునిక పరికరాలతో వినూత్న రక్షణ వ్యవస్థలను రూపొందించామని, తమ వ్యూహాలతో శత్రువులు అయోమయంలోకి వెళ్లిపోయారని బ్రిగేడియర్ జనరల్ తెలిపారు.

## ఇరాన్ ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన అమెరికా

- ఇరాన్‌కు వెళ్లవద్దు.. అక్కడ ఉన్నవారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలి
- ఇరాన్ సంస్థలతో ఎలాంటి వ్యాపార లావాదేవీలు పెట్టుకోవద్దు
- అమెరికా కంపెనీలపై ఐఆర్‌జీసీ హిట్ లిస్ట్.. 18 టెక్ సంస్థలు టార్గెట్




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** ఇరాన్ ప్రభుత్వంను ఉగ్రవాద సంస్థగా ప్రకటించడంపై అమెరికాకు చెందిన మల్టీనేషనల్ టెక్ దిగ్గజం డెల్ స్పందించింది. తన ఉద్యోగుల రక్షణే ప్రథమ కర్తవ్యంగా భావిస్తూ అంతర్గతంగా ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. ఉద్యోగులెవరూ ఇరాన్‌కు వెళ్లవద్దని, అక్కడ ఉన్నవారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని డెల్ సూచించింది. ఇరాన్ సంస్థలు లేదా ఆ దేశ వ్యక్తులతో ఎలాంటి ప్రత్యక్ష, పరోక్ష వ్యాపార లావాదేవీలు పెట్టుకోవద్దని కఠిన ఆదేశాలు జారీ చేసింది. అదేవిధంగా కంపెనీ డేటా, నెట్‌వర్క్ భద్రతపై అత్యంత అప్రమత్తంగా ఉండాలని డెల్ తన ఐటీ విభాగాలను హెచ్చరించింది. ఈ నేపథ్యంలో అమెరికా-ఇరాన్ ఘర్షణ ఇప్పుడు క్షిపణుల నుంచి గ్లోబల్ టెక్నాలజీ, ఫైనాన్స్ సంస్థల వైపు మళ్లినట్లుగా కనిపిస్తోంది. అమెరికాకు చెందిన 18 ప్రముఖ కంపెనీలు తమ హిట్ లిస్టులో ఉన్నాయని ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) తన టెలిగ్రామ్ ఛానల్ ద్వారా స్పష్టం చేసింది. ఈ ఐటీ సంస్థలన్నీ అమెరికా నిఘా వర్గాలకు సమాచారాన్ని చేరవేస్తున్నాయని ఆరోపించింది. డెల్ జారీ చేసిన ట్రావెల్ అడ్వైజరీ ఇరాన్‌లో ఉన్న ఉద్యోగులకు మాత్రమే కాకుండా, భవిష్యత్తులో ఆ దేశానికి వెళ్లాలని ఉన్నవారికి కూడా వర్తిస్తుంది. ఈ చర్యలు అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగిన నేపథ్యంలో వచ్చాయి. గ్లోబల్ టెక్ సంస్థలు ఇప్పుడు యుద్ధ ఉద్రిక్తతల ప్రభావానికి గురవుతున్నట్లు స్పష్టమవుతోంది.

## అమెరికన్ పైలట్‌ను పట్టుకుంటే భారీ నజరానా..

అమెరికాకు చెందిన ఎఫ్-15 యుద్ధ విమానాన్ని ఇరాన్ తమ గగనతలంలో కూల్చిన సంగతి తెలిసిందే. ఈ విమానంలో ఇద్దరు పైలట్లు ఉంటారు. వారిలో ఒకరిని రెస్క్యూ టీమ్స్ రక్షించాయి. మరో పైలట్ తప్పించుకున్నాడు. అతడి ఆచూకీ మాత్రం తెలియడం లేదు. దీంతో ఆ పైలట్ ఆచూకీ కోసం ఇరాన్ దళాలు గాలిస్తున్నాయి. అంతేకాదు, స్థానిక ప్రజలు కూడా పైలట్ కోసం గాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్ ఆర్మీ, స్థానిక ప్రభుత్వాలు భిన్నంగా స్పందించాయి. అమెరికన్ పైలట్ కనిపిస్తే బంధించాలని, లేదా చంపాలని స్థానిక గవర్నర్ సూచించారు. పైలట్‌ను పట్టుకున్నా, చంపినా వారికి భారీ నజరానా అందిస్తామని గవర్నర్ ప్రకటించాడు. మరోవైపు ఇరాన్ ఆర్మీ మాత్రం భిన్నంగా స్పందించింది. తమకు పైలట్ పట్టుబడితే అతడిని అంతర్జాతీయ చట్టాల ప్రకారం యుద్ధ ఖైదీగా పరిగణించి తగిన గౌరవం అందిస్తామని ఇరాన్ ఆర్మీ ప్రకటించింది. ఈ సందర్భంగా పాకిస్తాన్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం ఎక్స్‌లో కీలక ప్రకటన చేసింది. అమెరికన్లకు ఇరాన్ దళాలకన్నా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చాలా ప్రమాదకరమని ఇరాన్ వ్యాఖ్యానించింది. "ఇరాన్ కస్టడీలో ఉండటం కన్నా డొనాల్డ్ ట్రంప్‌తో ఉండటమే మీ పిల్లలకు చాలా ప్రమాదకరం. అందుకే, ఆ పైలట్ అమెరికా రెస్క్యూ టీమ్స్‌కు పట్టుబడటంకన్నా, ఇరాన్‌కు దొరకాలని కోరుకోండి. ముస్లింలుగా, నాగరికత తెలిసిన ఇరానియన్లుగా బంధీలను ఎలా గౌరవంగా, మర్యాదగా చూసుకోవాలో మాకు తెలుసు" అని ఇరాన్ ప్రకటించింది. అలాగే, దక్షిణాఫ్రికాలోని ఇరాన్ ఎంబసీ కూడా దీనిపై ప్రకటన చేసింది. యుద్ధ ఖైదీలను తాము అమెరికా మిత్రదేశాలైన జియోనిస్టులలాగా చూడబోమని చెప్పింది.

# మన ఇసుక వాహనం ద్వారా ఇసుక రవాణ

- వెబ్సైట్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చు
- ఆర్డీవో రాధాబాయ్



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి): ఇసుక తరలింపులో పారదర్శకత కోసం మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలులోకి తీసుకువచ్చిందని వేములవాడ ఆర్డీవో రాధా బాయ్ అన్నారు. శనివారము ఆమె ఇసుక ట్రాక్టర్ యజమానులతో, మీ సేవ యజమానులతో, కాంట్రాక్టర్లతో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణను అరికట్టేందుకే రాష్ట్ర ప్రభుత్వం మన ఇసుక వాహనం అనే కొత్త ఆర్డినెన్స్ అమలు చేసిందన్నారు. నిర్మాణదారులు మొబైల్ అప్లికేషన్,వెబ్సైట్ ద్వారా తమకు నచ్చిన ఇసుక రీచ్ నుంచి ఇసుక బుకింగ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. ఇసుక పక్కదారి పట్టకుండా నిర్ణీత పత్రాలు జత చేసే వారికి అందుబాటులో ఉంటుందని ఆన్లైన్ విధానం ద్వారా సులభంగా బుకింగ్ చేసుకునే వీలు ఉందన్నారు. సెంటర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన మన ఇసుక వాహనం అప్లికేషన్, ఆన్లైన్ వెబ్ సైట్ లో నిర్మాణదారులు ఇసుక ఎలా బుక్ చేసుకోవాలి..? డబ్బు ఎలా చెల్లించాలి..? ఇసుక ఏ రీచ్ నుంచి పొందాలి..? ఆన్లైన్ లో పూర్తి వివరాలతో వీడియో సందేశం అందుబాటులో ఉందన్నారు. ఆమోదించిన ఇసుక రీచ్ ల నుంచే ఇసుక తరలించ నున్నారు. ఇసుక తరలింపులో గతంలో నేరుగా కూపన్లు ఇచ్చే విధానం నుంచి ఆన్లైన్ ద్వారా పొందే విధానం అమలు చేయనున్నారన్నారు. ఇసుక కేటాయింపు, తరలింపు పూర్తి పారదర్శకంగా ఉంటుందని మధ్యవర్తుల అవసరం లేకుండా ప్రజలు నేరుగా ఆన్లైన్ ద్వారా ఇసుకను బుక్ చేసుకునే సౌకర్యం కల్పించబడిందన్నారు. దీనివల్ల అక్రమ రవాణా నివారించబడుతుందన్నారు.

**అందుబాటులో హెల్ప్ డెస్క్**

మన ఇసుక వాహనం విషయమై సమాచారం, వివరాలు తెలుసుకునేందుకు తాసిల్దార్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ అందుబాటులో ఉంటుందని ఆర్డీవో తెలిపారు. మీసేవ దుకాణదారులు మన ఇసుక వాహనంపై ఎలాంటి డబ్బులు తీసుకోకుండా వారికి ఆన్లైన్ చేయాలని సూచించారు. మన ఇసుక వాహనం ద్వారా ఇసుక బుక్ చేసుకునేటప్పుడు అప్లోడ్ చేయవలసిన ధృవీకరణ పత్రాలు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అధికారి జారీ చేసిన ధ్రువపత్రం,ఇతర ఇంటి నిర్మాణానికి సంబంధిత పంచాయతీ కార్యదర్శి, అధికారి జారీ చేసిన ఇంటి నిర్మాణ అనుమతి పత్రం,ప్రభుత్వ పనులకు సంబంధిత కార్య నిర్వహణ ఇంజనీర్ జారీ చేసిన అనుమతి పత్రం, ట్రాక్టర్కు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు ద్వారా ఆన్లైన్ చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కాంట్రాక్టర్లు, ట్రాక్టర్ యజమానులు, మీసేవ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## సురక్షిత సమాజంకోసం
# సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- రుద్రంగి ఇందిరా చౌక్ లో మినీ బస్టాండ్ ప్రారంభం



రుద్రంగి ఏప్రిల్ 4 (జనంసాక్షి): సమాజ భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు అత్యంత అవసరమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని,ఒక్క సీసీ కెమెరా100 మంది పోలీసులతో సమానంగా పని చేస్తుందని అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో ఏర్పా టు చేసిన 24 సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితేతో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభిం చారు. ఈసందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చి 24 కెమెరాలు ఏర్పాటు చేసిన మార్గం గోపిని జిల్లా ఎస్పీ, ప్రభుత్వ విప్ అభినందించారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ....గతంతో పోల్చితే ప్రస్తుతం పోలీసింగ్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పోలీసు శాఖ నేరాల నియంత్రణలో ముందుకు సాగుతోందన్నారు.నేరాలను ముందుగానే నివారించడంతో పాటు,కేసుల చేదనలో కూడా సీసీ కెమెరాలు ఎంతో సహాయపడతాయన్నారు.ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...సీసీ కెమెరాలు నేరాలను అరికట్టడమే కాకుండా, జరిగిన ఘటనలపై వేగంగా దర్యాప్తు చేయడంలో కూడా ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు.ప్రజల సహకారంతో ప్రతి గ్రామం, ప్రతి వీధిలో సీసీ కెమెరాల ఏర్పాటు జరిగితే సమాజం మరింత సురక్షితంగా మారుతుందని అన్నారు.మండల ప్రజల,ప్రయాణికుల సౌకర్యార్థం రుద్రంగి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్ స్టాండ్ను ప్రారంభించారు.ఈబస్ స్టాండ్ ప్రారంభంతో మండలంలోని ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయని,గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వెళ్లే ప్రయాణికులకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు.ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు సురక్షితంగా ప్రయాణం చేసేందుకు పోలీస్ శాఖ సమర్థవంతమైన రక్షణా చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాస్, సి.ఐ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ నటరాజ్,ఎస్.ఐలు మోతిలాల్, రమేష్,సర్పంచ్ నారాయణ, ఉపసర్పంచ్ అభిలాష్, ఆలయ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు నాయకుడు పాల్గొన్నారు.

## బావిలో పడి
# మహిళకు తీవ్ర గాయాలు



ముత్తారం(జనంసాక్షి): ముత్తారం మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన తూండ్ల సుమతి (48) అకస్మాత్తుగా భావిలో పడడంతో తీవ్ర గాయాలయ్యాయి.శనివారం తెల్లవారుజాము రోజు వారి కూలికి సంసిద్ధం అయ్యే క్రమంలో వాకిలి శుద్ధి చేస్తుండగా కాలు అదుపు తప్పి పక్కనే ఉన్న బావిలో పడింది. ఒక్కసారిగా కేకలు వేయడంతో కుటుంబ సభ్యుల ఇరుగు, పొరుగువారు వచ్చి మహిళ ను బావి నుండి సురక్షితంగా బయట తీసి 108 కు సమాచారం అందించారు. హుటాహుటిన 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని బాధిత మహిళను ప్రథమ చికిత్స అందిస్తూ హిట్ థెరపీ ద్వారా బాధితులను మంథని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలిం చికిత్స అందజేశారు.సకాలంలో స్పందించిన 108 అంబులెన్స్ సిబ్బంది అయినా ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్, పైలెట్ హబీబ్ లకు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రబీ యాసంగి 2025-26
# వరి ధాన్యం కొనుగోలుపై
## సమీక్ష సమావేశం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి): రబీ యాసంగి 2025-26 సీజన్కు సంబంధించి వరి ధాన్యం కొను గోలు ఏర్పాట్లపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల నుండి వరి ధాన్యాన్ని సమర్థవంతంగా కొనుగోలు చేయడానికి అవసరమైన అన్ని చర్యలను ముందస్తుగా చేపట్టాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయిం చిన కనీస మద్దతు ధర ప్రకారం గ్రేడ్-1 వరికి క్వింటా లుకు రూ.2389 సాధారణ రకం వరికి క్వింటాలుకు రూ.2369 అని తెలియజేశారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత, వేగం కోసం ఫ్యాక్స్, ఐకేపీ సిబ్బంది, ఇతర సంబంధిత సిబ్బందికి ప్రోక్యూర్మెంట్ యాప్ వినియోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు యాప్ వినియోగం, నమోదు విధానం, ధాన్యం రికార్డింగ్, చెల్లింపుల ప్రక్రియలపై వివరమైన శిక్షణ పొందారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో తగిన సదుపాయాలు కల్పించాలని, ధాన్యం తూకం, నిల్వ, రవాణా ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చూడాలని, ముఖ్యంగా ఎండాకాలం దృష్ట్యా అన్ని సౌకర్యాలు,కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ఐకేపీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కేరళ ఎన్నికల ప్రచారంలో
## పాల్గొన్న మంథని కాంగ్రెస్ నాయకులు



మంథని, (జనంసాక్షి) :రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో కలిసి శనివారం మంథని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కేరళ రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొ న్నారు. మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎస్ అన్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లా రామ్మూర్తి, తీగల సమ్మయ్య, ఇనగంటి రామారావు, పిట్ల గోపాల్, అంబీరు శ్రీనివాస్, బాబు రావు తదితరులు మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి కేరళ ఎన్నికల ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యూడిఎఫ్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం చేశారు.

# శక్తివంతమైన దేవాలయం.. అపర భద్రాద్రి

- ఆధ్యాత్మిక కేంద్రంగా ఇల్లందకుంట
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



ఇల్లందకుంట, (జనంసాక్షి): అతి పురాతనమైన ప్రాచుర్యం కలిగిన శక్తివంతమైన దేవాలయం ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఉత్తర తెలంగాణలోనే రెండవ అతిపెద్ద దేవాలయంగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా పెద్ద రథోత్సవం కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పెద్ద రథం పై కొలువుతీరిన సీతారామచంద్రస్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ వేద పండితులు శేషం వంశీధరాచార్యులు షాల్వా పూలమాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో బండి సంజయ్ మాట్లాడుతూ శ్రీరాముడు అరణ్యవాస కాలంలో నడవడిన అతి ఆధ్యాత్మిక కేంద్రం ఇల్లందకుంట అని, కోరిన కోరికలు తీర్చే సీతారామచంద్రస్వామి దేవాలయం మన కరీంనగర్ జిల్లాలో ఉండడం అదృష్టం అన్నారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని భక్తుల విశ్వాసాలు కాపాడేందుకు ఈ దేవాలయాన్ని మరింతగా ఆధునికరిస్తామని అన్నారు. అనంతరం వీణవంక మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన హనుమకొండ బిజెపి జిల్లా అధ్యక్షులు కొలను సతీష్ రెడ్డి తండ్రి చిత్రపటానికి పూలమాల సమర్పించి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా ఎంపీ ఈటల రాజేందర్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు, మున్సిపల్ చైర్మన్ లు రెంటాల సుహాసిని, మొలుగు ప్రశాంత్ కుమార్ తోపాటు తదితరులు దర్శించుకున్నారు. ఉదయం నుండే భక్తులు భారీగా సీతారాములను దర్శించుకునేందుకు బారులు తీరారు. హుజురాబాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# ఇసుక కొనుగోలుకు మన ఇసుక వాహనం

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి): స్థానిక గృహ నిర్మాణదారులు,ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, ఇళ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను సరఫరా చేయుటకు ప్రభుత్వం మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానాన్ని అమలు పరచినది. ఈ విధానంలో భాగంగా, ఇసుక అవసరమున్న వినియోగదారులు తప్పనిసరిగా ఆన్లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది. ఇందుకోసం ప్రభుత్వం అందుబాటులో ఉంచిన పోర్టల్ http://tgmiv.cgg.gov.in దరఖాస్తు ప్రక్రియలో, వినియోగదారులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.సంబంధిత పంచాయతీ సెక్రటరీ దరఖాస్తును పరిశీలించి తహసీల్దార్కి పంపిస్తారు. తహసీల్దార్ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అనుమతి మంజూరు చేస్తారు. అనుమతి వచ్చిన తరువాత దరఖాస్తుదారుడు ఆన్లైన్లో చెల్లింపు చేయాలి. అనంతరం, అనుమతి పొందిన ఇసుక అమ్మకం జరిగే ప్రాంతనకు ట్రాక్టర్తో వెళ్లి, సంబంధిత అధికారికి తనకు వచ్చిన క్యూఆర్ కోడ్ను చూపించి ఇసుకను నింపు కొని వెళ్లవచ్చు. ప్రభుత్వ అవసరాల కోసం ఇసుక ను సంబంధిత ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారి దరఖాస్తును ఆన్లైన్లో చేయవలసి ఉంటది. ధరల వివరాలు ఈ క్రింద తెలుపనైనది. ఇందిరమ్మ ఇల్లు రూ. 14.2.స్థానిక గృహ నిర్మాణదారు లు - రూ. 900.ప్రభుత్వ పనులు- రూ. 660. చెల్లించవలసి ఉంటది. ఒక వేల ఏదైనా కారణం చేత ఇసుక సరఫరా కాకపోతే ఇసుక రీచును మార్చుకొనే వెసులుబాటు కూడా ఉన్నది.ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు పరచడం ద్వారా ఇసుక సరఫరాలో పారదర్శకత, సమర్థత మరియు సామాన్య ప్రజలకు సులభతరం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నది. అందువల్ల, ఇకపై ఇసుక అవసరమున్న వినియోగదారులు తప్పని సరిగా ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసి, సంబంధిత అనుమతులు పొందిన తరువాత మాత్రమే ఇసుకను పొందవల సిందిగా కలెక్టర్ ఆశిష్ శాంగ్వాన్ తెలియజేయడమైనది.

# వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన




గోదావరిఖని, (జనంసాక్షి) : వేసవి కాలంలో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు ఆర్ జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ ఆదేశాల మేరకు రామగుండం ఏరియా హాస్పిటల్ ఏ సిఎంఓ డాక్టర్ అంబికా ఆధ్వర్యంలో శనివారం జీడీకే. 2వ గని వద్ద "వేసవి కాలంలో తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలు" గురించి ఆరోగ్య ఆదికారి డాక్టర్ కె.పద్మ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కే.పద్మ మాట్లాడుతూ ఎండాకాలంలో వడదెబ్బ తలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బ లక్షణాలు, వడదెబ్బ ప్రథమ చికిత్స గురించి డాక్టర్ పద్మ వివరించారు. వేసవికాలంలో నీరు ఎక్కువగా తీసుకోవాలని, మజ్జిగ నిమ్మరసం ఓ ఆర్ ఎస్ వంటి ద్రవాలు సేవించాలని, ఎండలోకి వెళ్లాల్సి వచ్చినప్పుడు టోపీ లేదా తలపాగా లేదా గొడుగు, ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. వేసవి కాలంలో శీతల పానీయాలు, మద్యం సేవించడం ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది అని చెప్పారు. తాజా పళ్ళు కూరగాయలు బీన్స్ వంటి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు తీసుకోవాలి. ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలి. ఈ కార్యక్రమంలో షేక్ అల్లావుద్దీన్ గని మేనేజర్, జాన్సన్ అడిషనల్ మేనేజర్, జి. కుమారస్వామి. డివైఎస్ఈ, డి.గణేష్ సంక్షేమ అధికారి, పొన్నాల వెంకటయ్య, సనా జలపతి పిట్ సెక్రెటరీ ఇతర అధికారులు సూపర్ వైసర్లు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# ఆరోగ్య వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**



హనుమకొండ ప్రతినిధి (జనంసాక్షి) :ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 6 నుండి 11 వరకు ఆరోగ్య వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఆరోగ్య వారోత్సవాల నిర్వహణకు సంబంధించి సంబంధిత విభాగాల అధికారులతో సమన్వయ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఆరోగ్య వారోత్సవాల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో ఆరోగ్య వారోత్సవాలను పురస్కరించుకొని వారం రోజులపాటు ఆరోగ్యానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 6 వ తేదీన న ఫుడ్ సేఫ్టీ ఆహార భద్రతపై దృష్టి పెట్టి ఆహార కల్తీ వల్ల వచ్చే జబ్బుల గురించి అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. పబ్లిక్ గార్డెన్ నుండి ఐడిఓసి వరకునిర్వహించాలన్నారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో పనిచేసే ఫుడ్ హాండ్లర్స్ కుక్స్ కి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. స్ట్రీట్ వెండర్స్ కి గుర్తింపు పత్రం, శిక్షణ ఇవ్వాలన్నారు. 7వ తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు. 8వ తేదీన సురక్షిత మాతృత్వ దినోత్సవం సందర్భంగా గర్భిణీల చెకప్, సి సెక్షన్, హై రిస్క్ ప్రెగ్నెన్సీ, లింగ నిర్ధారణ చట్టం గురించి వివిధ భాగస్వాములతో ఐడిఓసిలో వర్క్ షాప్ నిర్వహించాలని సూచించారు. 9వ తేదీ న ఎయిడ్స్ అవేర్నెస్ రెడ్ రన్ వాక్ హై రిస్క్ గ్రామాల్లో స్క్రీనింగ్, హెచ్ఐవి బాధిత పిల్లలకు పోషకాహార పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, ఏసిపి నరసింహారావు, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు, ఎంజీఎం ఆర్ఎంవో డాక్టర్ రఘునాథ్, డాక్టర్ మధుకర్ యాదవ్, డిస్ట్రిక్ట్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బ్రహ్మజీ, గర్ల్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సునీత, అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్ యాదవ్,, డెమో వి అశోక్ రెడ్డి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ స్వప్న మాధురి, ఆయుష్ డిపిఓ భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాం పరిశీలించిన జిల్లా కలెక్టర్



మెదక్ జిల్లా బ్యూరో, (జనంసాక్షి): జిల్లాలో నిర్వహిస్తున్న నెలవారీ తనిఖీల కార్యక్రమంలో భాగంగా, జిల్లా కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈవీఎం గోదాంను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరచిన ఈవీఎంల భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, అగ్ని ప్రమాద నివారణ చర్యలు, డబుల్లాక్ సిస్టమ్ వంటి అంశాలను కలెక్టర్ సవివరంగా పరిశీలించారు. గోదాంవద్ద నియమించిన భద్రతా సిబ్బంది విధుల నిర్వహణపై కూడా సమీక్ష నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడటానికి ఈవీఎంల భద్రత అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. గోదాంలో అమలు చేస్తున్న భద్రతా ప్రమాణాలు సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతి నిధులు గోదాంలో చేస్తున్న భద్రతా ఏర్పాట్లపై సంతృప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులు, భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ జి. మహేందర్



ములుగు, (జనంసాక్షి): జిల్లాలో ధాన్యం కొనుగోలు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ మహేందర్ జి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తగిన మౌలిక వసతులు కల్పించాలని, తేమ శాతం కొలిచే పరికరాలు, బరువుతూకం యంత్రాలు సక్రమంగా పనిచేసేలా చూసుకోవా లని అన్నారు. రైతులు తీసుకొచ్చే ధాన్యాన్ని ఓపిఎంఎస్ ద్వారా వెంటనే నమోదు చేసి, ఆలస్యం లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, షెడ్లు, విశ్రాంతి సౌకర్యాలు కల్పించి రైతులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని, ముందస్తు చర్యలలో భాగంగా అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని తార్పాలిన్లు ఇతర మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ కృష్ణవేణి,జిల్లా సివిల్ సప్లై అధికారి ఫైసల్ హుస్సేని,డిఆర్డిఓ శ్రీనివాసరావు,ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతు భరోసా రెండో విడత
# నిధుల జమ షెడ్యూల్ ఖరారు, ఈ సారి వీరికే



ముస్తాబాద్ (జనంసాక్షి): రైతు భరోసా రెండో విడత నిధుల జమ పైన స్పష్టత ఇచ్చింది. మూడు విడతల్లో రైతు భరోసా నిధులను జమ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం అందులో భాగంగా తొలి విడత నిధులను విడుదల చేసింది. కాగా, రెండో విడత నిధులు ఏ కేటగిరీలో రైతుల ఖాతాల్లో జమ చేయనుందో స్పష్టం చేసింది. దీంతో, రైతు భరోసా నిధుల కోసం వేచి చూస్తున్న రైతులకు రిలీఫ్ దక్కనుంది.రైతులకు తెలంగాణ ప్రభుత్వం మరీ కీలక అప్డేట్ ఇచ్చింది. రైతు భరోసా పథకంలో భాగంగా రెండో విడత నిధులను విడుదల చేసేందుకు ప్రభుత్వం షెడ్యూల్ ఖరారు చేసింది. ఏప్రిల్ రెండో వారంలోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. సీఎం రేవంత్ తాజాగా రైతుల భరోసా నిధుల పైన సమీక్ష చేసారు. రైతులకు ఇచ్చిన హామీ విధంగా నిధులు జమ చేయాలని నిర్దేశించారు. అందులో భాగంగా ఆర్థిక శాఖ రూ.2,650 కోట్లను సమీకరించే పనిలో పడింది. ప్రభుత్వ ఖర్చులు, ఇతర చెల్లింపులతో పాటుగా రైతులకు భరోసా కింద అవసరమైన నిధులు అందించేందుకు అధికారులు కార్యాచరణ సిద్ధం చేసారు. రెండో విడతలో ఎకరానికి మించి భూమి ఉన్న రైతులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ముఖ్యంగా సుమారు 5 ఎకరాల వరకు భూమి కలిగిన రైతులు ఈ దఫాలో ప్రయోజనం పొందనున్నారు.రెండో విడతలో నిధులు దక్కేది వీరికే కాగా, ప్రభుత్వం ఇప్పటికే మొదటి విడతలో ఇప్పటికే 70 లక్షల మంది రైతులకు రూ.3,590 కోట్లను మార్చి 22న జమ చేశారు. దీంతో వ్యవసాయ పనులకు కొంత ఆర్థిక ఊరట లభించింది. మిగతా రైతులకు మూడో విడతలో నిధులు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఈనెల చివరినాటికి మొత్తం చెల్లింపులు పూర్తి చేయాలని నిర్ణయించింది. అయితే, ప్రతి సీజన్కు ఎకరాకు రూ.6 వేల చొప్పున సాయం అందిస్తున్న ప్రభుత్వం, మొత్తం పథకం అమలుకు దాదాపు రూ.9 వేల కోట్లు అవసరమని అంచనా వేసింది. నిధుల పరిమితి కారణంగా ఈసారి మూడు దశల్లో డబ్బులు విడుదల చేస్తోంది. ఇప్పుడు రెండో విడత నిధుల పైన స్పష్టత రావటంతో పెద్ద సంఖ్య లో రైతులకు ప్రయోజనం దక్కనుంది.

# టౌన్ ప్లానింగ్ విభాగం సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ

### సిఎంసి కమిషనర్



**శేరిలింగంపల్లి, (జనంసాక్షి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పట్టణ ప్రణాళిక విభాగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగనున్నామని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన తెలియజేశారు. ఈ మేరకు మాదాపూర్ లోని సిఎంసి ప్రధాన కార్యాలయం (న్యాక్ బిల్డింగ్) ఆవరణలో శనివారం సిఎంసి కమిషనర్ నేతృత్వంలో పట్టణ ప్రణాళికా విభాగం ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న పట్టణ ప్రణాళిక విభాగం సమస్యలకు సకాలంలో పరిష్కారం లభించేలా ప్రత్యేక కార్యాచరణను రూపొందించి అమలు చేయడం జరుగుతుందన్నారు. టౌన్ ప్లానింగ్ పరిధి కీలక కార్యకలాపాల స్థితిగతులను ఎప్పటికప్పుడు అంచనా వేయడానికి, పెండింగ్ సమస్యల పరిష్కారం విషయంలో సమర్థవంతమైన విధివిధానాల అమలును సరి చూసుకోవడానికి ఈ సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని కమిషనర్ సృజన వివరించారు. పెండింగ్‌లో ఉన్న అన్ని అంశాలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని, అందుకొరకు నిరంతరం అధికారుల పర్యవేక్షణ నిరాటంకంగా కొనసాగాలని సూచించారు. భవన నిర్మాణ, ఆక్యుపెన్సీ దరఖాస్తులు, కోర్టు కేసులు, కోర్టు ధిక్కరణ కేసులు, ప్రజా ఫిర్యాదులు, అనధికార నిర్మాణాలు ,ఆక్రమణల తొలగింపుపై కూడా ప్రణాళికను రూపొందించి అమలు చేయడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకునే విధంగా అధికారులు చిత్తశుద్ధితో ముందుకు సాగాలని సిఎంసి కమిషనర్ ఆదేశించారు. పత్రికల్లో వచ్చే కథనాలను, ప్రజల ఫిర్యాదులను నిరంతరం పరిశీలించాలని సంబంధిత విభాగాల అధికారులకు ప్రత్యేక సూచన చేశారు. ప్రజా సమస్యలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వాటిపై వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జవాబుదారీ తనంతోకూడిన కార్యాచరణను అమలు చేసే క్రమంలో అధికారులు పారదర్శకతను పాటించాలని కోరారు. రోడ్లకి ఇరువైపులా, ఫుట్ పాతుల పైన వెలసిన ఆక్రమణలను తొలగించడం తోపాటు తదనుగుణ కార్యాచరణను చేపట్టాలని, ఇందుకోసం ట్రాఫిక్ విభాగం పోలీస్ ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని ఈ సందర్భంగా అధికారు లకు వివరించారు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతోపాటు పోలీస్, యుబిడి, ఇంజనీరింగ్ ,ఇతర విభాగాలతో సమన్వయం చేసుకుంటూ దశలవారీగా ఆక్రమణ పూర్తిగా తొలగించడం ద్వారా మెరుగైన రవాణా సౌకర్యాలను అభివృద్ధి పరచాల్సిన ఆవశ్యకతను కమిషనర్ ఎత్తిచూపారు. సైబరాబాద్ కార్పొరేషన్ పరిధిలో ఏకకాలంలో అక్రమ ఆక్రమణలపై ప్రత్యేక నిఘాలు ఏర్పాటు చేసి స్పెషల్ డ్రైవ్ లాంటి కార్యక్రమాన్ని కొనసాగించాలని కమిషనర్ సూచించారు.

# ఉప్పల్‌లో ఘనంగా "రన్ ఫర్ జీసస్" ర్యాలీ నిర్వహణ




**ఉప్పల్, (జనంసాక్షి):** గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ పర్వదినాలను పురస్కరించుకుని ఉప్పల్ ప్రాంతంలో క్రైస్తవ సంఘాలు ఐక్యంగా "రన్ ఫర్ జీసస్" ర్యాలీని ఘనంగా నిర్వహించాయి. స్థానిక చర్చిల పాస్టర్ల ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, మానవాళి రక్షణ కోసం ప్రభువైన యేసు క్రీస్తు ఈ లోకానికి అవతరించారని, ఆయన బోధనలు ప్రేమ, సమానత్వానికి ప్రతీకలని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవంతో, సేవాభావంతో మెలగాల ని ఆయన పిలుపునిచ్చారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతను బలపరుస్తాయని తెలిపారు. గణేష్ నగర్ చర్చిలో ప్రారంభమైన ఈ ర్యాలీ ఉప్పల్ క్రాస్ రోడ్డు వరకు కొనసాగింది. మార్గమధ్యంలో పాల్గొన్న విశ్వాసులు ప్రార్థనలు చేస్తూ, శాంతి సందేశాల ను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో చిల్కనగర్ డివిజన్ ఇంచార్జ్ ఆకిటి ఆగం రెడ్డి, ఉప్పల్ క్రిస్టియన్ మైనారిటీ నాయకులు సీదర్ల పుష్పరాజ్, కొంపల్లి బాలరాజ్ ముదిరాజ్, రాజేష్, నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ కోఆర్డినేటర్ సద్గుణరావు పాల్గొన్నారు. అలాగే సీనియర్ పాస్టర్ జి.కె. బాబు, పాస్టర్ బి.సి.కె. దేవదానం, గోన ఫిలిప్, అగ్రిప్ప, అశోక్ రాఠి, జాకబ్ రాజ్, ప్రభాకర్, నతనియేలు, విజయ్ కుమార్, జాన్, దేవరాజ్ తదితర పాస్టర్లు, స్థానిక చర్చిల పెద్దలు , విశ్వాసులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

### కొనుగోలు కేంద్రాల్లో

# అన్ని వసతులు కల్పించాలి

### అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, (జనంసాక్షి);** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతులను కల్పించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. యాసంగి సీజన్ సందర్భంగా జిల్లా లోని 22 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 93 వద్ద కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనుండగా, సంఘాల కార్యదర్శులు, సెంటర్ల ఇంచార్జిలు, ట్యాబ్ ఆపరేటర్లతో కొనుగోలుపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం అదనపు కలెక్టర్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్నిరకాల మౌళిక సదుపాయాలను కల్పించాలని, కొనుగోలుకు సంబంధించిన పరికరాలను సమకూర్చు కోవాలని, నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. ఈ నెల మొదటి వారంలో కేంద్రాలు ప్రారంభించాలని, అవసరమైన గన్ని బ్యాగ్స్ సమకూర్చాలని, కేటాయించిన రైస్ మిల్లులకు ధాన్యం తరలించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేయాలని సూచించారు. ఇట్టి శిక్షణలో జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, జిల్లా మేనేజర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ సురేష్



**కాప్రా, (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా కృషి చేస్తానని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిహెచ్ సురేష్ పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ సురేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సురేష్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిహెచ్ సురేష్ మాట్లాడుతూ నాకు అవకాశం కల్పించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు తోటకూరి వజ్రాష్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పరమేశ్వర్ రెడ్డి నాయకత్వంలో పార్టీలోని అందర్నీ కలుపుకొని , బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

# మొక్కజొన్న రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు నిర్వహించాలి

- **జిల్లాలో 1.30 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు**
- **జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**



**మహబూబాబాద్ ప్రతినిధి,(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లాలో మొక్కజొన్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్దతు ధర కల్పిస్తూ, కొనుగోళ్లు వేగవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మహబూబాబాద్ పట్టణంలోని ఇల్లందు రోడ్డులో ఉన్న వ్యవసాయ మార్కెట్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులు, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులతో స్వయంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ .. జిల్లాలో ఈ సంవత్సరం సుమారు 1.30 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగిందని తెలిపారు. దాదాపు 1 లక్ష ఎకరాల పంట కొనుగోలుకు వచ్చే అవకాశం ఉందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్లో అన్ని వసతులు కల్పించాలి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కొనుగోళ్లు నిర్వహించాలి క్వింటాల్‌కు 2400 మద్దతు ధర చెల్లించాలి రైతుల వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేసి ఈ–నామ్ విధానం ద్వారా పారదర్శకంగా కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు.

**ఇతర పంటలపై అవగాహన:**

పెసర్లు, మినుములు, వేరుశనగ వంటి పంటలకు ప్రస్తుతం మార్కెట్లో మంచి ధరలు ఉన్నందున రైతులు ఆ పంటల వైపు మళ్లితే లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. దీనిపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

**మార్కెట్ అభివృద్ధిపై సూచనలు:**

అవసరమైన సిబ్బందిని నియమించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

మార్కెట్‌లో అంతర్గత సౌకర్యాల అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, వైస్ చైర్మన్ మదన్ గోపాల్ లోయ, సెక్రటరీ సుజన్ బాబు, వ్యవసాయ శాఖ అధికారి సరిత, ఏడీఏ శ్రీనివాసరావు, మార్కెటింగ్ డీఎం వెంకటేశ్వర్లు, ఏఓ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో రోడ్డు విస్తరణపై వినతిపత్రం



**శంషాబాద్, (జనంసాక్షి):** శంషాబాద్‌లో రోడ్డు విస్తరణపై వినతిపత్రం శంషాబాద్ బస్ స్టాండ్ నుండి రాళ్లగూడ వరకు చేపడు తున్న రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో, ఇరు వైపులా ఉన్న భవన యజమానులకు ఎలాంటి నష్టం జరగ కుండా పనులు నిర్వహిం చాలని కోరుతూ స్థానిక నాయకులు జోనల్ కమిషనర్ చంద్రకల కలిసి వినతి పత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఆర్. గణేష్ గుప్తా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కోలన్ మహేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్, కోఆప్షన్ సభ్యుడు ప్రసాద్ పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రజలకు ఇబ్బంది కలగకుండా, భవనాలకు నష్టం లేకుండా చేస్తే తాము పూర్తిగా సహకరి స్తామని భవన యజమా నులు, పట్టణ ప్రజలు హామీ ఇచ్చారు.

# చందానగర్ నుండి హుడా సర్కిల్‌కు పోస్టాఫీస్ కార్యాలయ మార్పు



**శేరిలింగంపల్లి, (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ ప్రధాన రహదారిపైనున్న పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని ప్రజా అవసరాల దృష్ట్యా హుడా సర్కిల్ కు మార్చడం జరిగిందని వాలీబాల్ కోచ్, పోస్టాఫీస్ మేనేజర్ వెంకట్ గౌడ్ తెలియజేశారు. ఈ మేరకు శనివారం కూడా సర్కిల్ పరిధిలోని పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశం సందర్భంగా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఇందులో భాగంగా కార్యాలయ ప్రారంభోత్సవాన్ని నిర్వహించిన వెంకట్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ చందానగర్ ప్రాంతం కంటే హుడా సర్కిల్ ఏరియా నుండే తమకు కార్యాలయ లావాదేవీలు అధికంగా కొనసాగుతాయని , ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించే క్రమంలో పోస్టాఫీస్ కార్యాలయాన్ని కూడా సర్కిల్ కు మార్చడం జరిగిందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రజలకు నాణ్యతతో కూడిన వేగవంతమైన సేవలను నిజాయితీగా అందించడానికి పోస్టాఫీస్ వ్యవస్థలో అనేక విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎంతో నమ్మకంగా కొనసాగుతున్న ప్రభుత్వ రంగ సంస్థగా పోస్టాఫీస్ ఆయన అభివర్ణించారు. ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమ దైనందిన జీవితంలో సంతోషకర సందర్భాలను పెంచుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో హోప్ పౌండేషన్ చైర్మన్ కొండ విజయకుమార్, యోగా గురువు వినయ్ కుమార్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్మన్ టెక్నాలజీ మైదానం ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ అభినందించిన శివసేనారెడ్డి

**పెబ్బేరు ఏప్రిల్ 4 (జనంసాక్షి):** జిల్లాలో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను, యువతను ప్రోత్సహించి క్రీడలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యమని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కొత్త కాపు శివసేన రెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కొత్త కాపు శివసేనారెడ్డి పెబ్బేరు మున్సిపాలిటీలో పర్యటించారు. స్థానికంగా ఉన్న పిజెపి క్యాంప్ ఆవరణలోని ఖేలో ఇండియా ఫుట్బాల్ మైదానాన్ని పరిశీలించారు. మైదానంలో క్రీడాకారుల సౌకర్యార్థం కలెక్టర్ సొంత నిధులతో ఏర్పాటు చేయించిన హైమాస్ట్ లైటింగ్ సౌకర్యాన్ని జిల్లా కలెక్టర్‌తో కలిసి శివసేన రెడ్డి పరిశీలిం చారు. జిల్లాలో క్రీడల అభివృద్ధి కోసం జిల్లా కలెక్టర్ చూపిస్తున్న శ్రద్ధను అభినందించారు. అనంతరం శివసేనారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో క్రీడల అభివృద్ధికి కలెక్టర్ ఎంతో సహకారం అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా జర్మన్ టెక్నాలజీ తో వనపర్తి జిల్లా పెబ్బేరులో ఒకే స్థలంలో ఫుట్బాల్, హాకీ టర్ఫ్ తోపాటు 400 ట్రాక్ ఏర్పాటు చేసేందుకు చర్య లు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకోసం పిజే పీ క్యాంపు ఆవరణలోని మున్సిపాలిటీ కి చెందిన పది ఎకరాల అనువైన స్థలాన్ని క్రీడా ప్రాధికార సంస్థ పేరున ట్రాన్స్ఫర్ చేస్తూ తీర్మానిస్తే, రూ. 2.50 కోట్లతో మైదానం ఏర్పాటు చేసేందుకు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సదరు పది ఎకరాల స్థలాన్ని వెంటనే సర్వే చేసి హద్దులు గుర్తించి సదరు స్థలాన్ని క్రీడలకు కేటాయించేందుకు మున్సిపాలిటీ ద్వారా తీర్మానం విధంగా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్‌కు, మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా త్వరలోనే కేలో ఇండియా ఫుట్బాల్ మైదా నంలో ఏర్పాటుచేసిన హైమాస్ట్ లైటింగ్ సౌకర్యాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు.



**ఇందిరమ్మ ఇంటిని పరిశీలించిన కలెక్టర్**

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో పర్యటించి నిర్మా ణం లో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఒక గృహ నిర్మాణాన్ని సందర్శించిన కలెక్టర్, లబ్ధిదారుతో మాట్లాడి నిర్మాణ పురోగతి, చెల్లింపుల పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వంచే అందాల్సిన చెల్లింపులు సమయానికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పనుల పురోగతిని వేగవంతం చేయాల ని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు సమాచారం ఇస్తూ, మున్సిపాలిటీ లో మొత్తం 143 ఇళ్లలో 83 ఇళ్లకు గ్రౌండింగ్ పూర్తయిందని తెలిపారు. మిగిలిన ఇళ్ల పనులను కూడా త్వరితగతిన ప్రారంభించి, లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మునిసిపల్ ఛైర్మెన్ శ్రీనివాస్ గౌడ్, డివైఎస్‌వో సుధీర్ రెడ్డి, తహసీల్దార్ సత్యనారాయణ, ఇతర అధికారులు ఉన్నారు.

# అవినీతి అడ్డాలుగా రిజిస్ట్రేషన్ కార్యాలయాలు

- **డాక్యుమెంట్ రైటర్లు, ప్రైవేటు వ్యక్తుల ద్వారానే కొనసాగుతున్న దందా**
- **లక్షల రూపాయల్లో లావాదేవీలు**
- **ఏసీబీ దాడులు జరుగుతున్న మారని తీరు**
- **ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు**




**వరంగల్ బ్యూరో , (జనంసాక్షి):** సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలు అవినీతి అడ్డాలుగా మారుతున్నాయి. రోజు లక్షలలో లావాదేవీలు జరుగుతున్నాయి. తరచుగా అవినీతి నిరోధక శాఖ అధికారులు (ఏసీబీ) దాడులు నిర్వహించి నిందితులైన అధికారులను పట్టుకుంటున్న కూడా మార్పు రావడం లేదు. ఇంకా అవినీతి ద్వారా కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారు. రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు వచ్చిన వారి నుండి డబ్బులు లాగడమే పరమావధిగా పెట్టుకున్న అధికారుల తీరును ప్రజలు నిరసిస్తున్నారు. తాజాగా వరంగల్ నగరంలోని హనుమకొండ వడ్డేపల్లిలో గల రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఇందులో అనూహ్యంగా ఇద్దరు సబ్ రిజిస్ట్రారరూల అవినీతి బట్టలు బయలు అయింది. ఈ దాడుల్లో అనేక కీలక విషయాలు బయటపడ్డాయి. తనిఖీల సమయంలో కార్యాలయంలో అనుమతి లేకుండా తిష్టవేసిన 20 మంది దళారులు/డాక్యుమెంట్ రైటర్లను గుర్తించి పట్టుకున్నారు. వారి వద్ద నుండి లెక్కల్లో చూపని రూ.47,450 నగదు, అలాగే 70 రిజిస్ట్రేషన్‌కు సంబంధించినవి కాని పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. దళారుల మొబైల్ ఫోన్లను పరిశీలించగా, సబ్ రిజిస్ట్రార్ అధికారులు జమలాపురం రామనరసింహారావు (ఎస్ఆర్ ఓ–1), దావులూరి ఆనంద్ (ఎస్ఆర్ ఓ–2) లతో జరిగిన వాట్సాప్ చాట్‌లు వెలుగులోకి వచ్చాయి. వీటి ఆధారంగా గత ఏడాది కాలంలో ఫోన్‌పే ద్వారా దాదాపు రూ.42,03,125 (42లక్షలు) లంచాల రూపంలో లావాదేవీలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఇంకా, కార్యాలయంలో 204 డెలివరీ చేయని రిజిస్టర్డ్ పత్రాలు అధికారుల వద్దే ఉండటం గమనార్హం. అవినీతి అధికారుల ఇండ్లలో సోదాలు నిర్వహిస్తే లక్షల రూపాయలు, బంగారం వెండి ఆభరణాలు, విలువైన వస్తువులు ఫిక్స్ డిపాజిట్లు లభించాయి. ఏడాది కాలంలో 15 మంది సబ్ రిజిస్టార్లు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు, మరో 10 మంది ఇతరులు కూడా పట్టుబడ్డారు. అయినా కూడా అధికారుల తీరులో ఎలాంటి మార్పు లేదు. వీరికి సంబం ధించిన కేసులు కోర్టులో ఏళ్ల తరబడి ఉండడం వల్ల వీరికి తగిన శిక్షలు త్వరగా పడిపోక పోవడంతో అవినీతి అధికారుల ఇష్టరాజ్యంగా కొనసాగుతుంది.

**డాక్యుమెంట్ రైటర్లు, ప్రైవేట్ వ్యక్తులే మధ్యవర్తులు**

రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో ఉండే డాక్యుమెంట్ రైటర్లు, ప్రైవేట్ వ్యక్తులతో పాటు కొందరు అధికారులు తమ నమ్మిన బంటులను కొందరినీ ఏర్పాటు చేసుకోవడం వల్ల వారి ద్వారానే దందా కొనసాగుతున్నట్టు సమాచారం. లక్షలాది రూపాయలు వీరి చేతుల ద్వారానే అధికారులకు చేరుతున్నట్టు తెలుస్తుంది. డాక్యుమెంట్ రైటర్లు ప్రైవేటు వ్యక్తులు కొందరు అవినీతి అధికారుల తొత్తులుగా పనిచేస్తూ అధికారుల జేబులు నింపుతున్నారన్నది వాస్తవం. డాక్యుమెంట్ రైటర్లు, కొందరు ప్రైవేటు వ్యక్తులు వారు ఎవరి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ చేయమంటే అధికారులు అదే చేస్తూ అవినీతి దందాలు యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. వీరిని కట్టడి చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని అధికారులను కోరుతున్నారు. కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలోని దాదాపు అన్ని రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయాల్లో అవినీతి దందా యదీక్షగా నడుస్తుంది. ఏసీబీ అధికారుల దాడులు జరిగినప్పుడు బయటపడుతుంది. ఇదిలా ఉండగా ఏసీబీ అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగుల నుండి లంచం డిమాండ్‌కు గురైతే, ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలుపుతున్నారు. అవినీతి రహిత సమాజం కోసం ప్రజలు చైతన్యం కావాల్సన అవసరం ఎంతైనా ఉంది.

# అత్యాధునిక వసతులతో రుద్రంగి కన్వెన్షన్స్ ప్రారంభం





**సూర్యాపేట (జనంసాక్షి):** హైదరాబాద్ నగరంలో తరహాలో అత్యాధునిక వసతులు,అన్ని సౌకర్యాలతో జిల్లా కేంద్రానికి సమీపంలో రుద్రంగి కన్వెన్షన్స్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, ఏఐసీసీ మాజీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రం సమీపంలో నేషనల్ హైవే పిల్లలమర్రి స్టేజీకి దగ్గరలో రుద్రంగి కన్వెన్షన్స్ ను ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత సూర్యాపేట ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. నిర్వాహకులు రుద్రంగి సురేష్ మాట్లాడుతూ విశాలమైన బ్యాంక్వెట్ హాల్, పార్కింగ్, లైటింగ్, కాంపౌండ్ వాల్, అత్యాధునిక సౌకర్యాలతో అన్ని వసతులతో ఏర్పాటు చేసిన రుద్రంగి కన్వెన్షన్స్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతకు ముందు స్వర్ణగిరి అర్చకులతో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణంను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
5 ఏప్రిల్ 2026

# రాష్ట్రేతర ఓటర్లకు ప్రభుత్వం శుభవార్త

## ఓటేయడానికి వెళ్లే ఉద్యోగులకు ప్రత్యేక సెలవు

**హైదరాబాద్, ఏప్రిల్4 (జనంసాక్షి) :** ఐదు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగే ప్రజాస్వామ్య పండుగలో ఓటర్లు చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు.. ఆయా రాష్ట్రాలకు చెందిన వారై ఉండి తెలంగాణలో నివసిస్తున్న ఓటర్ల కోసం ప్రత్యేక సెలవులను ప్రకటించింది. ఈ మేరకు కార్మిక , ఉపాధి శాఖ అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. ఎన్నికలు జరుగుతున్న అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన ఓటర్లు ఎవరైతే తెలంగాణలో ఉద్యోగ రీత్యా లేదా ఇతర పనుల నిమిత్తం స్థిరపడ్డారో.. వారందరికీ తమ సొంత రాష్ట్రాల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఈ వెసులుబాటు కల్పించింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. ఈ సెలవు కేవలం ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రైవేట్ రంగాలకు కూడా వర్తిస్తుంది. రాష్ట్రంలోని అన్ని రకాల ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలు, దుకాణాలు, ఇతర సంస్థలలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు, ఉద్యోగులకు పోలింగ్ రోజున 'పెయిడ్ హాలిడే' ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఓటు వేయడానికి వెళ్లే ఉద్యోగుల జీతంలో ఎటువంటి కోత విధించకూడదని యాజమాన్యాలకు సూచనలు జారీ అయ్యాయి. అసోం, కేరళ మరియు పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన ఓటర్ల కోసం ఏప్రిల్ 9వ తేదీన సెలవు ప్రకటించారు. తమిళనాడు ఓటర్ల కోసం ఏప్రిల్ 23వ తేదీన ప్రత్యేక సెలవు వర్తించనుంది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వివిధ దశల్లో ఎన్నికలు జరుగుతున్నందున, అక్కడి ఓటర్ల కోసం ఏప్రిల్ 23 మరియు ఏప్రిల్ 29 తేదీల్లో సెలవులను కేటాయించారు. ప్రతి ఒక్కరూ తమ ప్రాథమిక హక్కు అయిన ఓటును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన వారు సుదూర ప్రాంతాలకు ప్రయాణించి ఓటు వేయడానికి తగిన సమయం కల్పించడమే ఈ ఉత్తర్వుల ప్రధాన ఉద్దేశం. ఈ నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని కూడా అధికారులు హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువను గుర్తించి, ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది.

# ప్రజల దృష్టి మరల్చేందుకే దాడులు

- మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విధ్వంసమే పరామవధిగా కొనసాగుతున్న కాంగ్రెస్ నాయకుల దాడి ఈసారి బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి చేశారు. గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలోకి చొరబడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు.కేసీఆర్ క్యాంపు కార్యాలయం ప్రభుత్వ ఆస్తి, దానిని ధ్వంసం చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడమేనని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం మీద ఇలాంటి చర్యలకు పాల్పడితే ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి, కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పోలీసులు అలసత్వం వహించడం గర్హనీయమని పేర్కొన్నారు.

# తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్

- కాంగ్రెస్ ఎన్నికల ఫండ్ కోసం రాష్ట్ర సంపద తరలింపు
- బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ ఘాటు విమర్శలు



**వరంగల్, ఏప్రిల్4 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రజల సంపదను రేవంత్ రెడ్డి కొల్లగొడు తున్నారని ఈటల రాజేందర్ ఆరోపణలు గుప్పించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజల సంపదను తరలిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారెంటీలు, ఫీజురీయిం బర్స్‌మెంట్ సహా పలు అంశాలపై సీఎంకు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ఎన్నికల వేళ ఆరు గ్యారంటీలు– 66 హామీల పేరుతో ప్రజలను ఆయన మోసం చేశారని ఎంపీ ఈటల ఆగ్రహించారు. రాష్ట్ర ప్రజానీకం గంపెడు ఆశలతో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే.. చట్ట సభల్లో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వ్యక్తిగత దూషణలతో కాలం వృథా చేశారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో రూ.600 కోట్లు మాత్రమే విడుదల చేసిందని ధ్వజమెత్తారు. పేద విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటం ఆడుతోందని ఆగ్రహించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు ఎలా సాధ్యమవుతుందని ఎన్నికల వేళ అగినప్పుడు.. తాను చేసి చూపిస్తానని రేవంత్ ప్రగల్భాలు పలికారని చెప్పారు. ఇప్పుడు హామీలు అమలు చేయకుండానే చేసినట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. వేల కోట్ల విలువ చేసే భూములను ప్రైవేట్ వ్యక్తులతో కలిసి సీఎం రేవంత్ అమ్ముకుంటున్నారంటూ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు చేశారు.

# పొంగులేటి మైనింగ్ స్కామ్ దృష్టి మళ్లింపు

- అందుకే తనపై సీఐడీ విచారణ
- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** ఇటీవల హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పోలీసు విధులకు భంగం కలిగించడం, రెచ్చగొట్టే వాఖ్యలు చేసిన కేసులో.. కౌశిక్ రెడ్డి శనివారం సీఐడీ అధికారుల ఎదుట హాజరయ్యారు. విచారణ అనంతరం ప్రభుత్వం, పోలీసులపై పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. తనను, తన కుటుంబాన్ని రాజకీయంగా వేధించడానికి ఈ విచారణలు జరుపుతున్నారని ఆరోపించారు. సీఐడీ కార్యాలయం వెలుపల మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, ప్రస్తుత పరిణామాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నేను అనని మాటలు అన్నట్లుగా చిత్రీకరిస్తున్నారు. పొంగులేటి మైనింగ్ స్కామ్ నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే నాపై ఎథిక్స్ కమిటీ వేశారు. ప్రజల పక్షాన పోరాడటానికి నేను దేనికైనా సిద్ధం. హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. కరీంనగర్ జిల్లా చెత్తనంతా తెచ్చి హుజూరాబాద్‌లో వేస్తే ఊరుకోం. ఆ డంపింగ్ యార్డ్ కరోనా కంటే ప్రమాదం. ఈ విషయంలో నేను చేస్తున్న పోరాటాన్ని అణచివేయడానికి విచారణ పేరుతో అడ్డుకుంటున్నారు. ఈ నెల 7వ తేదీన హుజూరాబాద్‌లో దీక్షకు కూర్చుంటా. నేను మత మార్పిడిలపై వ్యాఖ్యలు చేసినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా' అని అన్నారు.

# జాతీయ స్థాయిలో వరుసగా మూడో ఏడాది 'ఓవరాల్ ఛాంపియన్'

## ట్రోఫీ కైవసం చేసుకున్న తెలంగాణ పోలీస్

- విజేతలను అభినందించిన డిజిపి బి.శివధర్ రెడ్డి





**హైదరాబాద్, ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్‌లో తెలంగాణ పోలీస్ విభాగం సరికొత్త చరిత్ర సృష్టించింది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన 69వ జాతీయ స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రాష్ట్ర పోలీస్ బృందం, వరుసగా మూడో ఏడాది 'ఓవరాల్ ఛాంపియన్' ట్రోఫీని కైవసం చేసుకుని అద్భుతమైన హ్యాట్రిక్ సాధించింది. ఈ సందర్భంగా విజేతలను, వారికి శిక్షణ నిచ్చిన అధికారులను డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి ప్రత్యేకంగా అభినం దించారు. రాష్ట్ర పోలీస్ విభాగం సాధించిన ఈ ఘనత తెలంగాణ కీర్తికిరీటంలో మరో మైలురాయిగా నిలుస్తుందని, అధికారుల అంకితభావం, క్రమశిక్షణే ఈ విజయానికి పునాదులని ఆయన ప్రశంసించారు. సిఐడి విభాగం ప్రత్యక్ష పర్యవేక్షణలో, నిరంతర శిక్షణతో రాటుదేలిన రాష్ట్ర బృందాలు ఈ పోటీల్లో జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలబెట్టాయి. 2023–24లో ఉత్తరప్రదే శ్‌లోని లక్నోలో, 2024–25లో జార్ఖండ్ లోని రాంచీలో జరిగిన పోటీల్లోనూ విజేతగా నిలిచిన తెలంగాణ, తాజాగా నాగ్‌పూర్ వేదికగా జరిగిన 69వ డ్యూటీ మీట్‌లోనూ అదే జోరును కొనసాగించి వరుసగా మూడోసారి ఛాంపియన్‌గా నిలిచింది. ఈ విజయం రాష్ట్ర పోలీసుల వృత్తి నైపుణ్యానికి, సన్నద్ధతకు, క్షేత్రస్థాయిలో వారు కనబరుస్తున్న పనితీరుకు నిదర్శనంగా నిలుస్తుందని డిజిపి ప్రశంసించారు. నాగ్‌పూర్ పోటీల్లో వివిధ విభాగాల్లో తెలంగాణ బృందం తన ఆధిపత్యాన్ని చాటు కుందన్నారు. ము ఖ్యంగా అత్యంత క్లిష్టమైన యాంటీ సాబో టేజ్ చెక్, వీడియోగ్రఫీ మరియు కంప్యూటర్ అవేర్‌నెస్ పోటీల్లో రాష్ట్ర పోలీసులు ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలను సొంతం చేసుకున్నారని కొనియాడారు. వీటితో పాటు సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్, పోలీస్ ఫోటోగ్రఫీ విభాగాల్లోనూ ద్వితీయ స్థానంలో నిలిచి రన్నరప్ ట్రోఫీలను గెలుచుకున్నా రన్నారు. అత్యాధునిక సాంకేతికతను నేర పరిశోధనలో వినియోగిం చడంలో తెలంగాణ పోలీస్ దేశంలోనే ముందంజలో ఉందని ఈ ఫలితాలు మరోసారి రుజువు చేశాయని, శాస్త్రీయ నేర పరిశోధన, వినూత్న పద్ధతుల అవలంబన, నిరంతర సామర్థ్య పెంపుదల పట్ల తెలంగాణ పోలీస్ శాఖ చూపుతున్న నిబద్ధతకు ఈ జాతీయ స్థాయి గుర్తింపు దక్కిందని భావిస్తున్నారు. ప్రజల భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు, సమర్థవం తమైన చట్ట అమలుకు ఈ తరహా వృత్తిపరమైన నైపుణ్యాలు ఎంతగానో దోహదపడ తాయని డిజిపి బి.శివధర్ రెడ్డి ఈ సందర్భంగా పునరు ద్ఘాటించారు. 6 బంగారు, 3 వెండి, 3 కాంస్య పతకాలు గెలుచుకున్న సందర్భంగా సిఐడి అడిషనల్ డీజీపీ చారు సిన్హా ను, ప్రధాన కోచ్ లు డి. ప్రతాప్ (అదనపు ఎస్పీ టీజీ జెన్‌కో), ఎం. రామకృష్ణ (కమాండెంట్ 8వ బెటాలియన్), టీమ్ మేనేజర్ కె. ప్రసాద్ (ఎస్పీ సీఐడీ) లను, విజేతలను డీజీపీ అభినందించారు.

# ఖానాపూర్ మున్సిపల్ ఎన్నిక వాయిదా

- చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం
- ఎన్నిక సందర్భంగా జోగురామన్న హౌజ్ అరెస్ట్

**నిర్మల్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** ఖానాపూర్ ఛైర్‌పర్సన్ ఎన్నిక నేపథ్యంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం నెలకొంది. అధికారులతో ఎమ్మెల్యే, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. దీంతో నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. మళ్లీ ఎప్పుడు నిర్వహిస్తారన్న దానిపై సందిగ్ధత నెలకొంది. ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అధికారులతో ఎమ్మెల్యే బొజ్జు, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలోనే సమావేశం నుంచి ఎమ్మెల్యే బయటకు వెళ్లిపోయారు. మరోవైపు మున్సిపల్ కార్యాలయం ఎదుట భాజపా, బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికారులను ఆయన బెదిరిస్తున్నారని ఆక్షేపించారు.

ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా మాజీ మంత్రి , నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి జోగు రామన్నను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఆదిలాబాద్‌లోని మాజీ మంత్రి ఇంటికి వెళ్లిన పోలీసులు హౌస్ అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి హోంశాఖను తన ఆధీనంలో ఉంచుకొని ప్రశ్నించే గొంతులను అక్రమ అరెస్టులు చేయించి జైలుకు పంపడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికను కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దాహంతో బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజస్వామికమని మండిపడ్డారు. ఖానాపూర్ నియోజకవర్గ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారడంతో కుట్రా పూరిత చర్యలకు దిగజారడం శోచనీయమని ఆరోపించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నియమాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘిస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్యంగా జరగాల్సిన ఎన్నికలు పోలీసుల పహారా మధ్య వారికి అనుగుణంగా మార్చుకునే కుతంత్రాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.





# సికింద్రాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

**హైదరాబాద్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో భారీగా గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. రూ.50 లక్షల విలువైన గంజాయితోపాటు, రూ.72,500 నగదును రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విక్రయానికి యత్నించిన నలుగురిని అరెస్టు చేశారు. తుని నుంచి రైలులో హైదరాబాద్, ముంబయికి గంజాయి సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు.

## ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** హైదరాబాద్ నగరంలో ఫుట్‌పాత్ ఆక్రమణలపై జీహెచ్ఎంసీ కొరడా ఝుళిపిం చింది. ఆరు జోన్లలో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలు, షెడ్లను జీహెచ్ఎంసీ సిబ్బంది తొలగిస్తు న్నారు. జాంబాగ్ వద్ద ఆక్రమణల తొలగింపు చర్యలను కమిషనర్ ఆర్.వి.కర్ణన్ పరిశీలిం చారు. అత్తాపూర్ సర్కిల్ వద్ద రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాల కూల్చివేతను అధికారులు చేపట్టారు. ఆరాంఘర్ నుంచి డెయిరీ ఫామ్ చౌరస్తా వరకు అక్రమ నిర్మాణాలు వెలిశాయి. దీంతో రంగంలోకి దిగిన అధికారులు భారీ బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు. పోలీసులతో యజమానులు వాగ్వాదానికి దిగ డంతో ఇక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

# మేడారం పూజారి కుమారుడికి పరామర్శ

- ఘటనకు మంత్రులదే బాధ్యతన్న మధుసూధనాచారి



**వరంగల్, ఏప్రిల్4 (జనంసాక్షి) :** మేడారం గద్దెల వద్ద గతనెల 25న జరిగిన ప్రమాదానికి మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ బాధ్యత వహించి తమ పదవులకు రాజీనామా చేయాలని తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి , ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. హన్మకొండలో ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సమ్మక్క పూజారి కుమారుడు యువన్‌ను వారు పరామర్శించారు. బాలుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా బాలుడికి తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. మంత్రి సీతక్క వచ్చి పరామర్శించి రూ. 10వేలు చేతిలో పెట్టి వెళ్లి ఇప్పటి వరకు పట్టించుకోలేదని ఆరోపించారు. మంత్రులు ఇప్పటివరకు బాలుడిని ఆదుకునేందుకు ముందుకు రాకపోవడంపై అగ్రహం వ్యక్తం చేశారు. బాలుడికి అయ్యే వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించి, అతడి భవిష్యత్ కోసం కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. బాధితుడి తల్లిదండ్రులకు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. వీరివెంట ఎట్టి జగదీష్, మాజీ జడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్, ఈసం రామ్మూర్తి, మాజీ మదరి రామయ్య, కేయూ బీఆర్ఎస్వీ నాయకులు కొనుకంటి ప్రశాంత్, తాడ్వాయి మండల యూత్ అధ్యక్షులు కోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీబీఎస్ఈ త్రిభాషా విధానంపై ఆగ్రహం

- ఇది హిందీని రుద్దే కార్యక్రమంగా ఉంది
- తమిళనాడు సీఎం స్టాలిన్ అభ్యంతరం





**చెన్నై, ఏప్రిల్4 (జనంసాక్షి) :** 2026–27 విద్యా సంవత్సరంలో 6వ తరగతి నుండి త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు సిబిఎస్ఇ తాజాగా ప్రకటించింది. త్రిభాషా విధానంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ శనివారం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది ప్రాంతీయ భాషల కంటే హిందీకి ఎక్కువ ప్రాధాన్యత నివ్వడానికి, ఆ భాషను బలవంతంగా రుద్దడానికి చేసే ప్రయత్నమేనని ఆయన మండిపడ్డారు. ఈ విధానం సమాఖ్యవాదాన్ని దెబ్బతీస్తుందని, హిందీ మాట్లాడని రాష్ట్రాలను అణచివేస్తుంది. పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులపై అనవసర భారాన్ని మోపుతుందని స్టాలిన్ ఆరోపించారు. భారతదేశ భాషా వైవిధ్యాన్ని గౌరవించాలని, రాష్ట్రాలవ్యాప్తంగా విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని స్టాలిన్ కోరారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, 'జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) విద్యార్థులు మూడు భాషల్ని చదవాలని తెచ్చిన కొత్త పాఠ్యప్రణాళిక విధానం నిష్కపటమైన విద్యా సంస్కరణ కాదు. ఇది హిందీని బలవంతంగా రుద్దాలని ఉద్దేశపూర్వకంగా చేసే ప్రయత్నం. ఇది బిజెపి హిందీని మాపై బలవంతంగా రుద్దుతుంది అన్న ఆందోళనల్ని నిజం చేస్తుంది. భారతీయ భాషలను ప్రోత్సహించే ముసుగులో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం భారతదేశపు గొప్ప, వైవిధ్యభరితమైన భాషా వారసత్వాన్ని క్రమపద్ధతిలో అణచివేస్తూ, హిందీని ప్రాధాన్యతనిచ్చే కేంద్రీకరణ ఎజెండాను దూకుడుగా ముందుకు తీసుకెళ్తోంది. మూడు భాషల సూత్రం అని పిలిచేది వాస్తవానికి హిందీ మాట్లాడని ప్రాంతాలలోకి హిందీని విస్తరించడానికి ఉద్దేశించిన ఒక రహస్య యంత్రాంగం. కేంద్ర ప్రభుత్వ పాఠ్య ప్రణాళిక విధానం హిందీ మాట్లాడే విద్యార్థులకు నిర్మాణాత్మకంగా ప్రాధాన్యతనిస్తుంది. నిష్పక్షపాతాన్ని, సమాఖ్యవాదాన్ని, ప్రాంతీయ సమానత్వాన్ని దెబ్బతీస్తుంది' అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో విమర్శించారు. ఇలాంటి విధానాలు భారతదేశ భాషా వైవిధ్యానికి ముప్పు కలిగిస్తాయని స్టాలిన్ హెచ్చరించారు. విద్యార్థుల హక్కులు, ప్రాంతీయ గుర్తింపు కోసం నిలబడాలని తమిళనాడులోని ఏఐఏడిఎంకె, దాని ఎన్‌డిఎ మిత్రపక్షాలకు ఆయన పిలుపునిచ్చారు. త్రిభాషా విధానం వల్ల దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులను హిందీని నేర్చుకోవడం తప్పనిసరి చేస్తుంది. మరి హిందీ మాట్లాడే రాష్ట్రాల విద్యార్థులు తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, లేదా బెంగాలీ, మరాఠీ వంటి భాషలను కూడా తప్పనిసరిగా నేర్చుకుంటారా? దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులకు, ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థులకు మధ్య నేర్చుకునే విధానంలో స్పష్టత లేదు. ఈ విధానం ఏకపక్షంగా హిందీని రుద్దడమనే వివక్షాపూరిత స్వభావాన్ని బయటపెడుతుంది. ఈ వైరుధ్యం ఆమోదయోగ్యం కాదు. కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయ సంఘటన్ పాఠశాలల్లో తమిళాన్ని తప్పనిసరి భాషగా చేయడంలో విఫలమైంది. తమిళ భాషను బోధించడానికి తమిళ ఉపాధ్యాయులను నియమించడంలో విఫలమైంది. మరి ఇప్పుడు అదే కేంద్ర ప్రభుత్వం భారతీయ భాషలను ప్రోత్సహించడంపై రాష్ట్రాలకు ఉపన్యాసాలు ఇవ్వాలని చూస్తోందని స్టాలిన్ ఎద్దేవా చేశారు. ఇది భాషల పట్ల కేంద్రం చూపే వైఖరి నిబద్ధత కాదు.. పచ్చి కపటత్వం అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ధ్వజమెత్తారు. మిళనాడు అనేక ఇతర రాష్ట్రాలు లేవనెత్తి చట్టబద్ధమైన, స్థిరమైన ప్రజాస్వామ్యయుతమైన ఆందోళనలను పక్కనపెట్టి, హిందీని రుద్దడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించుకున్నట్లు కనిపిస్తోంది. ఈ విధానం సహకార సమాఖ్యవాద సూత్రాలకు విరుద్ధం. లక్షలాది మంది భారతీయుల భాషా గుర్తింపు అవమానించడమే అని స్టాలిన్ అన్నారు. ఈ నేపథ్యంలో తమిళనాడులోని తిరు పళనిస్వామి నేతృత్వంలోని ఏఐఏడిఎంకె, దాని ఎన్‌డిఎ మిత్రపక్షాలు ఈ రుద్దకాన్ని అంగీకరిస్తాయా? లేక ఒక్కసారైనా మన విద్యార్థుల హక్కులు, గుర్తింపు, భవిష్యత్తు కోసం నిలబడతాయా?' అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ప్రశ్నించారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at Flat No. 301, 8-2-273, 276 & 277, 3rd Floor,Pavani Estate, Indradhanush Complex,Road No. 2, Banjara Hills,Hyderabad – 500034, Telangana, Editor : M.M.RAHMAN RNI No. APTEL/2013/50370